706729

VISAL AANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

సంపుటి 19 సంచిక 243] విజయవాడ 25—11—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00



అమెరికా సైనికులచే వియత్నాం గ్రామీణుల మూకుమ్మడి హత్య

పార్లమెంటు సభ్యుల ఆందోళన; ఈఅంశాన్ని ప్రభుత్వం మానవహక్కుల కమిషన్‌కు నివేదించాలని డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 24

దక్షిణ వియత్నాంలోని ఒక గ్రామంలో 596 మంది పౌరులను సామూహికంగా హత్య గావించిన అమెరికన్ సైనికుల చర్యను ఐరాస మానవ హక్కుల కమిషన్ ముందుకు తీసుకెళ్ళవలసిందిగా లోక్‌సభలో నేడు అనేకమంది ప్రభుత్వాన్ని కోరారు.

ఈ హత్యాకాండపై శ్రీ దేవన్ సేన్ (ఎస్. ఎస్. పి.) ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై చర్చ సందర్భంలో సభ్యులు పై విధంగా కోరారు.

శ్రీ ఎ.కె. వాసుదేవన్‌నాయర్ (కమ్యూ) శ్రీ జ్యోతిర్మయిబాసు (మార్క్సిస్టు)ల ప్రశ్నలకు విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ దినేష్ సింగ్ జవాబిస్తూ, ఈ విషయమై అదనపు సమాచారం అందగానే ప్రభుత్వం తీసుకోవలసిన చర్యను నిర్ణయిస్తుందని చెప్పారు.

ఈ హత్యాకాండపై అమెరికా ప్రభుత్వ అధికారులు దర్యాప్తు జరుపుతున్నట్లు పత్రికల వార్తలనుబట్టి తెలుస్తున్నదని విదేశాంగ వ్యవహారాల డిప్యూటీమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ అంతకుముందు ఒక ప్రకటన చేస్తూ అన్నారు.

ఈ వార్త ప్రపంచానికి దిగ్భ్రాంతి గొలిపింది. ప్రాణనష్టానికి తీవ్ర విచారాన్ని ప్రకటించిందన్నారు.

వియత్నాం వివాదంతో సంబంధం గల అన్ని పక్షాలూ ఒక పరిష్కారానికి రాగలవని ప్రభుత్వం ఆశిస్తున్నదని, తద్వారా విదేశీ జోక్యం లేకుండా వియత్నాం ప్రజలు తమ భవిష్యత్‌ను తామే నిర్ణయించుకోగలరని శ్రీ సురేంద్రపాల్ సింగ్ చెప్పారు.

ప్రభుత్వం ఈ విషయంపై దక్షిణ వియత్నాం ప్రభుత్వంనుండి సమాచారాన్ని కోరిందా? అమెరికాకు నిరసన తెలిపిందా? అని దేవేన్ సేన్ అడిగారు.

విదేశ వ్యవహారాల మంత్రి దినేష్ సింగ్

దినేష్ సింగ్

సమాధానమిస్తూ, ఈ ఉదంతం తమకేమీ తెలియదని దక్షిణ వియత్నాం ప్రభుత్వాధికారులు ఒక ప్రకటన చేశారని, ఈ విషయమై అమెరికన్ ప్రభుత్వం సాగిస్తున్న విచారణ పరిణామాలను ప్రభుత్వం గమనిస్తుందని అన్నారు.

ఈ సమస్యపై పార్లమెంటు చర్చించరాదని కొందరు జనసంఘం, స్వతంత్రపార్టీ సభ్యులు అభ్యంతరం చెప్పారు.

దక్షిణ వియత్నాంలో జరుగుతున్న వాని కంటే, దారుణమైన ఉదంతాలు మన దేశంలో జరుగుతున్నాయని ఆ విషయాలను వదలిపెట్టి, దక్షిణ వియత్నాంలో జరిగిన ఉదంతం ఒకవేళ దారుణమయినప్పటికీ పార్లమెంటులో చర్చించరాదని వారన్నారు.

అందుకుస్పీకర్ స్థానంలోయున్న యం.ఎ. రాణా సమాధానమిస్తూ, ఇతర ఏ అంశం విషయం మీద తనకు నోటీసు అందలేదని ఈ అంశంపై కొందరుసభ దృష్టికితెచ్చారు. గనుక తానందుకు అనుమతిచ్చానని అన్నారు.

అమెరికాకు చెందిన ఒక సేనాని దక్షిణ వియత్నాంలోని ఒక గ్రామంలో 1968 మార్చిలో ఒక పథకం ప్రకారం 593 గురు స్త్రీ పురుషులను, బాలబాలికలను నిర్దాక్షిణ్యంగా హత్యచేశారు. ఆ గ్రామస్థులు అమెరికన్లపై దాడిచేయలేదు, వారివద్ద ఆయుధాలేమీలేవు.

ఈ హత్యాకాండ నుండి బ్రతికి బైటపడిన ఒక వ్యక్తి ఈ ఉదంతాన్ని అమెరికా సైనికాధికారులకు నివేదించారు. ఈ అంశంపై ప్రస్తుతం అమెరికాలో ఒక కోర్టులో విచారణ జరుగుతున్నది.

హిరేన్ ముఖర్జీ విమర్శ

మంత్రి సమాధానం చప్పగా వున్నదని శ్రీ హిరేన్‌ముఖర్జీ (కమ్యూనిస్టు) విమర్శించారు. ఈ సమస్య ప్రపంచమంతటా సంచలనం కల్గించింది, బ్రిటిష్ పార్లమెంటు

హిరేన్ ముఖర్జీ

దిగువ సభకూడా ఈ సమస్యపై చర్చించింది.

భారతదేశం అంతర్జాతీయ కమిషన్‌కు అధ్యక్షురాలిగా వుండికూడా తన అభిప్రాయాలేమిటో ప్రభుత్వం వ్యక్తం చేయలేకపోయిందని ఆయన అన్నారు.

ప్రభుత్వం కేవలం పరిస్థితిని మాత్రమే గమనిస్తూ వుంటుందా? యింకా అదనంగా ఏమైనా చేస్తుందా? అని ఆయన ప్రశ్నించారు.

తమ సమాధానం తప్పుగా ఏమీ లేదని మంత్రి జవాబుయిస్తూ అంతర్జాతీయ కమిషన్ అధ్యక్షురాలిగా భారత్ తన అభిప్రాయాలను సభకు అందజేస్తుందని అన్నారు.

ఈ ఘటన నిజమైన పక్షంలో శ్రీ

మిగతా 2వ పేజీలో

రాజీ పద్ధతుల ద్వారా కాంగ్రెస్ ఆస్తుల పంపకం

శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

న్యూఢిల్లీ, నవంబరు 24

భారత జాతీయకాంగ్రెసుపార్టీ ఆస్తులను, అప్పులను రెండు వర్గాల మధ్య రాజీపద్ధతి ప్రకారం పంపిణీ చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం సుముఖతను వ్యక్తం చేశారు. సంప్రతింపులద్వారా గాని, మధ్యవర్తిత్వం ద్వారాగాని ఆస్తుల పంపకం జరగాలని అన్నారు.

అటువంటి పద్ధతి అనుసరించవలసిందిగా రాజకీయ వాస్తవాలు పేర్కొంటున్నాయని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ విషయమై కోర్టులకు పోవలసిన పనిలేదని అన్నారు.

ప్రస్తుతానికి తమ పార్టీ రిక్విజిషనిస్టుల ప్రధాన కార్యాలయమైన విండ్సర్ ప్యాలెస్‌లో పని చేస్తుందని ఆయన తెలియజేశారు. ఆర్గనైజేషనల్, పార్లమెంటరీ శాఖలకు ఒక సెక్రటేరియట్ ఏర్పాటుచేసేందుకు ప్రయత్నిస్తున్నానని అన్నారు.

గుజరాత్, పశ్చిమ బెంగాల్‌లలో ఆర్గనైజేషనల్ స్థాయిని అధ్యయనం చేయవలసిందిగా శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ జి. యల్. నందా, శ్రీ సిద్ధార్థ శంకరరేలను కోరారు. వారి నివేదికలు అందిన తరువాత అడ్‌హాక్ కమిటీల ఏర్పాటుతోపాటు తీసుకోవలసిన నిర్దిష్టచర్యలపై శ్రీ సుబ్రహ్మణ్యం నిర్ణయం తీసుకుంటారు.

హరిజనులపై గుజరాత్ మంత్రి అత్యాచారాలు

అహ్మదాబాద్, నవంబరు 24

అహ్మదాబాద్‌కు 30 కిలోమీటర్ల దూరంలోవున్న డావ్లా గ్రామంలోని హరిజనుల్ని బాధించటానికి, భయభ్రాంతుల్ని చేసే నైచ్యానికి గుజరాత్ వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మాధవలాల్ షా పాల్పడ్డారని ఈరోజు రాష్ట్ర శాసనసభలో యిద్దరు హరిజన శాసనసభ్యులు వెల్లడించటంతో సభలో గగ్గోలు బయలుదేరింది.

డావ్లా గ్రామంలో హరిజనుల్ని అమానుషంగా చిత్రహింసలు పెట్టినట్లు శాసనసభ్యులు తెలిపారు. గ్రామంలోవున్న మంచినీటి బావుల్లో హరిజనుల్ని నీరు తోడుకోనీయటం లేదని చెప్పారు.

శ్రీ మాధవలాల్ షా అత్యాచారాలను తెలియజేస్తూ ముఖ్యమంత్రి హితేంద్ర దేశాయికి వ్రాతమూలకంగా ఫిర్యాదు చేశామని, కాని ఏ చర్యా తీసికోలేదని అన్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు "సిగ్గు, సిగ్గు" అని కేకలు వేశారు.

గ్రామహరిజనుల ఇబ్బందులు పరిశీలించటానికి వెళ్ళిన "తమని మంత్రి బెదిరించాడని" సభ్యులు అన్నారు.

సభ్యుల ఫిర్యాదు తనకు అందలేదని ముఖ్యమంత్రి అనగానే, ఆయనకు పంపిన ఫిర్యాదు కాపీని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నాగ్జీభాయి ఆర్య జేబులోనుంచి బయటికి తీశారు.

మరో కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. డావాడా మాట్లాడుతూ, మంత్రి అపరాధాలను రుజువు చేయగలనని సవాలు చేశారు ఈవిషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తానని చివరకు ముఖ్యమంత్రి వాగ్దానంచేశారు.

ఒంగోలుజిల్లా ఏర్పాటుకు హైకోర్టు అభ్యంతరం

ఆంధ్రప్రాంత 'జిల్లా పరిమితుల చట్టం' చెల్లదని తీర్పు

హైదరాబాద్, నవంబరు 24

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) "జిల్లా పరిషత్తుల చట్టం 1865" ను న్యాయవిరుద్ధమైనది, రాజ్యాంగ విరుద్ధమైనదంటూ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి తీర్పు చెప్పారు.

ఈ చట్టంక్రింద ఒంగోలు జిల్లా ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని కొన్ని తాలూకాలతో ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గతంలో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ చట్టంలోని ఒకసెక్షన్‌క్రింద ఎప్పటికప్పుడు ప్రస్తుతం వున్నజిల్లా పరిమితులను మార్చుకునేందుకు మాత్రమే రాష్ట్రప్రభుత్వానికి అధికారం వున్నది.

ఇది శాసనసభ సంబంధమైన అధికారమని, పరిపాలన సౌలభ్యానికి సంబంధించినది కాదని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. జిల్లా పరిపాలన యూనిట్ అయినప్పటికీ చరిత్రాత్మక సంబంధం, లౌకిక లక్షణాలు, భౌగోళిక సామీప్యత విద్యావసరాలు, ఆర్థికాభివృద్ధి, వెనుకబాటుతనం సంస్కృతి, మొదలయిన సమస్యలను పరిగణనలోకి తీసుకోవలసివున్నదని కోర్టు పేర్కొన్నది.

ఎలాంటి ఆదేశ సూత్రాలు లేకుండా, తమ యిష్టం వచ్చినట్లు నిర్ణయించేందుకు కార్యనిర్వాహకవర్గానికి అధికారమివ్వటం జరిగిందని కూడ కోర్టు పేర్కొన్నది.

దేశంలో ఉక్కుకొరత

న్యూఢిల్లీ, నవంబరు 24

కొన్ని రకాల ఉక్కు కొరత వున్నదనీ, దేశంలోని ఉక్కు ఆధారిత పరిశ్రమలన్నీ ఈ కొరతను అనుభవించాయని నేడు రాజ్యసభలో శ్రీ గోవర్ధన్ నాయర్‌కు ఉక్కుశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె సి. పంత్ సమాధానం చెప్పారు.

ఉక్కు కర్మాగారాల్లో ఉత్పత్తికి అడ్డంకిగావున్న విరోధాలను తొలగించేందుకు చాలా చర్యలు తీసుకున్నామనీ కొరతగావున్న ఉక్కు రకాన్ని దిగుమతి చేసుకొనేందుకు ఉదారంగా అనుమతి యిచ్చామని ఆయన అన్నారు.

రూర్కెలా ఫ్యాక్టరీ 1969 ఏప్రిల్ - అక్టోబరులో రు. 1.25 కోట్ల విదేశీమారకాన్ని సంపాదించిందనీ 1969 నవంబరు నుండి 1970 మార్చికాలంలో రు. 1.7 కోట్ల విదేశీ మారకం సంపాదిస్తుందని భావిస్తున్నామని శ్రీ రామసాహేకు మంత్రి సమాధానం చెప్పారు.

1969 ఏప్రిల్ నుండి అక్టోబరు వరకు దాదాపు 33,200 టన్నుల దుక్క యినుము ఎగుమతి జరిగిందనీ 1969 నవంబరు నుండి 1970 మార్చి వరకు 4,500 టన్నుల దుక్క యినుము ఎగుమతి జరుగగలదని ఆయన అన్నారు.

డిసెంబరు 1 నుండి బంగ్లా కాంగ్రెసువే నిరాహార దీక్షలు

కలకత్తా, నవంబరు 24

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నందుకు, పార్టీల కొట్లాటలు సాగుతున్నందుకు నిరసనగా డిసెంబరు 1 వ తేదీ నుండి సామూహిక నిరాహార దీక్ష రూపంలో సత్యాగ్రహం చేయాలని బంగ్లా కాంగ్రెస్ నిర్ణయించింది.

ఈ సత్యాగ్రహం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకంగా ప్రారంభించలేదని, ఐక్య సంఘటన ప్రభుత్వ విధానాలను అమలు జరిపే విషయములో అడ్డంకులు లేకుండా వుండటానికని బంగ్లా కాంగ్రెసు ప్రకటించింది.

ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, కమాండర్ శ్రీ కాంతిసేన హరిదాస్ మిత్ర కలకత్తాలో మొదటి రోజున ప్రారంభిస్తారు. వీరు మూడు రోజుల పాటు సత్యాగ్రహం చేస్తారు. రాష్ట్రంలో మొత్తం 42,000మంది సత్యాగ్రహం చేయగలరని బంగ్లా కాంగ్రెసు కార్యవర్గం ప్రకటించింది. ఏ ఒక్కరూ 72 గంటలకన్నా ఎక్కువ సేపు నిరాహారదీక్ష పూనరు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏర్పడే వరకు ఈ సత్యాగ్రహం కొనసాగుతుంది.

— జ్యోతిబాసు వ్యాఖ్య

కలకత్తా, నవంబరు 24

డిసెంబర్ 1వ తేదీనుండి బంగ్లాకాంగ్రెస్ జరుపనున్న సామూహికనిరాహారదీక్షలు సమస్యను పరిష్కరించజాలవు మరికొన్ని సమస్యలను సృష్టిస్తాయని పశ్చిమ బెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు అన్నారు.

అహ్మదాబాద్ కల్లోలాలపై కేంద్రం దర్యాప్తు

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్తా సూచన

న్యూఢిల్లీ, నవంబరు 24

అహ్మదాబాద్ మత కల్లోల గురించి న్యాయమూర్తి అధ్వర్యాన ఏర్పడిన కమిషన్ దర్యాప్తు జరుపుతున్నప్పటికీ కల్లోలాలకు గల కారణం తెలుసుకోవటానికి కేంద్ర ప్రభుత్వం కూడా వేరే తనకున్న మార్గాల ద్వారా ప్రత్యేకంగా దర్యాప్తు చేయాలని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడు రాజ్యసభలో కోరారు.

అహమ్మదాబాద్ కల్లోలాలపై జరిగిన చర్చలో శ్రీ గుప్తా పాల్గొంటూ, తన స్వంత మార్గాలద్వారా అసలు విషయం ఏమిటో తెలుసుకొనే అధికారం పార్లమెంటుకు వుందని చెప్పారు.

మొత్తం జాతీయ ప్రయోజనాల దృష్ట్యా యావత్ సమస్యను సమగ్రంగా పరిశీలించాలని కోరారు.

కల్లోలాలను అణచివేయటానికి గుజరాత్ రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసికోలేదని విమర్శించుతూ, "పోలీసుల వైఫల్యం ఒక్కటే వైఫల్యంకాదు. దుర్ఘటనల వెనుక నిర్దిష్టపథకం వున్నట్లు కన్పిస్తున్నది" అని చెప్పారు.

గృహదహనాలు, లూటీలకు పాల్పడిన వారిపేర్లు పోలీసులకు తెల్పినా, వారిని అరెస్టు చేయలేదని తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రి యింకా అధికారంలోవుండే నైతిక హక్కులేదని స్పష్టం చేశారు.

నగరంలోని కొన్ని ప్రాంతాలలో జరిగిన నష్టాలు తెలిపే ఫోటోలను శ్రీగుప్తా సభవారికి చూపించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ యస్. యన్. మిశ్రా మాట్లాడుతూ, కల్లోలాల విషయంలో తానెవరినీ నిందించలేదని, వాటికి కారకులెవరో న్యాయవిచారణ కమిషన్ పేర్కొంటుందని అన్నారు.

మతకల్లోలాలు మనజాతికి ఒకదుర్గతిలాగా తయారయినాయని విచారం ప్రకటించారు. ఈ దుర్గతి నివారణకు సుస్థిరమైన చర్యలు తీసుకోకుండా ఉపశమనానికి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

జాతీయ సమైక్యత మండలిలోను, లేక ఆలిండియా రేడియో ద్వారానో ప్రధాని ప్రసంగం చేస్తే సమస్యలు పరిష్కారం కావని అన్నారు.

కల్లోలాల సందర్భంగా అహ్మదాబాద్‌లో శ్రీ గుప్తా వాడిన కారు ఒకానొక గూండాకు చెందినదని శ్రీ మిశ్రా అన్నప్పుడు, గుప్తా లేచి, ఆ ఆరోపణను ఖండించారు.

బాద్షాఖాన్‌తో శ్రీ దినేష్ సింగ్ భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 24

విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు బాద్షాఖాన్‌ను కలుసుకున్నారు.

వారిరువురు ఏ విషయాలను చర్చించింది తెలియలేదు.

భద్రాచలం సమస్య పరిష్కరించటంలో ప్రభుత్వ వైఖరి

కొత్తగూడెం నవంబరు 24

భద్రాచలం డివిజన్ సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపట్ల భద్రాచలం డివిజన్‌లో 82 పంచాయితీలకు చెందిన 300 మంది ప్రతినిధులు ఆందోళన వెలిబుచ్చారు.

భద్రాచలం సమస్యను చర్చించేందుకు ఈ ప్రతినిధులు నేడిక్కడ సమావేశమయ్యారు. భద్రాచలం తాలూకాను తూర్పు గోదావరిజిల్లాలోకి మార్చవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాలూకా అభివృద్ధికి ప్రణాళికను రూపొందించేందుకు సమావేశం 15 మందితో ఒక కమిటీని ఎన్నుకున్నది.

ఆత్మహననానికి ఫతేసింగ్ నిర్ణయం

అమృతసర్, నవంబరు 24

చండీఘర్‌ను పంజాబ్‌లో విలీనం చేయకపోతే జనవరి 31వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మహననం చేసుకుంటానని అకాలీదళ్ అధ్యక్షులు సంత్ ఫతేసింగ్ నేడిక్కడ ప్రకటించారు.

రాజమండ్రి ఖైదీల నిరాహారదీక్ష

రాజమండ్రి, నవంబరు 24

రాజమండ్రి సెంట్రల్ జైలులో 1300 మంది ఖైదీలు ఈ రోజు నిరాహారదీక్ష బూనారు.

తెలంగాణా జైళ్ళలో ఇస్తున్న మాదిరిగా తమకుకూడా రేషను యివ్వాలని, ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ జైలరును బదిలీచేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కేంద్ర మంత్రులకు మరిన్ని సౌకర్యాలు

మంత్రుల వేతనాల, అలవెన్సు బిల్లును సవరిస్తూ లోక్‌సభలో తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 24

కేంద్ర మంత్రులకు మరికొన్ని సౌకర్యాలు కలుగజేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన మంత్రుల వేతనాలు, అలవెన్సుల (సవరణ) బిల్లును నేడు లోకసభ ఆమోదించింది.

ఈ బిల్లుకు చాలామంది ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం చెప్పారు.

ఈ సవరణ బిల్లు ప్రకారం పదవిని కోల్పోయిన మంత్రి ప్రభుత్వ భవనంలో నెల రోజులవరకు వుండవచ్చు. లోగడ వున్న నిబంధన ప్రకారం మంత్రి 15 రోజులలోగా ఇల్లు ఖాళీచేయవలసివుంది.

పదవిలో వుండి చనిపోయిన మంత్రి మూడునెలల వరకు ఖాళీచేయనక్కరలేదు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ [illegible]రాయ్ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సౌకర్యాలు దిగువ స్థాయినుండి కల్పించుకుంటూ రావాలని అన్నారు. మంత్రులకన్నా ముందుగా ప్రభుత్వపు అధికారులకు పార్లమెంటు సభ్యులకు

మిగతా 2 వ పేజీలో

ప్రధానితో తెలంగాణా నాయకుల చర్చలు: సత్వర చర్యకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 24

తెలంగాణా సమస్య రాజకీయ పరిష్కారానికి ఇందిరా గాంధి వెంటనే చొరవ తీసుకోవాలని తెలంగాణా కాంగ్రెస్ నాయకులు ఈ రోజు ప్రధానిని కలుసుకొని కోరారు.

తెలంగాణాలో శాంతిభద్రత పరిస్థితులు నెలకొన్నాయని, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి వైదొలగి, తెలంగాణా నాయకునికి స్థానం యివ్వటానికి ఇదే సమయమని వారు చెప్పారు.

స్థానిక నాయకత్వం అభివృద్ధి చెందటానికి, తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెస్ కమిటీని ఏర్పరచాలని సూచించారు.

ఇందిరాగాంధీని కలుసుకున్న తెలంగాణా నాయకుల్లో శ్రీయుతులు చెన్నారెడ్డి, వి. బి. రాజు, కొండాలక్ష్మణ్, శ్రీ చొక్కారావులు వున్నారు. తెలంగాణా పరిస్థితిపైనా, కాంగ్రెస్ పార్టీ తాజా పరిణామాలపైన సుమారు 30 నిముషాలపాటు చర్చలు జరిగాయి.

తర్వాత తెలంగాణా నాయకులు, తమ ప్రాంతం పార్లమెంటు సభ్యుల్ని కలుసుకొని ప్రధానితో జరిపిన చర్చల వివరాలను తెల్పారు.

వినోదయాత్రల అభివృద్ధికి కమిటీ

రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 24

వినోదయాత్రల అభివృద్ధి కమిటీ నొకదానిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ కమిటీకి అధ్యక్షులుగాను, వినోదయాత్రల శాఖమంత్రి ఉపాధ్యక్షులుగాను వుంటారు.

రాష్ట్రంలో త్వరితంగావినోదయాత్రలఅభివృద్ధి చేసేందుకు సంబంధించిన సమస్యలపై ఈ కమిటీ పరిశీలిస్తుంది. ఈ కమిటీ మొదటి సమావేశం నవంబరు 29న జరుగుతుంది. రవాణా, సౌకర్యం ప్రచా[illegible] హోటల్ వసతు[illegible] వేశంలో చర్చిస్తా[illegible]

అగ్నిగుండాల రాగి గనుల పథకం

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు కేంద్రం తిరస్కృతి

శ్రీ ఈశ్వరరెడ్డికి లోక్‌సభలో మంత్రి జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 24

అగ్ని గుండాల రాగి నిక్షేపాలను వెలికి తీయటానికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనను, కేంద్రం తిరస్కరించిందని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి అడిగినప్రశ్నకు జవాబుగా గనుల లోహాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ జగన్నాథరావు చెప్పారు.

అగ్ని గుండాల గనుల యాజమాన్యానికి సమగ్రమైన కార్యాలయం వుంటే సరిపోతుందని కేంద్రం భావించదని అన్నారు. అయితే [illegible] విషయమై ప్రభుత్వం ఒక పథకాన్ని ఆమోదించాలని అన్నారు.

మొత్తం అగ్నిగుండాల రాగిగనుల పథకానికి (శుద్ధి కర్మాగారంతో సహా) రు. 5.69 కోట్లు అవుతుందని అంచనా వేశారని తెలిపారు. శుద్ధి కర్మాగారం లేకుండా అయితే రు. 4.89 కోట్లు అవుతుందని చెప్పారు.



వెంకటేశ్వర యూనివర్శిటీ

విద్యార్థుల పోరాటానికి విద్యార్థి ఫెడరేషన్ మద్దతు

—ప్రదేశ్ కార్యవర్గ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 23

మోడరన్ రెగ్యులేషన్ల పేరుతో మూడేళ్ళ డిగ్రీ కోర్సులో, డిటెన్షన్ను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ వెంకటేశ్వర యూనివర్శిటీ విద్యార్థులు జరుపుతున్న ఆందోళనను పూర్తిగా సమర్థిస్తూ ప్రకటిస్తూ సంవత్సరానికొక పరీక్ష పద్ధతిని, డిటెన్షన్ను ప్రవేశపెడుతూ విద్యార్థులపై ప్రయోగాలు సాగిస్తున్న ఈ విద్యావిధానంలో మార్పులు సాధించుకునేంత వరకు ఆందోళన కొనసాగించవలసిందిగా, ఈ రోజు హైదరాబాద్లో ప్రదేశ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశమయిన ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

ఈ సమస్య పరిష్కారానికి పూనుకోక, విద్యార్థులపై దమనకాండకు పూనుకుంటున్న ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ ప్రత్యేకించి అనంతపురం విద్యార్థులపై హాస్టళ్లలో జొరబడి దారుణంగా జరిపిన లాఠీఛార్జిని తీవ్రంగా ఖండించింది. దీనిపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోమని డిమాండ్ చేసింది.

అరెస్టయిన విద్యార్థుల్ని వెంటనే విడుదల చెయ్యమని, ప్రతి సంవత్సరం పరీక్షలుండే విధంగా, డిటెన్షన్స్ లేకుండా రెగ్యులేషన్లను సవరించమని డిమాండ్ చేసింది.

ఇంటర్మీడియట్, 10వ తరగతిలో సిలబస్ భారంపైనా, పరీక్ష వ్యత్యాసాలలో మార్పులకోసం, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ఈ సమస్య పరిష్కారాన్ని కోరుతూ ఏలూరు నంద్యాల మొదలైన హైస్కూలు, ఇంటర్ మీడియట్ విద్యార్థులు మార్గదర్శకంగా సాగిస్తున్న ఆందోళనను బలపరుస్తూ రాష్ట్ర వ్యాపితమైన ఆందోళనకు సన్నద్ధం కమ్మని విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

ఇటీవల రాష్ట్ర వ్యాపితంగా, దేశ వ్యాపితంగా సాగించిన నిరుద్యోగ వ్యతిరేక పోరాటాన్ని ప్రదేశ్ కార్యవర్గం సమీక్షించింది. [illegible]లో ఈ వివిధదశల్లో పాల్గొన్న కార్యకర్తల్ని, విద్యార్థులను అభినందిస్తూ ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

సభ్యత్వం

రాష్ట్రవ్యాపితంగా సభ్యత్వకార్యక్రమాన్ని తక్షణం చేపట్టి వెంటనే పూర్తిచేయాలని డిసెంబరు నెల మధ్యలో జరుగనున్న అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ మహాసభలో పాల్గొనేందుకు 60 మంది ప్రతినిధుల్ని పంపాలని నిర్ణయించింది.

అమెరికా సైనికుల హత్యాకాండ

(1వ పేజీ తరువాయి)

ముఖర్జీతో తాను పూర్తిగా ఏకీభవిస్తానని శ్రీ దినేష్సింగ్ అన్నారు. ఇటువంటి ఘటనలను ఖండించేందుకు సభయావత్తు సుముఖతను వ్యక్తం చేయగల దనటంలో సందేహంలేదు. ప్రభుత్వానికి పూర్తి వివరాలు అందనిదే యింతకన్నా ఎక్కువ ఏమీ ప్రకటించేస్థితిలో లేదని మంత్రి అన్నారు.

సమస్యను తగువిధంగా చర్చకు తీసుకోవాలని శ్రీ జ్యోతిర్మయిగాను అన్నారు. పరిస్థితిని గురించి పూర్తిగా తెలుసుకునేందుకు ప్రభుత్వం సదుద్దేశంతమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

పూర్తి సమాచారాన్ని తెప్పించుకునేందుకు ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నిస్తుందని మంత్రి చెప్పారు.

పత్రికల్లో వచ్చిన దానికన్నా సైగాన్, హనోయ్లలోని మన దౌత్య కార్యాలయాల నుండి అదనపు సమాచారం ఏమీ అందలేదని శ్రీ వాసుదేవన్ నాయర్కు మంత్రి సమాధానమిచ్చారు.

రాజ్యసభలో

ఈ విషాదఘటనపట్ల రాజ్యసభలోని అన్ని పక్షాలవారు దిగ్భ్రాంతి చెందారు. చనిపోయిన కుటుంబాలపట్ల తమ సంతాపం వ్యక్తం చేశారు.

ఈ సమస్యను ప్రశ్నోత్తరాల సమయం ముగిసినవెంటనే శ్రీ ఎస్. ఎన్. మిశ్రా (కాంగ్రెస్ ప్రతిపక్షం) లేవనెత్తారు.

ఈ విషాదకరమైన సంఘటనపట్ల భారత్ ఆందోళనను దక్షిణ వియత్నాంవారికి తెలియజేయవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి రాక్షసకృత్యాలకు పాల్పడ్డవారిపై చర్య తీసుకోవాల్సిందిగా అమెరికా ప్రభుత్వాన్ని కోరాలని కూడా ఆయన అన్నారు.

సరియైన సమయంలో ఈ సమస్యను ఐ. రా. స. లో చర్చకు తీసుకునే విషయం భారత్ ఆలోచించాలని శ్రీ మిశ్రా తెలిపారు.

ఈ సమస్యపై ప్రధాని వెంటనే ఒక ప్రకటన చేసి సభ్యుల విషాదంలో పాలు పంచుకోవాలని ప్రధాని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్గుప్తా కోరారు.

కాంగ్రెసులో చీలిక పూర్తి

కె. సి. అబ్రహాం వివరణ

కొచ్చిన్, నవంబరు 21

కాంగ్రెసు పార్టీలో చీలిక పూర్తయిపోయిందని సిండికేట్ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ కె. సి. అబ్రహాం నేడిక్కడ అన్నారు.

సిమెంటు కంట్రోలు తొలగింపు ప్రభావం

ప్రభుత్వం పరిశీలిస్తుందని రాజ్యసభలో మంత్రి జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 24

1970 జనవరి ఒకటవ తేదీనుండి సిమెంటుపై కంట్రోలు తొలగించిన తరువాత ఉత్పత్తిదారులు సిమెంటు ధరను పెంచిన పక్షంలో అందుకు వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం పరిశీలించగలదని నేడు రాజ్యసభలో పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అన్నారు.

కాగితపు పరిశ్రమపై కంట్రోలు తొలగించిన అనంతరం ధరలు పెరిగినట్లుగానే సిమెంటుపై కంట్రోలు తొలగించిన అనంతరం ధరలు పెరిగిపోవా? అని శ్రీ ఎ. జి. కులకర్ణి ప్రశ్నించారు.

సిమెంటు కొరతగావున్న ఉత్తర ప్రాంతంలో ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోబోతున్నదని కూడా ఆయన అన్నారు.

ప్రస్తుతం సాలీనా 1.5 కోట్ల టన్నుల సిమెంట్ ఉత్పత్తి అవుతున్నదనీ, 1973-74 అనగా నాల్గవ ప్రణాళిక ముగిసే కాలంనాటికి 1.8 కోట్ల టన్నుల సిమెంటు మన దేశంలో ఉత్పత్తి అవుతుందని శ్రీ అహ్మద్ అన్నారు.

సిమెంటు కార్పొరేషన్ ప్రభుత్వ రంగంలో రెండు సిమెంటు ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామనీ త్వరలోనే మరో రెండు పథకాలు చేపడుతామని మంత్రి అన్నారు.

కాంగ్రెసు చరిత్రలో ఢిల్లీ ఎ. ఐ. సి. సి. మైలురాయి

కాకాని పత్రికా గోష్ఠి

హైదరాబాద్, నవంబరు 24

భారత జాతీయ కాంగ్రెసు 84 సంవత్సరాల చరిత్రలో ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశం మైలురాయి వంటిదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు కాకాని వెంకటరత్నం అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన దేశాన్ని అభివృద్ధి పథం వైపుకు తీసుకుని పోయేందుకు మెజారిటీ సభ్యులు హాజరయిన రిక్విజిషన్ సమావేశం కొత్త మార్గాన్ని చూపించిందని ఆయన అన్నారు.

ఢిల్లీ నుండి యీ రోజు ఉదయం యిక్కడకు వచ్చిన వెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశం బ్రహ్మాండమైన విజయమని అన్నారు. గత సంవత్సరాలుగా ఎ. ఐ. సి. సి. ఆమోదించిన విధానాలను అమలుపరచటంద్వారా ప్రజలకు సేవ చేయాలని పార్టీ సభ్యులలోవున్న కాంక్షను సమావేశం ప్రతిబింబించిందని శ్రీ కాకాని పేర్కొన్నారు.

విశాలమైన కాంగ్రెసు మాదేనని శ్రీ వెంకటరత్నం అన్నారు. శ్రీ నిజలింగప్ప వర్గం ఎ. ఐ. సి. సి., పి.సి.సి., పార్లమెంటులలోనే కాక ప్రజల విశ్వాసాన్ని కూడా కోల్పోయిందని పేర్కొన్నారు కొద్దిమంది. వారు ఎంత పెద్దవారయినప్పటికి జాతీయ సంస్థను శాసించలేరని అన్నారు.

బొంబాయి ఎ. ఐ. సి. సి. విస్తృత సమావేశంలో యింకా ఎక్కువమంది ఎ.ఐ.సి.సి. సభ్యులు పాల్గొని, ప్రధాని వెనుక, ఆమె అభివృద్ధికర విధానాలకు బలంచేకూర్చుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెసుపార్టీలో యిప్పటికైనా ప్రక్షాళన కార్యక్రమం ప్రారంభమయినందుకు సంతోషంగా వున్నదని అన్నారు. సోషలిస్టు కార్యక్రమాలను అమలుపరిచేందుకు కార్మికులు, రైతులు, కాంగ్రెసులోని యువకులు కృషి చేయగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఢిల్లీ ఎ.ఐ.సి.సి సమావేశానికి హాజరయిన సభ్యుల సంఖ్యపై సిండికేటు నాయకులు వెలిబుచ్చిన అనుమానాలను ప్రస్తావిస్తూ, ఆ విధంగా వారు ఆలోచిస్తున్నందుకు జాలి పడుతున్నానని పేర్కొన్నారు.

నిజామాబాదులో తంతి తపాలా వారోత్సవాలు

హైదరాబాదు, నవంబరు 24

నిజామాబాదు టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో అఖిల భారత తంతి తపాలా వారోత్సవాలు జరిగాయి.

ఈ సందర్భంగా జరిగిన ఉత్సవంలో టెలిగ్రాఫ్స్ సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎ. ఎన్. రంగనాథన్ పత్రికలవారితో మాట్లాడుతూ, ప్రతిరోజూ ఒక వేయి లోకల్ కాల్స్, 500 ట్రంక్ కాల్స్ సగటున వుంటున్నాయని అన్నారు.

ఈ ఆఫీసులో 31 మంది ఆపరేటర్లు, నలుగురు మానిటర్స్, నలుగురు సూపర్వైజర్లు పని చేస్తున్నారు.

పట్టణంలో 585 కనెక్షన్లు వున్నాయని ఈ నెలలో మరో 85 కనెక్షన్లు యివ్వటం జరుగుతుందని శ్రీ రంగనాథన్ అన్నారు.

భవిష్యత్తులో ఆర్మూర్లో టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆయన అన్నారు.

గత నెలలో డిచ్పల్లిలోనూ, రామాయంపేటలోనూ కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజిలు ఏర్పాటు చేశామని శ్రీ రంగనాథన్ చెప్పారు.

నల్గొండ జిల్లాలో రైతు నాయకుల పర్యటన

హైదరాబాద్, నవంబరు 24

రాష్ట్ర రైతుసంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు వై. వి. కృష్ణారావు, అయిట రామచంద్రారెడ్డి గారలు నల్గొండజిల్లా బంజరు అటవీభూముల సాగుదార్ల ప్రదర్శనలు, మహాసభలలో పాల్గొంటారు.

నవంబరు 27 న దేవరకొండలోనూ, నవంబరు 28 న హుజూర్నగర్లోనూ, నవంబరు 29 న రమణపేటలోను మహాసభలు, ప్రదర్శనలు జరుగుతాయి. ఈ మూడు కార్యక్రమాల్లో రైతు నాయకులిరువురూ పాల్గొంటారు.

పై మూడు తాలూకాల కార్యకర్తలు, క్యాడర్స్ ప్రదర్శనలు, మహాసభ ఏర్పాట్లను సత్వరమే పెద్ద ఎత్తున గావించవలసిందిగా రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అయిట రామచంద్రారెడ్డి ప్రకటిస్తున్నారు.

లీప్జిగ్ ప్రదర్శనకు ఆంధ్ర ప్రదేశ్లో సన్నాహాలు

హైదరాబాద్, నవంబరు 24

లీప్జిగ్లో జరిగే అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్లో పెద్దయెత్తున సన్నాహాలు జరుగుతున్నాయి.

ఈ ప్రదర్శన తూర్పు జర్మనీలోని లీప్జిగ్లో 1970 మార్చి ఒకటవ తేదీనుండి 10వ తేదీవరకు జరుగుతుంది.

ఈ ప్రదర్శనలో ఆంధ్ర ప్రదేశ్కు చెందిన 20 మంది పారిశ్రామిక వేత్తలు పాల్గొంటారని అనుకుంటున్నారు. ఆల్విన్స్, మరి కొన్ని పెద్ద పరిశ్రమలు తప్ప చాలా వరకు చిన్న పారిశ్రామిక వేత్తలే ఈ ప్రదర్శనలో పాల్గొంటారు.

లీగ్ ప్రదర్శనలో చిన్నతరహా పరిశ్రమలకు 20మీటర్ల స్థలం తీసుకోవటం జరిగింది. మీటరు ఒక్కొంటికి రు.300 ధరవుంటుంది. స్థలం కిరాయిలో 80 శాతం రాష్ట్ర లఘు పరిశ్రమల కార్పొరేషన్ భరిస్తుందని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి అన్నారు. రవాణా ఛార్జీలు పూర్తిగా భరిస్తుందని ఆయన తెలిపారు.

పరీక్ష వాచర్లపై దాష్టీకం

హైదరాబాదు, నవంబరు 24

నిజామాబాదుజిల్లాలోని ఆర్మూర్ తదితర జిల్లాలలోని ఎస్. ఎస్. సి. పరీక్ష కేంద్రాల్లో వాచర్లపై చేయిచేసుకున్నట్లు హైదరాబాదులోని ప్రభుత్వపరీక్షల కమిషనర్ కార్యాలయానికి వార్తలందాయి.

ఆయా జిల్లా పోలీసు అధికారులకు టెలిగ్రాములు పంపామని పరీక్షల డిప్యూటీ కమిషనర్ శ్రీ గోపీనాథరావు పై ఘటనలను వివరించారు.

ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయ ప్రాముఖ్యం

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయ్ ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబరు 23

వ్యవసాయరంగంలో స్వయం సమృద్ధి సాధించనంతవరకూ, కేవలం పారిశ్రామిక అభివృద్ధి దేశ ఆర్థికరంగాన్ని అభివృద్ధిచేయజాలదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయ్ నేడిక్కడ హెచ్చరించారు.

కెనరా బ్యాంకు సహాయంతో ఏర్పడిన లఘుపరిశ్రమల ఉత్పత్తుల ప్రదర్శనను ప్రారంభోత్సవం జరుపుతూ దేశ ఆర్థిక భవిష్యత్తు పూర్తిగా వ్యవసాయరంగంపై ఆధారపడి వుందన్నారు.

పెట్టుబడి పెట్టే సంస్థలు ప్రత్యేకవసరాలకు సహాయం చేయాలని కోరారు.

గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ రంగానికి సహాయంచేసే విషయాన్ని పెట్టుబడి సంస్థలు పూర్తిగా విస్మరిస్తున్నాయని దేశ ఆర్థిక భవిష్యత్ దృష్ట్యా వారు తమ పద్ధతిని మార్చుకోవాలని ఆయన కోరారు.

బ్యాంకులను గ్రామీణ ప్రాంతాల్లోకి విస్తరింపచేయాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతంలో బ్యాంకుల శాఖలను ప్రారంభిస్తే గ్రామీణవాసులు గూడ బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టే అలవాటు చేసుకోగలరన్నారు.

అంతకుముందు కెనరాబ్యాంకు కస్టోడియన్ శ్రీ కె. పి. జె. ప్రభు స్వాగతం చెబుతూ 6,000 లఘు పారిశ్రామికదారులకు తమ బ్యాంకు సహాయం చేసిందన్నారు.

ఎ. ఐ. సి. సి. సిబ్బందిలో ప్రధానికి మెజారిటీ మద్దతు

న్యూఢిల్లీ, నవంబరు 24

7 జంతర్ మంతర్రోడ్డులోని ఎ. ఐ. సి. సి. కార్యాలయం సిబ్బందిలోని 63 మంది అధికార కాంగ్రెస్ పక్షంగా వుంటామని నేడు ప్రకటించారు. ఎ. ఐ. సి. సి. సభ్యుల రిక్విజిషన్ సమావేశంలో ఎన్నికకానిదిన ఆఫీసు బేరర్లపట్ల విశ్వాసంగా వుండగలమని వారు ప్రతినబూనారు. ఎ.ఐ.సి.సి. కార్యాలయంలో మొత్తం 80 మంది సిబ్బందివున్నారు.

ఎ. ఐ. సి. సి. కార్యాలయం సిబ్బంది సంక్షేమ సంఘం నేటి ఉదయం ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో సమావేశమైంది. సమావేశానికి శ్రీమతి ముకుల్ బెనర్జీ అధ్యక్షత వహించారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్ని పూర్తిగా బలపరుస్తూ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

"నూతన అధ్యక్షుడుగా శ్రీ సుబ్రహ్మణ్యాన్ని ఎలాంటి మినహాయింపులు లేకుండా మేము అంగీకరిస్తున్నాం. మా సేవలు ఆయనకు మనః పూర్వకంగా అందజేస్తాం" అని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

తీర్మానాన్ని ముగ్గురు సభ్యులు మాత్రమే వ్యతిరేకించారు.

తీర్మానం ప్రతులను తాత్కాలిక అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం, హెచ్. యన్. బహుగుణ, డాక్టర్ యస్. డి. శర్మ, శ్రీ యు. యస్. దీక్షిత్లకు పంపించారు. జంతర్మంతర్లోని ఎ.ఐ. సి. సి కార్యాలయాన్ని స్వాధీనం చేసుకోవలసిందిగా వారిని ఆహ్వానించారు.

కాంగ్రెస్ పార్టీకి ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోవలదని, క్రమశిక్షణను పాటించవలసిందిగాను సిండికేట్ ముఠా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఆజ్ఞను త్రోసిపుచ్చి ఎ. ఐ. సి. సి. కార్యాలయ సిబ్బంది ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

మెజారిటీ ఎ. ఐ. సి. సి. సభ్యులు ఎన్నుకున్న ఆఫీసు బేరర్లపట్ల విధేయత కలిగివుండటం సమంజసంగా వుండదా? అని అనేకమంది శ్రీ సాదిక్ అలీని ప్రశ్నించారు.

ఇది యిలా వుండగా ఎ. ఐ. సి. సి. కార్యాలయం ఎదుట 7 మంది యువజన కాంగ్రెసు కార్యకర్తలు సత్యాగ్రహాన్ని కొనసాగిస్తున్నారు.

ఎ. ఐ. సి. సి. భవనం రెండవఅంతస్తులోని రెండు గదులు న్యాయంగా తమకు చెందినవని, వాటికి వేసిన తాళాలను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఎ. ఐ. సి. సి. భవనం వెలుపలా, లోపలా పోలీసుల గస్తీచర్యలు కొనసాగుతున్నాయి.

శ్రీ ఎ. కె. సేన్పై కోర్టు ధిక్కరణ కేసు

దిగ్విజయ నారాయణసింగ్ చే

న్యూఢిల్లీ, నవంబరు 24

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. మీటింగులో పాల్గొన్న మాజీ కేంద్ర న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్పై కోర్టు ధిక్కరణ నేరం క్రింద చర్య తీసుకోవలసిందిగా సిండికేటు కాంగ్రెసుపార్టీకిచెందిన ఎ.ఐ.సి.సి సభ్యుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ దిగ్విజయ నారాయణ సింగ్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ పెట్టారు.

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశం న్యాయసమ్మతమైనదని తెలియజేసే తీర్మానాన్ని ప్రవేశపెడుతూ శ్రీ సేన్ చేసిన ప్రసంగం, రిక్విజిషన్ సమావేశం జరుపకుండా ప్రధాన మంత్రికి, ఆమె వర్గంలోని మరో 20 మందికి ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా కోరిన దానిపై సక్రమమైన విచారణ జరిగేందుకు వీలులేకుండా చేసిందని శ్రీ సింగ్ పిటిషన్లో తెలియజేశారు.

నూతన కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నుకొనే నిమిత్తం అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా మరొక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, కాంగ్రెస్ నిబంధనావళి ప్రకారం రిక్విజిషన్ న్యాయబద్ధమైనదని శ్రీ సేన్ పేర్కొన్నట్లు ఆయన ఆరోపించారు.

శ్రీ సింగ్ పిటిషన్పై విచారణకు కోర్టు తేదీని నిర్ణయించలేదు.

స్వతంత్ర, జనసంఘ్లతో సిండికేటు పొత్తు పెట్టుకోదట!

తారకేశ్వరి ప్రకటన

మద్రాసు, నవంబరు 24

సిండికేటు జనసంఘం స్వతంత్ర పార్టీలతో పొత్తు పెట్టుకొనే ప్రశ్నే లేదని పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి తారకేశ్వరిసిన్హా నేడిక్కడ అన్నారు. పార్లమెంటులో ఏదైనా సమస్యపై రెండు పార్టీలు సిండికేటు కాంగ్రెసుకు మద్దతు యిస్తే మేము హర్షించగలమని చెప్పారు.

సోషలిస్టు కార్యక్రమం అమలుపరచటానికి యస్. యస్. పి: పి. యస్. పి. వంటి పార్టీలు సిండికేటు కాంగ్రెస్తో కలసినట్లయితే హర్షించగలమని పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె తెలియజేశారు.

యస్. యస్. పి: పి. యస్. పి. ల సహకారంతో సిండికేటు కాంగ్రెస్ ఉత్తర ప్రదేశ్లో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తుందా? అని విలేకరులు ప్రశ్నించగా ప్రస్తుతం అటువంటి ఆలోచన లేదన్నారు.

రెండు కాంగ్రెస్ పార్టీలు తిరిగి ఐక్యం కావటానికి అవకాశాలు లేవని మరో ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు. తిరిగి ఐక్యతను సాధించటంవల్ల ఎలాంటి ప్రయోజనముండదని అన్నారు.

రెండు కాంగ్రెస్ సంస్థలలో ఏది చట్టబద్ధమైనదనే విషయాన్ని న్యాయస్థానాలు నిర్ణయించగలవని చెప్పారు.

820 మంది గిరిజనులకు పట్టాలు

కేరళ మంత్రిచే ప్రదానం

కొట్టాయం, నవంబరు 24

కేరళ రెవిన్యూమంత్రి శ్రీ కె. టి. జాకబ్ 820 మంది గిరిజనులకు శాశ్వత పట్టాలను ప్రదానం చేశారు.

నిన్న కిల్లర్ వట్టం కాలనీలో జరిగిన ఉత్సవం సందర్భంగా పట్టాలను ప్రదానం చేస్తూ కొండ ప్రాంతంలోని పేద రైతులకు శాశ్వత పట్టాలు లభించేంతవరకు పట్టాలు యిచ్చే కార్యక్రమం కొనసాగుతుందని తెలియచేశారు.

నూతన ప్రభుత్వం పదవీ స్వీకారం చేసిన ఒక్క నెలలోనే 8 వేల మందికి యిప్పటివరకు శాశ్వత పట్టాలివ్వటం జరిగింది.

విప్లవ కమ్యూనిస్టుల్ని విడుదలచేయాలి

శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు ప్రభృతుల డిమాండ్

విజయవాడ, నవంబరు 25

నిర్దిష్టమైన ఏలాంటి నేరారోపణ చూపకుండా అక్రమంగా డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టుచేసిన విప్లవ కమ్యూనిస్టులను వెంటనే విడుదల చేయాలని కృష్ణాజిల్లా కమ్యూనిస్టు విప్లవ కమిటీ కార్యదర్శి శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు, డి. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ అక్రమ విధానాలకు నిరసనగా రాజమండ్రి, సికింద్రాబాద్, హైదరాబాద్ జైళ్ళలో నిర్బంధింపబడిన డిటెన్యూలు ఈనెల 25, 26, 27 తేదీలలో నిరాహారదీక్ష వహించనున్నారని వారి ప్రకటన తెలియజేస్తూ వుంది.

మాతోసహా అనేకమంది విప్లవ కమ్యూనిస్టులను ప్రభుత్వం గత జూలైనుండి డిటెయిన్ చేయడం ప్రారంభించింది. [illegible] విడుదల చేసిన వారు గాక నేటికి 40 మంది డిటెన్షన్లో ఉన్నారు.

మొత్తం 40 మందిని డిటెయిన్ చేయటానికి గల కారణాలను, నేరారోపణలను ఆయా వ్యక్తులకు ప్రభుత్వం అందజేసింది. ప్రభుత్వం అందజేసిన కారణాల మూలంలో నిజంలేదు. ప్రభుత్వం పేర్కొన్న కారణాలు అసమగ్రంగానూ, అర్థరహితంగానూ, ఊహాజనితంగానూ, నిరూపించలేనటువంటివిగానూ ఉన్నాయి. అందుకే మేమిదివరకు పెట్టిన హెబియస్ కార్పస్ పిటిషన్ను హైకోర్టు అంగీకరించి మమ్మల్ని తక్షణం విడుదల చేయాలని యీనెల 21 వ తేదీన తీర్పిచ్చింది.

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం మిగతా డిటెన్యూలనుకూడా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అలా విడుదల చేయటం కనీసపు రాజకీయ విజ్ఞత.

అక్రమంగా నిర్బంధించిన రాజకీయ డిటెన్యూలపట్ల వ్యవహరిస్తున్న తీరు చూసినా ప్రభుత్వం విజ్ఞతను కోల్పోయిందని యీ సందర్భంలో చెప్పక తప్పదు. అనేకమందిని డిటెయిన్ చేసి వారి కుటుంబాలను నిరాధారుల్నిగా చేసింది. వారి కుటుంబాలకు కుటుంబ అలవెన్సులు చెల్లించటంలేదు. జైల్లోవున్న డిటెన్యూలకు దినభత్యం కూడా పెంచలేదు. ప్రత్యేక తెలంగాణా వాదుల్ని డిటెయిన్ చేసి దినభత్యం 7 రూపాయలు చెల్లించి అదే చట్టంక్రింద డిటెయిన్ చేసిన విప్లవకారులకు రూ. 3.50 చెల్లించడం రాజకీయ విజ్ఞత ప్రదర్శించటమౌతుందా?

అలాగే1950లో నిర్ణయించిన పాకెట్ అలవెన్సు, బట్టలఅలవెన్సు నేటికీ పెంచకపోవటం మరీదారుణం. డిటెన్యూలకు ప్రభుత్వం వార్తాపత్రికలు ఉచితంగా అందివ్వటం, రేడియోను ఉపయోగించుకోనివ్వటం బ్రిటీష్ పాలనలోనే రాజకీయ డిటెన్యూలు సాధించుకున్నహక్కు. దాన్నికూడా యీ ప్రభుత్వం త్రోసివేసింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిటెన్యూల న్యాయమైన కోర్కెలు అంగీకరించడం అవసరమని వారి ప్రకటన తెలుపుతుంది.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, నవంబరు 24

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖలో పనులేవీ జరగటంలేదని 1500 ఫైళ్ళకు పైగా పేరుకపోయాయని కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యుడు శ్రీ సి. డి. పాండే చేసిన ఆరోపణను నేడు రాజ్యసభలో మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ త్రోసిపుచ్చారు.

1500 ఫైళ్ళు మంత్రి టేబుల్పై పడివున్నాయనీ సభ్యులు ఆరోపించటం ఆశ్చర్యకరమని, [illegible] సభ్యుడు నాతో ఈ క్షణంలోనే ఆఫీసుకు వచ్చి చూడవచ్చుననీ శనివారంరోజు ఫైళ్ళు మాత్రం నాటేబుల్పై కనుపిస్తాయని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చెప్పారు.

పారిశ్రామిక లైసెన్సుల నిమిత్తం 1967-68 లో పెట్టుకున్న 200 దరఖాస్తులు మాత్రం, నాల్గవ ప్రణాళికకు తుదిరూపం యివ్వవలసి వున్నందున, పెండింగులో వున్నాయని ఆయన అన్నారు.

రాష్ట్రాలనుండి రావలసిన మొత్తాలు

గత సెప్టెంబరు 30 నాటికి రాష్ట్రాలు రు. 5837.60 కోట్లు కేంద్రానికి బకాయి పడ్డాయని లోక్సభలో ఆర్థికశాఖ స్టేట్మంత్రి శ్రీ పి. సి. సేథీ వ్రాతపూర్వక సమాధానమిచ్చారు.

అదనపు ఎక్సైజు సుంకాల పంపిణీపై బిల్లు

న్యూఢిల్లీ, నవంబరు 24

అదనపు ఎక్సైజు సుంకాల మూలంగా వచ్చిన నికరాదాయాన్ని పంచటానికి సంబంధించిన బిల్లును నేడు లోక్సభలో ప్రవేశపెట్టారు.

ఐదవ ఆర్థికసంఘం సిఫారసుల అమలుకుగాను, 1957 అదనపు ఎక్సైజు పన్నుల చట్టాన్ని సవరించేందుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

ఈ సంవత్సరం అదనపు ఎక్సైజు సుంకాలవల్ల వచ్చిన ఆదాయంలో రాష్ట్రాల వాటా రు. 60.57 కోట్లు.

ఈ బిల్లును ప్రవేశ పెట్టటానికి ఆర్థికశాఖ స్టేట్మంత్రి శ్రీ పి. సి. సేథికి లోక్సభ అనుమతి ఇచ్చింది.

గఫార్ఖాన్ కాశ్మీర్ పర్యటన రద్దు

న్యూఢిల్లీ, నవంబరు 24

ఈ రోజునుండి ప్రారంభంకావలసిన తన జమ్మూ కాశ్మీర్ పర్యటనను శ్రీ గఫార్ఖాన్ రద్దుచేసుకొన్నారు.

కాశ్మీర్లో గొడవల గురించి తాను వివిధ వార్తలను విన్నందు వలన తన పర్యటనను తాత్కాలికంగా రద్దుచేసుకున్నారు.

అమృతసర్లోని గురునానక్ పంచశత జయంతి ఉత్సవాలకు హాజరై తిరిగి నిన్నక్కడికు వచ్చారు. ఆయన ఉత్తర ప్రదేశ్లో పర్యటించటానికి రేపు బయలుదేరి వెళతారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. కి రు. 2 లక్షల ఖర్చు

న్యూఢిల్లీ, నవంబరు 24

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని నిర్వహించేందుకు 2 లక్షల రూపాయలు ఖర్చుఅయింది.

మొత్తం వ్యయంలో మూడవ వంతు స్టేషనరీ, పోస్టేజి, టెలిగ్రాములు, సావనీరు ప్రచురణ క్రింద ఖర్చయింది. సంక్షోభం ప్రారంభమయినప్పటి నుండి దాదాపు 10 వేల ఉత్తరాలను ఎ. ఐ. సి. సి. సభ్యులకు పి. సి. సి. సభ్యులకు శాసన సభ్యులకు రాశారు.

ఉగ్రవాద నాయకుడు శ్రీ మోహన్ అరెస్టు

హైదరాబాద్, నవంబర్ 24

ఉగ్రవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. జె. మోహన్ను పోలీసులు శనివారంనాడు యిక్కడ అరెస్టు చేశారు.

ఖమ్మంజిల్లాలోని కొత్తగూడెం వాస్తవ్యుడైన శ్రీ మోహన్ కొరకు ఖమ్మంజిల్లాలో జరిగిన దోపిడి, దొంగతనం సందర్భంగా పోలీసులు వెతుకుతున్నారు.

బాద్షాఖాన్ జన్మదినోత్సవాలు

జయప్రకాశ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 24

దేశవ్యాపితంగా డిసెంబరు 24న ఖాన్ అబ్దుల్ గఫార్ఖాన్ జన్మదినోత్సవాన్ని "మానవ స్వాతంత్ర్యదినోత్సవం"గా జరుపుకోవాలని బాద్షాఖాన్ సాల్గిరాసమితిచైర్మన్ శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు విజ్ఞప్తి చేశారు.

బాద్షాఖాన్ జన్మదినోత్సవాలలో అన్ని రాష్ట్ర సమితీలు, రాజకీయపార్టీలు, సర్వోదయ, సాంస్కృతిక సంస్థలు, పాల్గొనగలవన్న ఆశాభావాన్ని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

బాద్షాఖాన్ ప్రస్తుత పర్యటనను గురించి పేర్కొంటూ 6 వారాలుగా ఆయన ఇక్కడ వున్నారని చెప్పారు. ఈ కొద్ది రోజులలో ఆయన ప్రబోధాలవల్ల మన ఆత్మలు మేలుకున్నాయని, అన్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో మాట్లాడిన ప్రథమ పలుకులతోనే ఆయన ప్రజా హృదయాలను కట్టుకున్నారని చెప్పారు. ఆయన వెళ్ళిన ప్రతిచోటా, ప్రేమ, స్వాతంత్ర్యం, శాంతిని గురించి ఆయన ప్రబోధించారని అన్నారు.

గాంధీజీ నవకాళికి వెళ్ళినట్లుగా బాద్షాఖాన్ శాంతిదూతగా గుజరాత్ రాష్ట్రానికి వెళ్ళారని చెప్పారు. బాద్షాఖాన్ దయార్ద్రహృదయం నిరాడంబరత్వం, నిజాయితీ లక్షణాలు ప్రజల హృదయాలను కదిలించివేసినవని అన్నారు. ఆయన పర్యటనవల్ల భారత ప్రజలకు లాభం చేకూరగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

మైసూరుకు సౌత్జోన్ ఛాంపియన్షిప్

బెంగుళూరు, నవంబర్ 24

దక్షిణ మండల రంజీట్రోఫీ ఛాంపియన్షిప్ను మైసూరు నిలుపుకున్నది. నేడిక్కడ మద్రాసు-మైసూరు జట్లమధ్య జరిగిన పోటీ డ్రాగా ముగిసింది.

ఫైనల్ రౌండు పోటీలో మైసూర్, మద్రాసు జట్టును మొదటి ఇన్నింగ్సులో అధిక్యతను యిచ్చింది.

మద్రాసుకు ఈ పోటీలో 5 పాయింట్లు మైసూరుకు 3 పాయింట్లు వచ్చాయి. అయితే మైసూరు మొత్తం రంజీట్రోఫీ పోటీలలో 26 పాయింట్లు రాగా మద్రాసు 24 పాయింట్లు మాత్రమే లభించినందువలన ఛాంపియన్షిప్ మైసూరుకు లభించింది.

స్కోరువివరాలు :

మద్రాసు :

మొదటి ఇన్నింగులో 4 వికెట్ల నష్టానికి 95 పరుగులు. రెండవ ఇన్నింగ్సులో ఒక్క వికెట్టు నష్టపోకుండా 35 పరుగులు.

మైసూరు

మొదటిఇన్నింగ్స్ 89 రెండవ ఇన్నింగ్స్ ఆట ముగిసేసరికి ఒక్కవికెటు నష్టపోకుండా 6 పరుగులు.

ఆస్ట్రేలియా నార్తుజోన్ల మధ్య పోటీ డ్రా

జలంధర్, నవంబర్ 24

ఉత్తర మండలం, ఆస్ట్రేలియా జట్లమధ్య జరిగిన మూడు రోజుల క్రికెట్ పోటీ నేడిక్కడ డ్రాగా ముగిసింది.

తుది స్కోరు వివరాలు :

ఆస్ట్రేలియా 6 వికెట్లకు 335 పరుగులు, 7 వికెట్లకు 126 పరుగులు.

ఉత్తర మండలం - 261 పరుగులు,- 2 వికెట్లకు 70 పరుగులు.

మంత్రుల వేతనాలు

[1 పేజీ తరువాయి]

ఈ సౌకర్యాలను పొడిగించాలని అన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎన్. శివప్ప, జనసంఘ్ సభ్యుడు శ్రీ కె. ఎల్. గుప్తా బిల్లును వ్యతిరేకిస్తూ ఇదివరకున్న సౌకర్యాలనే మంత్రులు దుర్వినియోగపరుస్తున్నారని అన్నారు.

శ్రీ రణధీర్సింగ్ (కాం. అధికార) బిల్లును సమర్థిస్తూ చనిపోయిన మంత్రి కుటుంబాన్ని 15 రోజుల్లోగా యిల్లుఖాళీచేసి వెళ్ళిపొమ్మనటం అమర్యాదకరంగా వుంటుందన్నారు.

కేంద్ర కాబినెట్ మంత్రి, అనుభవిస్తున్న సౌకర్యాలపై ఖర్చు బహుశా తన వేతనానికి 20 రెట్లు వుంటుందని శ్రీ జ్యోతిర్మయిదాసు (మార్క్సిస్టు) అన్నారు.

మన భారత పాలకుల కన్నా బ్రిటిషు పాలకులు సాదా జీవనం గడిపేవారని యిది రుజువు పరుస్తున్నదని ఆయన అన్నారు.

చనిపోయిన మంత్రి కుటుంబానికి కిరాయీ లేకుండా మూడునెలల పాటు అధికార సౌకర్యాలు కలుగజేయాలని శ్రీ ఎన్. సి. సి. నాయుడు (కాం. ప్రతిపక్ష) సూచించారు.

మంత్రుల అనవసరపు ఖర్చులలో కోత పెడుతూ బిల్లును తిరిగిరాయాలని శ్రీ ఎస్. కె. కుందు (పి. ఎస్. పి) అన్నారు.

మంత్రులు అనుభవిస్తున్న సౌకర్యాలపై విమర్శ చేసే ముందు సభ్యులు తాము అనుభవిస్తున్న సౌకర్యాలను ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని శ్రీ జైపాల్సింగ్ (కాం) అన్నారు.

ఉదాహరణకు నేను నా యింటికి నెలకు రు. 250 చెల్లిస్తున్నాను. మార్కెట్టులో దాని కిరాయి నెలకు రు. 3000 వుంటుంది అని ఆయన అన్నారు.

ప్రధాని, రాష్ట్రపతి అలవెన్సులు

ప్రధాని రోజువారీ ఖర్చులు 25,000, రాష్ట్రపతిరోజువారీఖర్చు రు. 15,000 వుంటున్నదనీ, బ్రిటిష్ ప్రధాని రోజువారి ఖర్చు రు. 5000 మాత్రమేవున్నదని ఎస్. ఎస్. పి సభ్యులు శ్రీ జె. హెచ్. పటేల్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీ లోబో ప్రభు బిల్లును విమర్శించారు.

మంత్రులు ప్రజలకు ఆదర్శంగా వుండాలని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎ. జి. దార్ అన్నారు.

మంత్రులు ఎల్లప్పుడూ రాజభవనాల్లో వుండవలసివుంటారని ఇండిపెండెంటు సభ్యులు శ్రీ బి. పి. మండల్ విమర్శించారు.

బిల్లు లోగడ తారీఖు నుండి అమలు పరచాలని చెప్పటానికి సరియైన కారణం లేదని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

ప్రజలకు సేవచేయుటానికి బదులుగా మంత్రులు వారిని మోసగిస్తున్నారని శ్రీ ఇ.కె. నయనార్ (మార్క్సిస్టు) అన్నారు.

బిల్లును ప్రతిపాదించిన హోంశాఖ స్టేట్మంత్రి శ్రీ వి. సి. శుక్లా మాట్లాడుతూ మంత్రుల వ్యక్తిగత ఖర్చులనుండి అధికార ఖర్చులను వేరుచేసి సభ్యులు విమర్శించాలని అన్నారు.

మంత్రులు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు సభ్యులు వివరంగా సమర్పిస్తే విచారణ జరిపేందుకు సిద్ధంగావున్నానని అన్నారు.

హైదరాబాదు ఓటమి

బొంబాయి, నవంబరు 24

నేడిక్కడ జరిగిన రోవర్సు ఫుట్బాల్ పోటీ రెండవ రౌండులో రిజర్వు బ్యాంకు జట్టు 3-1 గోల్సుతో హైదరాబాదు టెలిఫోన్సు జట్టును ఓడించింది.

సౌత్జోన్ జట్టుకు జయసింహ నాయకత్వం

బెంగుళూరు, నవంబరు 23

ఆస్ట్రేలియా, సౌత్జోన్లమధ్య జరిగే మూడురోజుల ఆటలో సౌత్జోన్ జట్టుకు శ్రీమోటగానహళ్లి లక్ష్మీజయసింహ నాయకత్వం వహిస్తారు.

ఈమాచ్ బెంగుళూరులో డిసెంబర్ 20న ప్రారంభమవుతుంది.

జట్టులోని ఇతరుల పేర్లు : నవాబ్ ఆఫ్ పటౌడీ, అబిద్ ఆలీ, జయంతిలాల్, అబ్దుల్ హాయ్, కుందరన్, ప్రసన్న, చంద్రశేఖర్, విశ్వనాథ్, దాల్వి, కుమార్, బెల్లియప్ప, సత్యేందర్సింగ్.

ఆంధ్ర ఆటగాడు శ్రీ మహేంద్ర కుమార్కు గాని, కేరళ ఆటగాడు మల్లిక్కు గాని స్థానం లేకపోవటం విచారకరం. విదేశ జట్టుతో ఆడే సౌత్జోన్ జట్టులో ఆంధ్రకు గాని, కేరళకు గాని స్థానం ఇవ్వకపోవటం విచారకరం.

పర్వతారోహకుల జాడ తెలియని స్థితి

ఖాట్మండు, నవంబరు 24

హిమాలయ శిఖరాన్ని అధిరోహించేందుకు పోయిన ఆస్ట్రేలియా పర్వతారోహకుల బృందం జాడ తెలియకుండా పోయినట్లు నేడిక్కడకు అందిన వర్తమానం తెలియచేస్తున్నది.

వారి జాడ తెలుసుకునేందుకు వెళ్ళిన హెలికాప్టరు వాతావరణం సరిగాలేనందు వలన తిరిగి వచ్చింది.

25,000 అడుగుల ఎత్తుగల హిమాలయ పర్వతాన్ని అధిరోహించేందుకు బయలుదేరిన బృందాన్ని ఆఖరుసారిగా 12 రోజుల క్రితం చూశారు. వారు అప్పటికి 24,000 అడుగుల ఎత్తుకు అధిరోహించారు. వారు మంచులో కూరుకుని పోయారేమోనని భయపడుతున్నారు.

జనవరి 24 నుండి యువకుల ఉత్సవాలు

హైదరాబాదు, నవంబరు 24

మూడు రోజులపాటు జరిగే ఆంధ్రప్రదేశ్ యువకుల ఉత్సవాలు 1970 జనవరి 24 వ తేదీ నుండి ప్రారంభమవుతాయి.

యువజనోత్సవ ఏర్పాట్లను చూసేందుకు రాష్ట్ర క్రీడా సమితి అధ్యక్షులు శ్రీ యం. వి. రామచంద్రారెడ్డి (శాసన సభ్యులు) అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా "తెలుగు సంస్కృతి" అన్న అంశంపై ఒక గంటపాటు ప్రదర్శింపటానికి వీలుగా పూర్తి నిడివి చిత్రాన్ని నిర్మిస్తారు.

కృష్ణా జిల్లాలో దాళ్వాపంటకు నీరు

జిల్లా కలెక్టరు వివరణ

మచిలీపట్నం, నవంబరు 24

కృష్ణాజిల్లాలో ఈ సంవత్సరం 2.95 లక్షల ఎకరాలకు దాళ్వా పంట నిమిత్తం నీరు విడుదలచేయటం జరుగుతుందని జిల్లా కలెక్టరు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఇందులో 1.85 లక్షల ఎకరాలకు అనగా "మొదటి దాళ్వా పంటకు" డిసెంబరు 12 నుండి 1970 మార్చి నెలాఖరువరకు నీరు సప్లయి చేస్తారని, 1.10 లక్షల ఎకరాలకు "రెండవ దాళ్వా పంటకు" జనవరి 15 నుండి 1970 ఏప్రిల్ నెలాఖరువరకు నీరు అందజేస్తారని ఆయన వివరించారు.

46 క్వింటాళ్ళ పంటనిచ్చిన ఐ. ఆర్-8

హైదరాబాద్, నవంబరు 24

కరీంనగర్ జిల్లా పంచాయితీ సమితిలోని నెరెళ్ళ గ్రామానికి చెందిన శ్రీ యస్. వెంకట రామారావు అనే రైతు అధిక దిగుబడినిచ్చే ఐ. ఆర్. 8. వరి వంగడాలను వుపయోగించి ఎకరానికి 46.2 క్వింటాళ్ళ ధాన్యాన్ని పండించారని అధికార ప్రకటన తెలియజేసింది.

న్యూఢిల్లీ, నవంబర్ 24

నేతాజీ సుభాస్ చంద్రబోస్ మృతిపై విచారణ జరపాలనే డిమాండ్పై నిర్ణయం చేసేందుకు పార్లమెంటుసభ్యుల సమావేశం డిసెంబరులో జరుగుతుంది.

తుపాను సహాయం కార్యక్రమం పూజ్యం

అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రజల అవస్థలు

అంబాజీపేట, నవంబరు 24

తుపాను గడిచి రమారమి రెండు వారాలు పైబడుతున్నా మంత్రుల, జిల్లా అధికార్ల ప్రకటనలు మినహా తుపాను బాధితులకు అందిన సహాయం వాస్తవంగా పూజ్యమనే తోస్తూంది. గ్రామాలలో జరిగిన నష్టాల తాలూకు జాబితాలను తయారు చేయడం, సవరించడం వంటి కార్యక్రమం తప్పితే అధికార్లు ముందుకు సాగడంలేదు. సహాయక చర్యలలో పురోభివృద్ధి లేదు.

తూర్పు గోదావరి జిల్లా సెంట్రల్ డెల్టాలో తుపానుకు గురయిన ప్రజానీకానికి ప్రభుత్వ పరంగా ఇంతవరకు జరిగిన సహాయం నామమాత్రంగావుంది. తుపానుకు గురయిన ఇళ్లకు వెంటనే ఇస్తామని ప్రకటించిన ధనసహాయం సైతం ఏ కొద్ది గ్రామాల్లోనో మినహా అమలు జరుగలేదని సమాచారం తెలుపుతూంది. గ్రామాలనుండి జాబితాలు తయారు చేయటంలోనే ప్రభుత్వాధికార్ల అస్పష్టవైఖరి కారణంగా జాప్యం జరిగింది. అయినా జాబితాలు అందినమేరకైనా వెను వెంటనే ధన సహాయం అందజేయలేదు. తాలూకా కార్యాలయాల్లో మాత్రం విపరీత సంచలనం అభినయింపబడుతుంది. తుపాను బాధితులకు ధనసహాయం చేయడం అత్యవసర కార్యక్రమంగా అధికార్లు పరిగణించుట లేదన్న భావం కలుగుతూంది. ఈ నెల 16న కొత్తపేట శిస్తీదారు కార్యాలయం వారు 'విశాలాంధ్ర' విలేకరికి అందజేసిన వివరాల ననుసరించి అనాటికే సుమారు 27 వేల యిండ్లకు రు. 50 ల వంతున యివ్వవేయబడినట్లు సుమారు 1500క్వింటాల్ బియ్యం పంపిణీ చేసినట్లు తెలిసింది. కాగా, గ్రామాల్లో యింతవరకు ధనసహాయంకాని, బియ్యం పంపిణీ కార్యక్రమంగాని జరగలేదని ప్రజలు తెలుపుతున్నారు. అత్యవసర సహాయం సంగతే ఈ విధంగా వుండగా రైతులకు అందించే సహాయం ఎప్పటికి అందుతుందోనన్న సందేహం కలుగుతూంది.

సహాయంలో కోత

పడిపోయిన, నష్టపోయిన యిండ్ల జాబితాలు తయారు చేయుటలో కొన్నిచోట్ల గ్రామాధికార్లలో సహకారం కొరవడినట్లు, తద్వారా జాబితాలను రూపొందించుటలో ఆలస్యం జరిగిందని తెలిసింది. ఇండ్లకు చేసే ధన సహాయంలో పలురకాలైన 'కోతలు' పెట్టబడుతున్నట్లు తెలుస్తూంది. ఉదాహరణకు కొత్తపేట సమితి ప్రాంతంలో జూనియర్ కాలేజీకి రు. 5 లు విరాళం మినహాయించడం జరుగుతూన్నట్లు తెలిసింది.

అమలాపురం తాలూకాలో 18వతేదీనాటికి అందిన సమాచారాన్ననుసరించి ఒకే ఒక్కగ్రామంచెయ్యేరుగున్నేపల్లిలో మాత్రం తుపాను వల్ల నష్టపోయిన యిండ్లకుగాను రు. 33 వేలను పంపిణీ చేయడం జరిగింది తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి ఈ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా వున్నారు.

రాజోలు తాలూకాలో కూడా సహాయ కార్యక్రమం మందగొడిగానే వున్నట్లు తెలుస్తుంది. సముద్రతీర ప్రాంతాలలో ప్రళయగోద పెట్టు, చెంపపెట్టుగా పరిణమించింది. సముద్రతీర ప్రాంత గ్రామాలలో వందలాది బెస్తకుటుంబాలు తుపానువల్ల ఇండ్లు నాశనంకాగా దిక్కుతోచని స్థితిలో వున్నారు. నవంబరు నెలాఖరువరకు వర్షరుతువు కొనసాగుతుంది. తలదాచుకొనడానికి చోటులేక వారు సతమతమవుతున్నారు. అంతర్వేదిలోని బెస్తవారు కొంపాగోడుపోగా స్థానిక దేవాలయంలో తలదాచుకొంటున్నారు.

ఆదేవిధంగా చింతమూల మున్నగు గ్రామాలలో కూడా బెస్తవారు దైన్యావస్థలో వున్నారు. మంత్రులు, జిల్లా అధికార్లు అనేక ప్రకటనలు చేసినా, ఇంతవరకు అందిన సహాయం మాత్రం ప్రకటనల రూపంగానే వుండిపోవడం అత్యంత శోచనీయంగా వుంది.

క్రాఫ్ట్ టీచర్లకు ఎస్. ఎస్. ఎల్. సి. తొలగించాలి

సత్తెనపల్లి, నవంబరు 23

పాతకాలందరి క్రాఫ్ట్ టీచర్లంతా 1970 సం॥ మే లోగా ఎస్. ఎస్. ఎల్. సి. పూర్తిచేయాలని యిటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుపై నిరసన తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. పి. మస్తానయ్య, రాష్ట్ర విద్యాశాఖోద్యోగులకు మెమోరాండం సమర్పించారు.

వాస్తవంగా వీరు శిక్షణ పొందేందుకుగానీ, బోధించేందుకుగానీ అవసరంలేని ఎస్. ఎస్. ఎల్. సి యితర తెలుగు, హిందీ భాషా పండితులకు మాదిరిగా తొలగించాలని శ్రీ మస్తానయ్య విజ్ఞప్తి చేశారు.

ములుగుతాలూకాలో శ్రీనివాసరెడ్డి దుశ్చర్య

వరంగల్, నవంబరు 24

వరంగల్ జిల్లా ములుగుతాలూకాలోని పంచిపంపుల గ్రామంలో శ్రీమతి కె.పుల్లమ్మకు సంబంధించిన 75 ఎకరాల భూమిని మానుకోట తాలూకాకు చెందిన శ్రీనివాసరెడ్డి, రఘునాథ్ రెడ్డి కాజేయాలని యత్నిస్తున్నారు. వారు యీ ప్రాంతంలో అనేక భూములు కొట్టింది. అమ్మివేయడం, జమిందారీ పెత్తనం చెలాయించడంతో ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. సరిహద్దు తాలూకా మంథెనలో గ్రామాలలో కూడా వారు యిదే విధంగా చేస్తున్నారు.

గావె శ్రీనివాసరెడ్డికి తన భూములు అమ్మలేదని పర్కాల తహసీలు లోగడ శ్రీమతి పుల్లమ్మ సెటిల్మెంట్ ఇచ్చింది. కేసు నడుస్తుంది.

శ్రీమతి పుల్లమ్మ మరిది శ్రీ కె. తిరపతిరెడ్డి పైభూమికి సంబంధించిన 4 ఎకరాలలో పంటను కోయించగా, తన భూమిని పంటను దొంగతనంగా కోయించినట్లు, శ్రీనివాసరెడ్డి పోలీసు కేసు పెట్టారు. ఈ సందర్భంగా 50 మందిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది

తిరపతిరెడ్డి హోం మంత్రికి, ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు, పోలీసు సూపరింటెండెంటుకు పై విషయం తెలుపుతూ టెలిగ్రాంలు పంపారు. పోలీసులు జరుపుకున్న యీ అక్రమాలను అరికట్టి, అరెస్టు చేసినవారిని విడుదల చేయవలసిందిగా కోరుతున్నారు.

శ్రీ కె. ఉమామహేశ్వరరావు సన్మాన సభ

అంగలూరు, నవంబరు 23

"సోవియట్‌నారీ" మాగజీన్ తరపున జరిగిన వ్యాసాల పోటీలో అభ్యుదయ రచయిత శ్రీ కొండూరి ఉమామహేశ్వరరావుకు లభించిన ద్వితీయ బహుమతిని పురస్కరించుకుని, కృష్ణాజిల్లా అంగలూరులో ఆయన మిత్రబృందం యీ నెల 28 న సన్మాన సభ జరుపుతారు.

సహకారశాఖ అధికారికి వీడ్కోలు

కాళహస్తిలో

కాళహస్తి, నవంబరు 23

కాళహస్తి పంచాయతీ సమితి సహకార శాఖ విస్తరణాధికారి కోడూరు సమితికి బదిలీ యైన సందర్భంలో వల్లం మల్టీపర్పస్ కో. ఆపరేటివ్ సంఘాధ్యక్షుడు శ్రీ వై. సర్వప్పనాయుడు అధ్యక్షతన వీడ్కోలు తేనీటి విందు సభ మధు హోటలులో జరిపారు.

శ్రీ యుతులు కన్నూరి చిన్నరామిరెడ్డి (సమితి అధ్యక్షుడు), బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ యన్. నాగయ్య, యన్. బత్తినాయుడు, (ఏర్పేడు కో ఆపరేటివ్ సంఘాధ్యక్షుడు) శ్రీ సి. కృష్ణారెడ్డి ప్రభృతులు మాట్లాడుతూ, శ్రీ మునిరత్నం, తనగురుతర బాధ్యతలు గుర్తెరిగి, ఆఫీసు పనికాలంలో పనిపూర్తి చేసి అందరి మన్ననలు బడసినారని ప్రస్తుతించారు.

శ్రీ మునిరత్నం తమకిచ్చిన వీడ్కోలు సన్మానానికి కృతజ్ఞత ప్రకటించారు.

వారి స్థానంలో వచ్చిన శ్రీ పి. వెంకటసుబ్బయ్య తమను ఈ సందర్భంలో గౌరవించినందుకు కృతజ్ఞత తెలిపారు.

ప్రభుత్వ డ్రైవర్సు అసోసియేషన్ సమావేశం

గుంటూరు, నవంబరు 24

గుంటూరుజిల్లా ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశం నవంబరు 16 న అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ కోటిరెడ్డి అధ్యక్షతన చిలకలూరిపేటలో జరిగింది.

రోడ్లు, భవనాల శాఖలో టి. ఎ. బిల్లుల విషయంలో జరుగుతున్న అన్యాయములను గురించి అధ్యక్షుడు శ్రీ ఎస్. రామాంజనేయరెడ్డి వివరించారు. సర్వీసులను ఖాతరు చేయకుండా ఉద్యోగులను రివర్షన్ చేస్తున్నారని తెలిపారు.

రాష్ట్ర కార్యవర్గం సమావేశం నరసరావుపేటలో జరుపవలసిందిగా ఆహ్వానించారు.

పులివెందుల కాల్వ పనిని తక్షణం ప్రారంభించాలి

రాజాసాహెబ్ పేట గ్రామ కమ్యూనిస్టుశాఖ తీర్మానం

కడప, నవంబరు 24

అధ్వాన్న అభివృద్ధి పన్నుతో నిమిత్తం లేకుండా పులివెందులకాల్వపనిని చేపట్టగా ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కడపజిల్లా బద్వేలు తాలూకా రాజాసాహెబ్ పేట గ్రామ కమ్యూనిస్టుశాఖ తీర్మానించింది.

ఈ గ్రామశాఖ సమావేశం ఈనెల 16 న శ్రీ లక్ష్మిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి జి. అబ్దుల్ ఖాదరు హాజరై, ప్రస్తుత దేశ రాజకీయ పరిణామాలను వివరించారు.

పొలం తగాదాలో ముగ్గురు మృతి

వినుకొండతాలూకా బోడెపూడివారి పాలెంలో

వినుకొండ, నవంబరు 23

గుంటూరు జిల్లా వినుకొండ తాలూకా కొండ్రముట్లకివారు బోడెపూడివారి పాలెంలో ఈ నెల 17 వ తేదీ మధ్యాహ్నం ఇరువర్గాల మధ్య పొలంలో జరిగిన కొట్లాటలో అక్కడికక్కడే ముగ్గురు వ్యక్తులు మరణించారు. నలుగురికి గాయాలు తగిలినవి. వారికి వినుకొండ ప్రభుత్వ హాస్పటల్‌లో చికిత్స చేసినారు.

నలుగురిలో వెంకటకోటయ్యఅనే వ్యక్తిని 18 వ తేదీన గుంటూరు జనరల్ హాస్పిటల్‌కు పంపినారు. మరణించిన శవాలను 18వ తేదీన పోస్టుమార్టం చేసినారు.

పోలీసులు యింతవరకు యెవరిని అరెస్టు చేయలేదు. ఈ తగాదాకు కారణం పొలములకు వెళ్ళుటకు దారులు యివ్వలేదని ఉభయులు ఘర్షణపడినట్లు తెలుస్తోంది.

మిరియాలగూడెంషాపు గుమాస్తాలసంఘ సమావేశం

మిరియాలగూడ, నవంబరు 23

నల్గొండజిల్లా, మిరియాలగూడెం షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం, మేనేజింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలు ఇటీవలనే జరిగాయి

అధ్యక్షుడుగా శ్రీ మంచికొండ నర్సయ్య, ఉపాధ్యక్షుడుగా శ్రీ వేంపాటి రత్నయ్య, శ్రీ పి. కోటేశ్వరరావు, ప్రధానకార్యదర్శిగా ఎస్. చిన్న సైదయ్య, సహాయ కార్యదర్శులుగా శ్రీ బి. ముత్తయ్య శ్రీ ఎం. రంగయ్య కోశాధికారిగా శ్రీ జి. యాదయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా శ్రీయుతులు ఎ. రాములు, కె వెంకయ్య, టి రామలింగయ్య, ఎస్. నరసయ్య, వి. కృష్ణమూర్తి, సి హెచ్. భూపనరసయ్య, చిల్లా సోమిరెడ్డి ఎన్నుకోబడ్డారు.

సలహాదారులుగా శ్రీయుతులు జె రఘునాథరెడ్డి భీజవరి, కె. కిరోస్‌ఖాన్ (బీడి యూనియన్ నాయకుడు) ఎన్నికయ్యారు.

ఆంధ్రబ్యాంకు ఉద్యోగుల సంఘం ఎన్నికలు

విజయవాడ, నవంబరు 24

విజయవాడ ఆంధ్రబ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ మూడవ సర్వసభ్యసమావేశం నవంబరు 16 న జరిగింది.

1969-70 సంవత్సరానికి శ్రీయుతులు ఎం. వి శర్మ అధ్యక్షుడుగా, డి రామమోహనరావు, బి. శ్యామలరావు ఉపాధ్యక్షులుగా, బి. వి. యస్. యస్. ఆర్. ఎ. శర్మ ప్రధాన కార్యదర్శిగాను, కె. యస్. కె. నాగేశ్వరరావు, బి యస్. మూర్తి, శ్రీమతి యం. సత్యవతి సహాయ ప్రధాన కార్యదర్శులుగా, కె. రాజశేఖరేశ్వరరావు కోశాధికారిగా ఎన్నుకోబడ్డారు.

ఉపాధ్యాయ కార్యకర్తపై కల్పితపు కేసులు

మేజిస్ట్రేటు తీర్పుతో ప్రతిష్ఠ కోల్పోయిన రాజంపేట సర్కిల్ యిన్‌స్పెక్టరు పగ సాధింపు చర్యలు

రాజంపేట, నవంబరు 21

కడపజిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్, టీచర్స్ గిల్డు కార్యకర్త శ్రీ ఎం. పాండురంగయ్యపై రాజంపేట సర్కిల్ యిన్‌స్పెక్టరు పెట్టిన కేసులు విరోధంతో, ఎగతోపెట్టిన అసత్యపు, కల్పితపు కేసులని పేర్కొంటూ ఆయన నిర్దోషి అని మేజిస్ట్రేటు తీర్పు యిచ్చారు.

రాజంపేటలోని హోటల్ యజమాని శ్రీమతి కీర్తిపాటి వెంకటసుబ్బమ్మ శ్రీ పాండురంగయ్య ఇంటి స్థలాన్ని కాజేయాలని తన పలుకుబడి నుపయోగించగా ఆమెకు వ్యతిరేకంగా ముగ్గురు ఉన్నతాధికార్లు ఉత్తర్వులిచ్చారు.

దాంతో ఆమెవద్ద విపరీతంగా లంచం పుచ్చుకొన్న సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ పాండురంగయ్యపై మూడు తప్పుడు కేసులు బనాయించారు.

ఈ కేసులు మేజిస్ట్రేటుముందు విచారణకు రాగా సబ్ యిన్‌స్పెక్టరు సాక్ష్యమిస్తూ సర్కిల్ యిన్‌స్పెక్టరు బలవంతంపై ఒక కేసు పెట్టవలసి వచ్చిందనీ, శ్రీ పాండురంగయ్య నేరం చేయలేదని వాఙ్మూలమిచ్చారు.

ఈ కేసులు త్రోసివేయబడ్డాయని గ్రహించిన పోలీసు అధికారి శ్రీ పాండురంగయ్య స్కూలునుండి యింటికి వస్తున్న సమయంలో రౌడీలతో కొట్టించారు.

దీనికి వ్యతిరేకంగా పెద్దయెత్తున విద్యార్థులు, స్థానిక ఎం. ఎల్. సి సర్పంచ్, సమితి అధ్యక్షుడు, స్కూల్ కమిటీ ప్రెసిడెంటు పోలీసు సూపరింటెండెంట్ వద్దకు వెళ్ళి సర్కిల్ యిన్‌స్పెక్టర్ చేయించిన అమానుష్యంపై విచారించి శిక్షించాలని డిమాండ్ చేయగా న్యాయం కల్గిస్తానని వాగ్దానం చేసినా పోలీసులపై కేసులు పెట్టకుండా ఆ ఉపాధ్యాయుడే కోర్టులో దావా వేసుకోవాలని చెప్పారు.

మేజిస్ట్రేటు తీర్పుతో ప్రతిష్ఠ కోల్పోయిన ఇన్‌స్పెక్టర్ పోలీసు సూపరింటెండెంటును ప్రాధేయపడి శ్రీ పాండురంగయ్యను కనీసం బదిలీయైనా చేయించాలని చెప్పుకున్నారు. దానిపై సూపరింటెండెంట్ పదినర్యాయాలు జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు శ్రీ పాండురంగయ్యను బదిలీ చేయాలని ఉత్తర్వులు వ్రాశారని తెలుస్తోంది.

నిర్దోషియని తేలిన టీచరుకు రక్షణ కల్పించవలసిన జిల్లాపరిషత్ ఛైర్మన్ ఆయనను బదిలీ చేయటం ఉచితం గాదని రాజంపేట మేధావులు తమ అసమ్మతిని తెలియజేస్తున్నారు.

చంద్ర ధూళిలో మొక్కలు పెరగడానికి ఉపయోగపడే సారం వున్నట్లు అమెరికన్ శాస్త్రవేత్తల పరిశోధనల ద్వారా తెలుస్తూంది

భారత్-తూర్పు జర్మనీ

రాజకీయ సంబంధాలలో అభివృద్ధి, మార్పు అవసరం

మద్రాసు సభలో తూర్పు జర్మనీ ఆర్థికవేత్త డాక్టర్ ఫౌల్ లెట్టర్ ఉద్ఘాటన

మద్రాసు, నవంబరు 24

భారత - తూర్పు జర్మనీ దేశాల ఆర్థిక సంబంధాలు అభివృద్ధి కావాలంటే రాజకీయ సంబంధాలలో అభివృద్ధి, మార్పు అత్యవసరం" అని యిచ్చట జరిగిన బహిరంగసభలో తూర్పు జర్మనీ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ ఫౌల్ లెట్టర్ ఉద్ఘాటించారు.

భారత్ తూర్పు జర్మనీ సాంస్కృతిక సంఘ మద్రాసుశాఖ ఏర్పాటుచేసిన ఈ బహిరంగ సభలో శ్రీ ఫౌల్ లెట్టర్ ప్రసంగించారు. వీరు బెర్లిన్‌లో" వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థలను అధ్యయనం చేసే ఇన్‌స్టిట్యూట్‌లో విదేశ వాణిజ్య శాఖకు అధిపతిగా పని చేస్తున్నారు. ఇది వరలో 3 సంవత్సరాల పాటు మద్రాసులో జి. డి. ఆర్. వాణిజ్య ప్రధాన ప్రతినిధిగా పని చేశారు. ప్రస్తుతం మాసం రోజులపాటు మనదేశంలో పర్యటిస్తున్నారు.

ఆయన ఇంకా యిలా అన్నారు.

1954లో ప్రారంభమైన భారత - జి.డి ఆర్. వ్యాపార సంబంధాలు తరువాత12 సంవత్సరాలవరకు త్వరితగతిని అభివృద్ధి పొందాయి. కాని, తరువాత, ముఖ్యంగా రూపాయి మూల్యం తగ్గించిన తర్వాత, యీ అభివృద్ధి కుంటుపడింది. సునిశితంగా పరిశీలిస్తే, యీ మధ్యకాలంలో యీ విదేశ వాణిజ్యం స్తబ్దతలో పడిందని చెప్పకతప్పదు. ఈఅసంతృప్తికరమైనపరిణామాలకుకారణం రెండు దేశాలమధ్య ఆర్థిక సంబంధాలు ప్రభుత్వస్థాయిలో పెంపొందడానికి అనువైన భౌతిక పరిస్థితులు నేటికి రాజకీయంగా లేకపోవడమే,

దీర్ఘకాల ఋణాలు, ఆర్థిక సహకారం అందజేయడానికి మా ప్రభుత్వం చూపిన సంసిద్ధతను భారత ప్రభుత్వం ఇంతవరకు వినియోగించుకోలేదు మాదేశం ప్రపంచంలోని వివిధ దేశాలతో ఎలాంటి ఆర్థికసంబంధాలనెలకొల్పుకోవచ్చునేదీర్ఘకాలప్రణాళికపై ప్రస్తుతంమేమెంతాపరిశోధన జరుపుతున్నాం. అంటే. మీదేశం, మాదేశం రానున్న 15 సంవత్సరాలలో ఏ విధమైన సంబంధాలు పరస్పరం లాభసాటిగా పెంపొందించుకోవచ్చునన్న ముఖ్య విషయమై మాకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలు ఏర్పడ్డాయి. అయితే, వాటికి నిర్దిష్ట స్వరూపం ఏర్పడి, ఆచరణలో పెట్టాలంటే ప్రస్తుత రాజకీయ ప్రతిబంధకాలు తొలగాలి" అని ఆయన స్పష్టం చేశారు.

సభికులనుండి వచ్చిన అనేక ప్రశ్నలకు డా॥ ఫౌల్ లెట్టర్ చక్కటి సమాధానాలిచ్చారు. సంయుక్త అరబ్ రిపబ్లిక్, సిరియా దేశాలతో రాయబారి స్థాయిలో దౌత్య సంబంధాలు ఏర్పడ్డ తర్వాతనే దీర్ఘకాల ఆర్థిక సహకార ప్రాతిపదికపై విదేశ వాణిజ్యం ఉవ్వెత్తుగా పెరిగిందని ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన తెలిపారు.

తొలుత సభకు అధ్యక్షత వహించిన శ్రీ జి. కాత్రగడ్డ ముఖ్య అతిథిని పరిచయం చేశారు. 1962 లో జి డి. ఆర్. భారత దేశాల వాణిజ్య సంబంధాలలో కొన్ని ప్రాముఖ్యమైన సంఘటనలు జరిగాయనీ. యీయేడు, రానున్న కాలంలోను 10 వేల ట్రాక్టర్లు, 18 ఓడలు దాదాపు మొత్తం 50-60 కోట్ల రూపాయల విలువ మేరకు జి. డి ఆర్. నుంచి సరఫరా కానున్నవని చెప్పారు.

కార్యదర్శి శ్రీ దేశప్పన్ వందనసమర్పణ కావిస్తూ, ప్రస్తుతం కొన్ని ప్రతిబంధకాలను సమష్టి కృషి, ఆలోచనల ద్వారా అధిగమించగలమని ఆశాభావం వ్యక్తపరిచారు.

ఖమ్మం, నవంబరు 24

ఖమ్మంజిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యాన జిల్లా పశు వైద్యశాఖ సహాయంతో ఈ నెల 17 న ఖమ్మంలో గోసంవర్ధన వారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆవులు, గేదెలు, గిత్తలు, దూడల ప్రదర్శన ఏర్పాటుచేయబడింది.

ఖైదీలపట్ల మానవతా దృష్టితో వ్యవహరించాలి

జనగామ నవంబరు 23

ఖైదీలపట్ల అనుసరించే పాతకాలపు నాటి నిబంధనలకు స్వస్తిచెప్పి మానవతా పద్ధతులను చేపట్టి వారిలో నైతిక విలువలను పెంపొందించేట్లు జైలు అధికారులు వ్యవహరించాలని జనగామ తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ డి పి. గౌడ్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఖైదీలకు నెలకు రెండే రెండు ఉత్తరాలు వ్రాసుకోడానికి అనుమతిస్తున్నారు. అలా కాక వారివారి అవసరాలనుబట్టి ఎన్ని ఉత్తరాలు రాసుకోడానికైనా అనుమతించాలని కోరారు. వారికి యిచ్చే భోజనం విషయంలో శ్రద్ధ తీసుకుని, పాలు వగైరా అదనంగా యివ్వాలి. వార్డర్లు హంటర్లతో అదిలిస్తూ, కొడుతూ ఖైదీలచే బండ్లు లాగించే పద్ధతికి, 8 గంటలు పని చేయించే పద్ధతికి స్వస్తి చెప్పాలనీ, వారి వారి నేరాల స్వభావాన్ని బట్టి వారిలో హృదయ పరివర్తన తీసుకు వచ్చేందుకు జైలు అధికారులు కృషిచేస్తూ, అందుకు అనుగుణంగా వారిపట్ల వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

విజయనగరం రేటుపేయర్సు అసోసియేషన్

కార్యవర్గం ఎన్నిక

విజయనగరం, నవంబరు 21

విజయనగరం రేటుపేయర్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నవంబరు 5 వ తేదీన శ్రీ వి. రామారావు అధ్యక్షతన జరిగింది.

1969-71 సంవత్సరాలకి 29 మందిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు.

తిరిగి 15 వ తేదీన శ్రీ తీగల సీతారామస్వామి నాయుడు అధ్యక్షతను సమావేశమై శ్రీయుతులు నాగుల కొండ శ్రీ నివాసరావు అధ్యక్షునిగా, తీగల సీతారామస్వామినాయుడు సోలపు రామలింగం (ఉపాధ్యక్షులుగా), మంథా సూర్యనారాయణ (కార్యదర్శిగా), టి. ఎ. సత్యనారాయణ (సంయుక్త కార్యదర్శిగా), జి. న హెచ్. వెంకన్న (కోశాధికారిగా) ఎన్నికయ్యారు.

ఆర్థిక చిక్కుల్లోవున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వ సహాయం

శ్రీ బి. వి. సుబ్బయ్య ప్రకటన

విజయవాడ, నవంబరు 24

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) కార్యదర్శి శ్రీ బి వి. సుబ్బయ్య క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు.

1962 లో ఏర్పడిన ఉపాధ్యాయుల సంక్షేమ సంస్థ వారిపై ఆధారపడిన ఉపాధ్యాయులకు అవసర పరిస్థితులలో ఆర్థిక సాయం అందజేస్తున్నది.

సహాయం పొందదలచిన ఉపాధ్యాయులు విద్యాశాఖడైరెక్టర్‌కు ఈనెల 30 వతేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలి.

ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు, వారిపై ఆధారపడివున్నవారి విషయంలో మొదటి ప్రాధాన్యత యివ్వబడుతుంది.

తీవ ఉపాధ్యాయుల పిల్లల్లో అర్హులైన వారికి స్కాలర్ షిప్‌లు మంజూరు చేయుటకు, పిల్లల వివాహ కార్యాలకు, అనారోగ్య పరిస్థితుల్లోవున్నవారివైద్యసహాయం నిమిత్తం సకాలులై, ఆరోగ్యరీత్యాగాని, మరేవిధంగా గాని ఉద్యోగం చేయుటకు శక్తి లేనివారికి ఈ నిధులు వినియోగించబడతాయి.

వృత్తిలోవున్న ఉపాధ్యాయులు రు. 3 వేల కంటే తక్కువ సాలుసరి ఆదాయం పొందే వారికి ప్రాధాన్యత యివ్వబడుతుంది.

వృత్తిలోవున్నఉపాధ్యాయులు(ఎ)నమూనాలోను రిటైరయిన టీచర్లు(బి) నమూనాలోను దరఖాస్తును పంపుకోవాలి. వివరాలకు కాంపిల్ పాలకు ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) 28 8.6 అరండల్ పేట, విజయవాడ-2 కు వ్రాసి తెలుసుకోవచ్చును.

10 వ క్లాసు ఉత్తీర్ణులైన విద్యార్థులకు జూనియర్ కాలేజీలలో ప్రవేశం

గత అక్టోబరు నెలలో 10 వ క్లాసు పరీక్షకు కూర్చొని ఉత్తీర్ణులైన విద్యార్థులను ఈ విద్యా సంవత్సరంలోనే జూనియర్ కాలేజీలలో చేర్చుకోవాలని అందుకు ముఖ్యంగా స్పాట్ వాల్యుయేషన్ పద్ధతిని పేపర్లు దిద్దించి ఫలితాలు ప్రకటించాలని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. విజయరామరాజు విద్యామంత్రికి ఒక మెమోరాండం యిచ్చి యున్నారు.

విద్యామంత్రి అందుకు అనుకూలమైన ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ అవకాశాన్ని వినియోగించుకొని అక్టోబరులో ఉత్తీర్ణులైన విద్యార్థులంతా వెంటనే తమకు సమీపంలో వున్న జూనియర్ కలేజీల్లో చేరుటకు దరఖాస్తులు పెట్టుకోవాలని శ్రీ సుబ్బయ్య తెలియ జేస్తున్నారు.

బద్వేలు బస్టాండులో వ్యభిచార వ్యాపారం

అరికట్టాలని యువజన సంఘం విజ్ఞప్తి

బద్వేలు, నవంబరు 24

కర్నూలు జిల్లా బద్వేలు బస్టాండులో సాగుతున్న వ్యభిచార వ్యాపారాన్ని అరికట్టాలని ప్రభుత్వాధికారులను కోరుతూ స్థానిక తిలక్ యువజన సంఘం తీర్మానం చేసింది.

ఈ సంఘ సమావేశం ఈనెల 18వతేదీన శ్రీ ఎన్. వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. జిల్లా యువజన సమాఖ్య సహాయ కార్యదర్శి శ అబ్దుల్‌ఖాదర్ హాజరై యువజన సంఘాల కార్యకలాపాలను వివరించారు.

పోలీసు స్టేషన్ చుట్టూ వ్యభిచార గృహాలు వున్నాయి. ఎన్ని అక్రమాలు జరుగుతున్నా పోలీసులు జోక్యం చేసుకోకపోవటంవల్ల వారిపట్ల పోలీసుల కంపటి అభిమానమేమిటో ప్రజలకు అర్థం కావటంలేదు.

ఈ సమావేశంలో యింకా కొన్ని తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

దేవరపల్లి పంచాయతీ అవకతవకలపై విచారణ

అంబాజీపేట, నవంబరు 24

కొత్తపేట తాలూకా దేవరపల్లి, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అవకతవకలపై గ్రామస్థులచే చేయబడిన ఆరోపణలను విచారించేందుకు కొత్తపేట సమితి పంచాయతీ విస్తరణాధికారి ఈ నెల 15 న దేవరపల్లి పంచాయతీ అవకతవకలపై ఆరోపణలు చేసిన వారి నుండి సాక్ష్యంను ఆయన రికార్డు చేసుకొన్నారు.

గ్రామ పారిశుద్ధ్యానికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆ అధికారి గ్రామ సర్పంచ్‌కి సూచించినట్లు, ఆ మేరకు అప్పుడే మర్నాటినుండి మురుగుకాల్వలు మరమ్మతును పంచాయతీవారు చేపట్టినట్టుకూడా తెలుస్తుంది. పంచాయతీ పరిపాలనపై చేయబడిన ఆరోపణలు కొన్నిటిని గురించిన సమాచారం ఇటీవల 'విశాలాంధ్ర'లో ఈయబడింది.(వి.వి.)

ఆర్యవటంలో యక్షగాన కళాపరిషత్

ఆర్యవటం, నవంబరు 24

తూర్పుగోదావరిజిల్లా, కాకినాడ తాలూకా ఆర్యవటం గ్రామంలో శ్రీ రెంటాల గుడ్డి జంగం మెమోరియల్ యక్షగాన కళాపరిషత్ ప్రథమవార్షికోత్సవ పోటీలు 1970 జనవరి 5 నుండి 8 వరకు జరుగుతాయి.

ప్రథమ బహుమతి సువర్ణహస్తా గంటాకంకణం, ద్వితీయబహుమతి సువర్ణపతకం, తృతీయ బహుమతి రజితపాత్ర ప్రదానం చేస్తారు.

వివరాలకు వై. ఎస్. వి. వి. సత్యనారాయణ కార్యదర్శి, ఎస్. ఆర్. జి. జె. ఎం. వై. ఆర్. పరిషత్ ఆర్యవటంకు వ్రాసి తెలుసుకోవచ్చును.

పి. లక్ష్మారెడ్డి బహిష్కరణ

కమ్యూనిస్టుపార్టీ నుండి

నల్గొండ, నవంబరు 23

నల్గొండ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. లక్ష్మారెడ్డిని పార్టీ సాధారణ సభ్యత్వంనుండి తొలగించినట్లు తెలియజేస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. ధర్మభిక్షం క్రింది ప్రకటన గావించారు:

"కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటూ, పార్టీ శాఖల నిర్ణయాన్నికైనా హరిస్తూ, విచ్ఛిన్నకులను వెంటవేసుకొని విద్రోహం తలపెడుతున్న కారణంగా శ్రీ లక్ష్మారెడ్డిని తొలగిస్తున్నాం."

పార్టీ శాఖలన్నీ లక్ష్మారెడ్డిని బహిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతకాలంగా పార్టీలోనే వుండి, పార్టీ వ్యతిరేక చర్యలు జరుపుతున్న వీరి కుట్రలు ఇటీవలనే బహిర్గతమైనందున పై చర్య తీసుకోవటం జరిగింది

వేలేరులో రు. 20 వేల ఆస్తి నష్టం

5 నెలల పసికందు ఆహుతి

నూజివీడు, నవంబరు 22

కృష్ణాజిల్లా నూజివీడు పంచాయతీ సమితిలోని వేలేరు గ్రామంలో ఈ నెల 17న సంభవించిన అగ్ని ప్రమాదంలో మొత్తం రు. 20 వేల విలువగల ఆస్తి దగ్ధమైపోయింది. 5నెలల పసిపిల్లవాడు. ఈ ఘటనలో సజీవదహనమయ్యాడు. కొన్ని గొర్రెలు అగ్నికి ఆహుతయ్యాయి. మొత్తం 19 ఇళ్లు కాలిపోయాయి.

80 బస్తాల ధాన్యం 34 బస్తాల వేరుశనగ, రు. 2100 లు నగదు బుగ్గిపాలయ్యాయి.

ప్రమాదం సంభవించిన వెంటనే ఏలూరు నుండి అగ్నిమాపక దళాలు వచ్చి మంటలు ఆర్పివేయటంతో ఘోరప్రమాదం తప్పింది.

ప్రమాదం జరిగిన స్థలానికి సమితి అధ్యక్షుడు శ్రీ అక్కి అప్పారు, బ్లాకు అధికారి శ్రీ కె. పి. గురువాచార్యులు, నూజివీడు తహశీల్దారు శ్రీ చింతాలపెళ్ళి అగ్నిబాధితులకు సానుభూతి తెలియజేసి సత్వర సహాయానికై కృషి చేయగలమని వాగ్దానాలు చేశారు.

ఈ ప్రమాదానికి గురైన ఇండ్లు యాదవులకు, రజకులకు చెందినవి.

కాంగ్రెసు శుష్క వాగ్దానాల సుదీర్ఘ చరిత్ర

(4 వ పేజీ తరువాయి)

విషయం. అత్యవసరంగా కావలసిన వాటితో ఒకటైన కనీస స్థాయిని అనగా ఆహారం, గృహ వసతి, విద్య, ఆరోగ్యం మున్నగు వాటిని ఎంత శీఘ్రంగా వీలైతే అంత శీఘ్రంగా సమకూర్చాలి...

ఆదాయాలకు పరిమితి

"ప్రైవేటు వర్గాల చేతుల్లోవున్న ఆస్తులు, వారి ఆదాయాలకు పరిమితులు ఏర్పరచడం అవసరం.

దేశంలో ఉన్న పరపతి వనరులను, పెట్టుబడి వనరులను జాతీయ అవసరాలు, సామాజిక ప్రయోజనాల ప్రాధాన్యం ప్రాతిపదికపై సమర్థవంతంగా వినియోగించ గలిగే స్థితిలో ప్రభుత్వం ఉండాలి.

"భారీపరిశ్రమల రంగంలోను, వాణిజ్యంలోను ప్రభుత్వ కంట్రోలు అధికాధికంగా పెంపొందించాలి.

"ప్రైవేటు రంగంలో సహకార పద్ధతి నిర్మాణం రానురాను ప్రముఖ స్థానం ఆక్రమించాలి. ముఖ్యంగా వ్యవసాయం, లఘు పరిశ్రమలు, ప్రాసెసింగ్ పరిశ్రమలు, చిల్లర వర్తకం మున్నగువాటిలో ఇది అమలుజరగాలి.

"గిట్టుబాటుకాని వ్యవసాయ కమతాల యూనిట్లను బలిష్ఠ సహకార ప్రాతిపదికపై విస్తృతంచేయాలి.

"బియ్యం, వేరుశనగ తదితర వ్యవసాయ సరకుల ప్రాసెసింగ్ మిల్లులు ప్రైవేటు వ్యక్తుల చేతులలో ఉండనీయరాదు. బియ్యం తదితర మిల్లులను సహకారపద్ధతిపై నడపాలి ప్రయివేటు మిల్లులను సహకారపద్ధతిక్రిందకు తీసుకురావడానికి ముందుగా ప్రభుత్వమే అటువంటి మిల్లులను నెలకొల్పాలి. వ్యవసాయ సరకుల మార్కెటింగ్ విధానం అంతా సహకార పద్ధతిలోకి తీసుకరావాలి.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి.

బ్యాంకులను జాతీయం చేయాలని 1948 లోనే కాంగ్రెస్ తీర్మానాలలో ఉన్నప్పటికీ 1967 జూలైలో బెంగుళూరులో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో తిరిగి బ్యాంకులను జాతీయం చేయాలనీ కాంగ్రెస్ తీర్మానించింది. ఇంకా అనేక సంస్కరణలు తీసుకురావాలనే శ్రీమతి ఇందిరాగాంధి ఆర్థిక ఆమోదించింది ఆ తరువాత బ్యాంకులను జాతీయంచేస్తూ ఇందిరాగాంధి ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. తరువాత పార్లమెంటులో జాతీయకరణ బిల్లు ఆమోదించబడింది.

కాంగ్రెస్‌లో మితవాద అభివృద్ధి నిరోధక వర్గం, సిండికేట్ ఎ ఐ సి. సి సమావేశంలో కాంగ్రెస్ దస్తూరు ప్రాతిపదికపై శ్రీమతి ఇందిరాగాంధి తయారుచేసిన ఆర్థిక పత్రాన్ని ఆమోదించినప్పటికీ ఆచరణలో ఈ ఆర్థిక పత్రాన్ని అమలు జేయకుండా పోరాటం ప్రారంభించింది, చివరకు ఢిల్లీ ఎ ఐ సి సిలో సిండికేట్‌వర్గం కాంగ్రెస్‌నుండి తొలగించ వేయబడింది. అయితే అంత మాత్రంతో సిండికేట్ ఓడిపోయిందనికాదు. స్వతంత్ర జనసంఘ్ తదితర మితవాద వర్గాలు, గుత్తపెట్టుబడిదారులు కలిసి అనేక కుట్రలు సాగిస్తారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి.

కాంగ్రెస్‌లోని సిండికేట్ మితవాదవర్గం చీలిపోయినప్పటికీ ఇందిరాగాంధీ గ్రూపు అధ్వర్యం వహించిన కొత్త కాంగ్రెస్‌లో ఇంకా రకరకాల మితవాద ధోరణులు గలవర్గాలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రకటిత విధానాలు అమలు గాకుండా [illegible] చేయడానికిప్రయత్నిస్తూనే ఉంటాయి. ఢిల్లీ ఎ ఐ సి సిలో ఆర్థిక విధాన ప్రకటన, అందుపైజరిగిన చర్చ, కాంగ్రెస్ అతివాదవర్గాలను సంతృప్తి కరంగా లేవని అప్పుడే వార్తలు వస్తున్నాయి. అందుచే శ్రీమతి ఇందిరాగాంధీ చేస్తున్న ప్రకటనలు అమలులోకి రావడానికి కాంగ్రెస్ లోపల వెలుపల ఉన్నవామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఏ మేరకు సమైక్యంగా కృషిచేస్తాయనే దానిపైననే భవిష్యత్తు పరిణామాలు ఆధారపడి ఉన్నాయి.

వివాహం

విజయవాడ నవంబరు 24

శ్రీ కె నారాయణ (రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా - బొంబాయి) వారి ద్వితీయ పుత్రుడు చిరంజీవి సూర్య భాస్కర్ (యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బొంబాయి)కి, శ్రీ వంగల సూర్యనారాయణమూర్తి ఏజెంటు - ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్ గవర్నరుపేట - విజయవాడ) వారి కుమార్తె చిరంజీవి లక్ష్మీ సత్యవతికిన్నీ విజయవాడ రైస్ మిల్లర్సు అసోసియేషన్ హాలులో ఈ నెల 19 వ తేదీన వివాహంజరిగింది.

యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ బిజా. ఇండియన్ బ్యాంకు కస్టోడియన్ శ్రీ జి. లక్ష్మీనారాయణన్; ఆంధ్రా బ్యాంకు డైరెక్టర్ శ్రీ కె. యల్. యన్. ప్రసాద్; వై. యం. (ప్రసాద్/వల్లపల్లి) తదితరులు వివాహమునకు వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రముఖులనుండి దంపతులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు వచ్చాయి.

రేడియో

బుధవారం నవంబరు 26

శక 1891 ★ అగ్రహాయన 5

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, [illegible] ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. రంగనాథ స్తవం, కన్నడ ప్రాంతపు భక్తి గేయాలు; 6.40 అం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 పొలంపనులు; 7.00 తె. వా: 7.15 హై. రిలే: 7.45 హిందీ పాఠం: 8.00 హిం.వా: 8.15 అం.వా: 8.30 హై. రిలే: 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళా సమాజం. స్త్రీల కార్యక్రమము; 1.30 అం. వా: 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

సా॥ : 5.30 ఎం. రామలక్ష్మి రంగనాథం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్యబృందం: 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 మధువన్ - హిందీలో కార్యక్రమం: 6 45 వెలుగుబాట: 7.00 తె. వా: 7.15 వంట పీపుడు: 7.45 పావలా.నాటిక: 8.15 చిత్రరంజని: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 రాగప్రస్తార: 9.30 జాతీయ కార్యక్రమం; 9.45 లలిత సంగీతం; 10.00 ఎం. రామలక్ష్మి రంగనాథం; 10.30 అం. వా. 10.35 జన గణ మన . ప్రసార సమాప్తి

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

62.50 మీ (4800 కిలో సై)

ఉదయం : 6.30 వందేమాతరం: 6.35 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 కమలా రాఘవన్: 7.45 సంకీర్తనం: 8 00 హిం. వా: 8.15 అం. వా: 8.30 ఎస్. కేశ: వేణువు: 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలలకు, సాంఘిక శాస్త్రపాఠము 10 వ తరగతికి: 12.05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 మహిళాసమాజం: స్త్రీల కార్యక్రమము: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు. 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలమాత్రమే): 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 తె. వా: 7.15 వెలుగుబాట: 7.30 చిత్రపీఠం: 7.45 పావలా: నాటిక: 8.15 ఎస్. కేశ: వేణువు: 8 45 విజ్ఞానశాస్త్ర పరిశోధన సమీక్ష; 8.45 హిం వా: (కడప-విశాఖపట్టణాలు మాత్రమే): 9.00 అం. వా: 9.15 నడుస్తున్న చరిత్ర: 9.30 జాతీయ కార్యక్రమం ఢి. రిలే: 10.00 కమలా రాఘవన్: 10 30 అం. వా: 10.35 వాతావరణ సూచన, జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం. 6.40 అం. వా: 6.45 సుగంసంగీత్, 7.00 ఎస్. జి. పవర్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 చిత్రపట్ సే 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత్: 2.30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ): 2.50 సుగం సంగీత్: 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 కన్నడ కార్యక్రమము: 8.30 విరామ సంగీతం: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 చిత్రపట్ సే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.00 భీమ్ సేన్ జోషి: 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి: 7.30 పామాలై: 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 సమాప్తి.

211.3 (మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 అం. వా: 1.40 వాద్యగోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై)

సాయంత్రం: 5.30 పాశ్చాత్యసంగీతం: 6.00 అం. వా: 6.05 మానిల సెయిదిగళ్: 6.30 అహంకారిపు అంతిమక్షణాలు-నాటిక: 7.00 తె. వా: 7.15 ఆర్. లీలామణి: 8.00 చిత్రగానం: 8. 5 సంగీత మంజరి: 8.30 విరామ సంగీతం: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 జాతీయ కార్యక్రమం: 10 00 పాశ్చాత్య సంగీతం: 10.30 అం. వా: 10.35 జన గణ మన - సమాప్తి.

విశాలాంధ్ర

1969 నవంబరు 25 మంగళవారం

మొదటి విజయం

ఢిల్లీ ఎ. ఐ. సి. సమావేశం ఇందిరాగాంధీవర్గానికి ప్రథమ విజయం. సుమారు 800 మంది సభ్యులకుగాను 500 వరకు ప్రధాని పక్షానవున్నట్లు రుజువయింది. గుజరాత్, మైసూరు, తమిళనాడులలో మినహా మిగతా అన్ని రాష్ట్రాలలోనూ ప్రధానివర్గానికి పైచేయి గాని, లేక సరిసమాన బలంగానీ వుంది.

కాంగ్రెసు సంస్థకు, కాంగ్రెసు ఆదర్శాలకు తామే నిజమైన ప్రతినిధులమని నిరూపించుకునేందుకు ప్రధాని వర్గానికి ఈ అంశం ఉపయోగపడవచ్చు.

ప్రస్తుతానికి ఇది అవసరమైనప్పటికీ, ఇందులోనే కొన్ని ప్రమాదాలు గర్భితమైనాయి. వీలైనంతమంది కాంగ్రెసువాదులను తమవైపు రాబట్టుకునే యత్నంలో సోషలిజానికి బద్ధవ్యతిరేకులైన వారికి కూడా ఇందులో ప్రవేశం లభిస్తున్నది. రాజభరణాలరద్దుకు తాను వ్యతిరేకమని బహిరంగంగా ప్రకటించిన బరోడా మహారాజు. నూతన కార్యవర్గంలో సభ్యుడు.

మరొకవైపున కాంగ్రెసులోని అతివాదవర్గానికి చెందిన చంద్రజిత్ యాదవ్, కె. ఆర్. గణేష్ వంటివారు కార్యవర్గంలో ఉన్నారు.

సిండికేట్ వర్గంతో రాజీ కుదర్చటానికి వచ్చిన టి. టి. కృష్ణమాచారి ఆఖరుక్షణంలో ఇందిరాగాంధీ వర్గంలో చేరిపోయాడు. "సోషలిజం పేరుతో తొందరపడి ఏ చర్యలు తీసుకోవద్దు నిదానంగా నడవండి" అను హితబోధ చేసేందుకు ఆయన ఈవర్గంతో చేరాడని ఆయన ప్రసంగమే తెలియచేస్తున్నది.

ఇలాంటి వారు చాలా మంది ఉన్నారు. ఇట్టి వారందరినీ కూడగట్టుకు రావడమే తన ప్రధాన కర్తవ్యమనుకుంటె దశసూత్ర పథకంలోని ఏ ఒక్క అంశాన్ని ప్రధాని అమలు పరచలేరు.

సోషలిజం గురించి. దశసూత్ర పథకాన్ని గురించి కాంగ్రెసు వారు చెప్పే మాటలతో ప్రజలు విసుగెత్తి పోయారు. ఇరవై ఏండ్లకుపైగా ఈ విషయం వింటూనే ఉన్నా, ఆచరణలో మాటలకు పూర్తి విరుద్ధమైన రీతిలో ప్రభుత్వం సాగిస్తున్న నడకను చూస్తూ-దాని దుష్ఫలితాలను అనుభవిస్తూనే వున్నారు.

మాటలను మాత్రమే చూస్తే ఇందిరాగాంధీ వర్గం విధాన ప్రకటనకంటె సిండికేటు విధాన ప్రకటనలో తీవ్రవాదం ఏమీ తక్కువకాదు. ఒక మోతాదు ఎక్కువేవుంది.

సిండికేట్ ఇంతవరకు అడుగడుగునా దశసూత్రపథకాన్ని వ్యతిరేకిస్తున్నందువల్ల, ఇందిరాగాంధీ చేపట్టిన బ్యాంకుల జాతీయకరణకు వారు బద్ధ వ్యతిరేకులని స్పష్టమైనందున వారి తీవ్రవాద ప్రకటనలను చూసి ప్రజలు మోసపోబోరు.

కాంగ్రెసులోని చిత్తశుద్ధిగల అతివాదులందరూ ఇందిరాగాంధీ వర్గంలో ఉన్నారు ఖచ్చితమైన కార్యక్రమం అమలుకై వారునిరంతరం వత్తిడిచేస్తూనే ఉన్నారు. ఎ.ఐ.సి.సి. లో వారు చేసిన ప్రసంగాలు, సమర్పించిన పత్రాలు ఇందుకు తార్కాణం. కాంగ్రెసు వెలుపలఉన్న వామపక్షాలవారు నిర్దిష్టమైన గుత్తవ్యతిరేక చర్యలు తీసుకునే ప్రతి సందర్భంలోనూ ప్రధాని వర్గాన్ని బలపరచటానికి సిద్ధంగా ఉన్నారు. సిండికేట్ కుట్రలను ఓడించటానికి ప్రధానివర్గానికి తోడ్పాటు ఇస్తూనే ఉన్నారు.

పెట్టుబడిదారీ పంథా దుష్ఫలితంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నానాటికి తీవ్రమవుతున్నది. కాంగ్రెసు ప్రభుత్వ విధానాలపట్ల ప్రజల అసంతృప్తి తీవ్రరూపం ధరిస్తున్నది.

ప్రధానివర్గంలోని మితవాదశక్తులు, ఆ వర్గాన్ని వెనుకకు లాగాలని చేసే ప్రయత్నాన్ని ఓడించగలిగింది ఈ ప్రజాతంత్ర శక్తులే.

ఈ వాస్తవాలను గుర్తించి, తాము సాధించిన నిర్మాణ సంబంధమైన మొదటి విజయంతో సంతృప్తిపడక ఆచరణలో తమ నిజాయితీని రుజువుచేసుకోవడం ఇప్పుడు ప్రధాని వర్గం బాధ్యత.

ప్రతిపక్ష సభ్యునికి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవి?

(ద పి. ఏ విలేకరి)

న్యూఢిల్లీ, నవంబరు 24

లోక్‌సభ డిప్యూటీస్పీకర్, రాజ్యసభ డిప్యూటీఛైర్మన్ పదవులకు నామినేషన్లు దాఖలు చేయడానికి ముందుగా పాలక కాంగ్రెస్ పార్టీ ప్రథమంగా ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరుపుతున్నది.

శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్, శ్రీమతి వైలెట్ ఆల్వాల రాజీనామాలవలన ఆ రెండు పదవులు ఖాళీ ఏర్పడింది తరువాత ఖాదిల్కర్ మంత్రిఅయ్యారు. శ్రీమతి ఆల్వా [illegible].

ఆ రెండింటిలో ఒక పదవి ప్రతిపక్షాలకు దక్కే అవకాశాలు మెరుగుగా వున్నవి. ప్రస్తుత సూచనలను బట్టి డిప్యూటీ స్పీకర్ పదవి శ్రీ పి. కె. వాసుదేవన్ నాయర్ (కమ్యూనిస్టు)కు లేదా శ్రీ కె. మనోహరన్ (డి. ఎం. కె.)కు లభించే అవకాశమున్నది. అధికార కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. డి. భండారి పేరు కూడా డిప్యూటీ స్పీకర్ పదవికి ప్రస్తావించబడుతూన్నది.

డిప్యూటీ స్పీకర్ పదవికి ప్రతిపక్ష పార్లమెంటు సభ్యుని కాంగ్రెస్ అంగీకరిస్తే. డిప్యూటీ ఛైర్మన్ పదవికి కాంగ్రెస్ సభ్యుని ఎన్నికకు ఏకాభిప్రాయం కుదిరే సూచన లున్నవి. ఈ సందర్భంగా శ్రీ అక్బర్ అలీ. శ్రీ ఆర్. పి. సిన్హా పేర్లు వినవస్తున్నవి. వీరిరువురూఅధికార కాంగ్రెస్‌కు చెందినవారు

పందిక్కోనపల్లెలో రు. లక్షన్నర ఆస్తి దగ్ధం

గిద్దలూరు, నవంబరు 24

కర్నూలు జిల్లా, గిద్దలూరు తాలూకా పందిక్కోనపల్లె గ్రామంలో ఈ నెల 18 వ తేదీన అగ్ని ప్రమాదం సంభవించి 83 ఇండ్లు కాలిపోయాయి. మొత్తం రు. 1 లక్ష 50 వేల నష్టం వాటిల్లింది.

60 బస్తాల సజ్జలు, 40 బస్తాల జొన్నలు 250 మనుగులకు పైగా వేరుశెనగకాయలు, రు. 600 కరెన్సీ, బట్టలు, బండ్లు, వ్యవసాయ కార్మికుల పనిముట్లు పూర్తిగా కాలిపోయాయి.

వ్యవసాయ పనులు ముమ్మరంగా వున్నందున చాలామంది గ్రామంలో లేకపోవుట చేత హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తమ శక్తికొలది ప్రయత్నించినా మంటలు చల్లారలేదు.

తాలూకా కేంద్రంలో అగ్నిమాపక దళాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు చాల కాలంగా ప్రభుత్వాధికారులను, మహజర్లు, టెలిగ్రాంలు పంపినా విజ్ఞప్తులు వ్యర్థమయ్యాయి

కాంగ్రెస్ శుష్క వాగ్దానాల సుదీర్ఘ చరిత్ర!

అవడి, భువనేశ్వర్, బెంగుళూరు, కాంగ్రెసు సమావేశాల్లో ఆమోదించిన విధానాలను తమ ప్రభుత్వం పూర్తిగా అమలుజరుపుతుందని ఢిల్లీ ఎ. ఐ సి సి. సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ హామీ యిచ్చారు.

ఇన్నాళ్ళుగా అమలు జరుగని ఈ తీర్మానాల సారాంశాన్ని ఈ సందర్భంలో పాఠకుల దృష్టికి తీసుకొని వస్తున్నాం.

బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకులనుండి అధికారం బదిలీ అయిన నాల్గు నెలలకు 1947 నవంబరులో ఎ. ఐ. సి. సి. ఒక తీర్మానం చేస్తూ ఇలా తెలియ చేసింది "రాజకీయ స్వాతంత్ర్యం ఇప్పుడు సాధింపబడింది. గనుక ఇక తరువాతి బృహత్తర కర్తవ్య నిర్వహణకు అవసరమైన దోపిడీ స్వభావంకల ప్రయివేటు పెట్టుబడిదారీ విధానానికి నియంతృత్వ రాజ్యాంగ నిర్మాణ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా ఉండే కొత్త సామాజిక నిర్మాణాన్ని ప్రవేశపెట్టాలి."

1948 లోనే బ్యాంకుల జాతీయకరణ నిర్ణయం

1948 లో "కాంగ్రెస్ ఆర్థిక కార్యక్రమాల కమిటీ" అనే ఉన్నతస్థాయి కమిటీని జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతను నియమించారు. ఆ కమిటీ యిచ్చిన నివేదికలో "పెట్టుబడిని, కొత్తపరిశ్రమల మేనేజింగ్‌ను ప్రభుత్వ అజమాయిషీ క్రిందకు తీసుకోవాలని, రక్షణకావలసిన పరిశ్రమలు, కీలక పరిశ్రమలు, ప్రజోపయోగ పరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యాన నిర్మించాలని సిఫారసు చేసింది. అఖిల భారత వ్యాప్తి గల్గిన కొత్త పరిశ్రమలను లేదా గుత్త స్వభావంకల పరిశ్రమలను ప్రభుత్వ యాజమాన్యం క్రిందనే నడిపించాలి. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలైతే ప్రైవేటు రంగం నుండి అయిదేళ్ళలో ప్రభుత్వ రంగానికి బదిలీ చేయాలి."

ప్రైవేటు రంగంలో ప్రస్తుతం ఉన్న మేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని ఎంత త్వరలో వీలైతే అంత త్వరలో రద్దు చేయాలి. ...

కొద్దిమంది చేతుల్లో సంపద పోగుపడకుండా లాభాలపై పన్ను విధించాలి. ...

బ్యాంకింగు ఇన్సూరెన్సు వ్యాపారాలను జాతీయం చేయాలి.

1948 లో వ్యవసాయ సంస్కరణల కమిటీ

ఆనాడు కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్న శ్రీ రాజేంద్రప్రసాద్, డాక్టర్ జె. సి. కుమారప్ప అధ్యక్షతను ఒక వ్యవసాయ సంస్కరణల కమిటీని నియమించారు. ఈ కమిటీ 1948 జూలైలో తన నివేదికను సమర్పించింది. ఈ సిఫారసులకు కాంగ్రెస్ కార్యవర్గం స్థూలంగా తన ఆమోదాన్ని తెలియ జేసింది. ఇందులో ఇతర సిఫారసులతోపాటు, వ్యక్తిగత కమతాలు ఒకవైపున సాగుతూండగానే "సహకార వ్యవసాయం, సమిష్టి వ్యవసాయం, ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాలు" మున్నగువాటిని ప్రోత్సహించాలి. గిట్టుబాటుకాని కమతాలన్నీ కలిసి సమిష్టి వ్యవసాయ క్షేత్రాలుగా లేకపోతే సహకారవ్యవసాయ సంఘాలుగా పరివర్తనచెందడానికి ప్రభుత్వం తగు అధికారం స్వీకరించాలి. అని నిర్దేశించారు.

1955 లో ఆవడి : సోషలిస్టు నమూనా సమాజ విధానం

1955 లో ఆవడిలో జరిగిన వార్షిక మహాసభలో "సోషలిస్టు నమూనా సమాజ విధానం" అనే తీర్మానాన్ని కాంగ్రెస్ ఆమోదించింది. అందులో యిలా ఉంది.

"కాంగ్రెస్ లక్ష్యాన్ని నెరవేర్చడానికి, భారత రాజ్యాంగ చట్టంలో ప్రభుత్వ విధానాల గురించిఉన్న ఆదేశ సూత్రాలను అమలుజరిపేందుకు సోషలిస్టు నమూనా సమాజ నిర్మాణానికి అనువైన ప్రణాళికా విధానాన్ని ప్రవేశపెట్టాలి. ఇందులో ప్రధాన ఉత్పత్తి పరికరాలన్నీ సాంఘిక యాజమాన్యం క్రింద ఉండాలి. ఉత్పత్తి అభివృద్ధికర పరిస్థితులలో పెంపొందిన జాతీయ సంపద సమానంగా పంపకమయ్యేట్టు చూడాలి.

ప్రణాళికల్లోనూ, అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ప్రభుత్వం కీలకమైన పాత్రవహించాలి. ముఖ్యంగా వనరులన్నింటిపైన పూర్తి అజమాయిషీ కలిగివుంటుంది...ఆర్థిక వ్యవస్థలోని అత్యవసర సమతూకాలను సామాజిక ప్రయోజనాలను, ధోరణులను అజమాయిషీ చేస్తుంది.

ఆవడి సభలో చేసిన మరో తీర్మానంలో గ్రామీణ పరపతిని పెద్దయెత్తున హెచ్చించాలి. స్వల్పకాల మధ్యకాలిక, దీర్ఘకాల ఋణాలను యివ్వాలి. సహకార పరపతి రంగాన్ని యిప్పటి కంటే పెద్దయెత్తున విస్తరింప చేయాలి.

అమృతసర్‌లో 1956 లో జరిగిన కాంగ్రెస్ మహాసభలో "పరిశ్రమలు, వాణిజ్యం వ్యవసాయరంగాలను సహకార ప్రాతిపదికపై మరింతగా పెంపొందించాలి. భూమి చిన్న చిన్న వ్యవసాయదారుల చేతుల్లో విభజింపబడి వుండటంవలన అనేక అవసరాలకుగాను సహకార వ్యవసాయసంఘాలు అవసరం. వీటిని పూర్తిగా ప్రోత్సహించాలి. పరిశ్రమల యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యాన్ని అభివృద్ధి దాయకంగా హెచ్చించాలి.

భూసంస్కరణలపై నాగపూర్ ఎ. ఐ. సి. సి. ఆదేశాలు

అదే సంవత్సరంలో నాగపూర్‌లో జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో భూసంస్కరణలను త్వరిత పరచవలసిన అవసరం గురించి ఇలా తీర్మానించింది.

"భవిష్యత్తులో వ్యవసాయ విధానం సహకార, సమిష్టి వ్యవసాయ సంఘాల పద్ధతిపై ఉండాలి. సభ్యులు తమ తమ పొలాలను కలిపి తొలి దశగా ఉమ్మడి వ్యవసాయాన్ని ప్రారంభించాలి. ఆ తరువాత సమిష్టి వ్యవసాయం ప్రారంభించాలి ముందుగా సర్వీసు సహకార సంఘాలను దేశమంతటా నెలకొల్పాలి. ఈ దశను మూడేళ్ళలో పూర్తి చేయాలి.

1964 లో భువనేశ్వర్ కాంగ్రెస్ తీర్మానాలు

1964 లో భువనేశ్వర్ కాంగ్రెస్ సభలో "ప్రజాస్వామ్యం - సోషలిజం" అనే విషయమై చేసిన తీర్మానంలో ఇలా ఉంది: "భారతీయ సమాజంలోని సాంఘిక ఆర్థిక సంబంధాలలో ఒకవిప్లవాన్ని తీసుకు రావడానికి కాంగ్రెస్ కృషి చేస్తూంది. ...

"ప్రత్యేక హక్కులూ, అంతరాలూ దోపిడీలను అంతంచేయాలి. ...

"సోషలిస్టు సమాజ స్థాపనకు ముందుగా దారిద్ర్యాన్ని దారిద్ర్యఫలితమైన అన్ని అరిష్టాలను తొలగించాలి ...

"ఈ సందర్భంలో ప్రతీ మానవునికి ప్రాథమిక అవసరాలను సమకూర్చడం అన్నిటికంటె ముఖ్యమైన

[మిగతా 3 వ పేజీలో]

లేఖలు

నిద్రావస్థలో వున్న కాంపెన్సేషన్ కమిషనర్ ఆఫీసు

మహాశయా!

నా కుమారుడు మోటారుకారు డ్రైవరుగా పనిచేస్తూ ప్రమాదానికి గురై మరణించాడు. నష్టపరిహారం నిమిత్తం నేను, నా భార్య, నా కోడలు లేబరుకమీషనరుగారికి అర్జీలు దాఖలు చేసుకొన్నాం. 1968 జూలైలో నష్టపరిహారంక్రింద రు. 4,800 లు, ఖర్చుల క్రింద రు. 10 లు మంజూరుచేస్తూ తీర్పు యివ్వబడింది.

యజమాని ఆ సొమ్మును కమీషనర్ ఆఫీసులో చెల్లించాడు. నష్టపరిహారంకోసం నాకు, నా భార్యకు, నా కోడలుకు రావలసిన వాటాల విషయం కూడా జరిగి ఆరుమాసాలయింది.

కాని, మేం కాంపెన్సేషన్ కమీషనర్ గారికి ఎన్ని ఉత్తరాలు వ్రాసుకున్నా, టెలిగ్రాములు పంపుకొన్నా మాకు డబ్బు పంపలేదు. కనీసం ఉత్తరాలకు సమాధానంగానీ, టెలిగ్రాం ముట్టిన వైఖ్యమైనా లేదు.

నేను, నా భార్య ముసలివాళ్ళమై జీవనం జరుగక పస్తులుంటున్నాము, నా కోడలు కూడా అనేకబాధలు పడుతున్నది.

నష్టపరిహారం వచ్చినా కూడా చెల్లించటంలో యింత ఆలస్యమైతే పేద కార్మిక కుటుంబాలకు దారిఏది? కార్మికులకు ఈ శాఖలో పనులు జరుగవనే నమ్మకమే సడలిపోతున్నది.

ఇట్లు

రామారి ఆంజయ్య, బందరు.

మెట్రిక్ విద్యార్థులపట్ల పాక్షిక వైఖరి

మహాశయా!

మెట్రిక్ పరీక్షను 10 వ తరగతితో సమానంగా చేసి, లోగడ వున్న రెండు ఆప్షనల్ సబ్జెక్టులతోపాటు సోషల్ సైన్స్. జనరల్ సైన్స్ పాఠ్యభాగాలు చేర్చారు. వాటి సిలబస్ చూస్తే చాలా విస్తృతంగా వుంది. వాటి పాఠ్య గ్రంథాలు యింతవరకూ బజారులోకైనా రాలేదు. కనీసం మోడల్ పేపర్లుకూడా ప్రకటింపబడలేదు.

ప్రస్తుతం హిందీకి నిర్ణయింపబడిన పుస్తకాలు మూడింటిలోనూ రెండిటి మార్చినట్లు తెలుస్తున్నది. జూన్ నుండి నవంబరు వరకు చదివిన పుస్తకాలు వదలి, డిసెంబరు నుండి తిరిగి కొత్త పుస్తకాలు చదవాలంటే ఎంతవరకు సాధ్యమో అర్థం కావటంలేదు. ఈ ఆరు నెలల తర్వాతలోగడ నిర్ణయించిన పుస్తకాలను ఎందుకు మార్చవలసి వచ్చిందో అర్థంకాదు.

ఈ స్థితిలో పరీక్షలకు 3 నెలల ముందు పుస్తకాలు మార్చి విద్యార్థినీ విద్యార్థులను అనవసర కష్టాలు గురిచేయవద్దనీ, కనీసం ఈ సంవత్సరం వరకైనా లోగడ నిర్ణయించిన సిలబస్, పాఠ్య గ్రంథాలనే కొనసాగించాలని ఆంధ్రా యూనివర్శిటీ అధికారులను కోరుతున్నాను.

ఇట్లు,

సి. హెచ్. నరసింహమూర్తి,
గుంటూరు.

నర్సీపట్టణం తాలూకా బయ్యవరం గ్రామ కరణంపై చర్య తీసుకోవాలి

ఆర్యా!

విశాఖ పట్టణం జిల్లా నర్సీపట్టణం తాలూకా బయ్యవరం గ్రామం ఎస్టేటు గ్రామం. ఈ గ్రామంలో 1960 లో జరిగిన సర్వే పట్టా భూములను పోరంబోకులుగాను, ఒకరి భూములను ఇంకొకరి భూములుగాను, జాయింటు పట్టాలను విభజించటం [illegible] అత్యంత లోపభూయిష్టంగా జరిపారు.

గ్రామ కరణం లెక్కలు సరిచేయకుండా ఒకరి భూములు మరొకరి పేర వ్రాస్తూ, భూమి శిస్తు వసూళ్ళకు జాబితాలు తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగానే లోగడ యీ గ్రామకరణాన్ని మూడు నెలలు సస్పెండు చేయడం జరిగింది.

అయినప్పటికే గ్రామకరణం లెక్కలు సరిచేయకుండా, లోగడ మాదిరిగానే శిస్తు వసూలుకు జాబితాలు తయారు చేస్తున్నారు.

శిస్తువసూలుకుమున్సబురాగా, పై విషయం చెబితే, కరణాన్ని అడగమంటున్నాడు.

రైతాంగానికి ఏదైనా దరఖాస్తు వ్రాసి పెడితే కరణం రు. 2/ల నుండి రు. 25/ల వరకు లంచం వసూలు చేస్తున్నారు. పై లోపాలదృష్ట్యా యీ కరణంపై విచారణ జరిపి ప్రజలకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు

కె నారాయణమూర్తి, కార్యదర్శి,
నర్సీపట్టణం తాలూకా కమ్యూనిస్టు సమితి.

ఇటీవల కురిసిన వర్షాల మూలకంగా బందరు తాలూకా పోలాటితిప్పలో 13 వందలకు పైగా గొర్రెలు వరదలో కొట్టుకు పోయాయి.

రాజాంలో 600 మందితో ప్రదర్శన

— బంజరు పట్టాలకై

రాజాం, నవంబరు 24

శ్రీకాకుళంజిల్లా, రాజాం తహశ్శీల్దారు వద్దకు ఈనెల 18 న సుమారు 20 గ్రామాల నుండి 600 మంది బంజరు సాగువార్లు ఊరేగింపుతో వెళ్ళి మహజర్లు సమర్పించారు

చుట్టుపక్కల 12 మైళ్ళ దూరం నుండి అరుణపతాకాలు చేబూని గ్రామాలలో ప్రచారంచేశారు.

రాయివార వర్గానికి శ్రీయుతులు ఎమ్. అప్పాయి నాయుడు, తూలుగు రంగారావు, వరదా సత్యనారాయణ నాయకత్వం వహించారు.

తహశీల్దారు సమాధానమిస్తూ తనకున్న అధికారంలో, ఈనెల 20 వ తేదీనుండి సమస్యను పరిష్కరించ బూనుతానని, జిల్లాకలెక్టరుకు వ్రాసి పరిష్కరించేలా చూస్తానని హామీ యిచ్చారు

అనంతరం జి. సి. క్లబ్బు ఆవరణలో జరిగిన బహిరంగసభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ అప్పాయినాయుడుమాట్లాడుతూ స్వార్థపరుల కుట్రలో పడకుండా, అవసరమైతే జిల్లా ఆఫీసుకు రావాలని, సత్యాగ్రహాలకు కూడా వ్యవసాయ కార్మికులు సిద్ధపడాలన్నారు.

కందుకూరులో "అమెచ్యూర్స్ డే"

కందుకూరు, నవంబరు 23

నెల్లూరు జిల్లా కందుకూరులో అమెచ్యూర్స్ అథెలిటిక్ అండ్ డ్రమెటిక్ అసోసియేషన్ అధ్వర్యాన ఇటీవల అమెచ్యూర్స్ డే జరిగినది.

ఈ సందర్భంలో శ్రీయుతులు పి. లం ప్రభాకరరెడ్డి. శ్రీయస్. కె. మాహుమ్ బాషాలు కందుకూరు పట్టణములో 8వ తేదీనుండి 10వ తేదీ వరకు బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ నిర్వహించారు.

10 వ తేదీ సాయంత్రం "అమెచ్యూర్స్ డే" కార్యక్రమమునకు కె. కమలాకర్ అతిథులను ఆహ్వానించినారు. కందుకూరు ప్రభుత్వకళాశాలప్రిన్సిపాల్ శ్రీ టి. కె. కృష్ణస్వామి ఆనాటిసభకు అధ్యక్షత వహించినారు. అమెచ్యూర్స్ సంఘ అధ్యక్షులు డాక్టర్ కె. సత్యనారాయణరెడ్డి సంఘ లక్ష్యములను గురించి ఉపన్యసించారు.

తరువాత కందుకూరు రాధామహల్ (సినిమాహాలు) ప్రొప్రైటరు శ్రీ నజీర్‌భాషా ఆటలలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం గావించారు. అమెచ్యూర్స్ సంఘ కార్యదర్శి విజయప్రసాదరెడ్డి వందన సమర్పణ గావించారు. తరువాత షేక్ రసూల్, ప్రసన్నకుమార్ శ్రీ టి ఖాన్ (కందుకూరు [illegible]) గార్ల పాటకచేరితో కార్యక్రమం ముగిసింది

బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఫైవర్స్ విన్నర్స్: ఆల్‌టాప్ ఫైవర్స్. రన్నర్స్ టి. ఆర్. ఆర్.కాలేజి ఫైవర్స్. డబుల్స్ విన్నర్స్ - టి ఆర్.ఆర్.సి డబుల్స్. రన్నర్స్ ఆల్‌టాప్ డబుల్స్. సింగిల్ విన్నర్-కె. సుధాకర్ గెలుపొందారు.

కవులకుంట్ల పాఠశాల దుస్థితి

పోరుమామిళ్ళ సమితిలో

పోరుమామిళ్ళ, నవంబరు 23

కడపజిల్లా పోరుమామిళ్ళ పంచాయతీ సమితికి చెందిన కవులకుంట్ల గ్రామంలో యుండే అప్పర్ ప్రైమరీ స్కూలు బిల్డింగు 15 సంవత్సరముల క్రితం నిర్మించబడి చాలా అపాయ కరంగావుంది.

ప్రస్తుతం స్కూలు బిల్డింగు గోడలన్నీ బీటలు తీసినవి. మొత్తం గదులు అన్నీ దెబ్బతిన్నాయి. వర్షాకాలం అయితే విద్యార్థులు కూర్చుండుటకు కూడా వీలులేదు. స్కూలు దుస్థితిని గురించి చెప్పాలంటే ఎప్పుడు ఎవరినెత్తిపడుతుందో అన్నంత భయంకరంగా వుంది.

స్కూలు గ్రామానికి ఫర్లాంగుదూరంలో మంచి ఆరోగ్యకరమైన ప్రదేశంలో వుంది. మంచి ఆటస్థలం వుంది. ప్రస్తుతం యీ బిల్డింగులో 4, 5, 6, 7 తరగతులు బోధింపబడుతున్నాయి. వీటికి క్లాసు వున్నప్పటికి తగినన్ని పరికరములు వున్నట్లులేవు. [illegible] కూడా తగినంత లేదు. 5 వ తరగతి నుండి హిందీ బోధించవలసి వుండగా యింతవరకూ యీ స్కూలుకు హిందీ పండిట్ లేడు. తెలుగు పండితుడు కూడా లేడు.

కావున పై అధికారులు కవులకుంట్ల గ్రామం స్కూలును తనిఖీచేసి బిల్డింగుకు పూర్తి మరమ్మత్తులు చేయించాలి. వెంటనే తెలుగు, హిందీ పండితులను నియమించాలి. నేల పరికరాలను, తగిన పర్నిచరును సప్లయి చేయాలి.

రాయల్ స్టూడెంట్స్ అసోసియేషన్

విజయవాడ శ్రీ రామరాజనగర్‌లో

విజయవాడ, నవంబరు 24

విజయవాడ-రామరాజ నగర్‌లో ఈ నెల 16 న రాయల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రారంభోత్సవం జరిగింది.

సభకు శ్రీ ఉప్పలపాటి సుబ్బరాజు అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ సాంబశివరాజు తదితరులు మాట్లాడారు. కోశాధికారి శ్రీ వై. రవి శంకర్ కార్యక్రమ పర్యవేక్షణ గావించారు.

కేంద్ర ప్రభుత్వ సర్వీసు పరీక్షలకు శిక్షణ

తిరుపతి విశ్వవిద్యాలయంలో

తిరుపతి, నవంబరు 23

1970 డిసెంబరు మొదటి వారం నుండి కేంద్ర ప్రభుత్వ సర్వీసు పరీక్షలకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం శిక్షణ పథకాన్ని ప్రారంభిస్తుంది.

ఎం ఏ., ఎం. ఎస్. సి. ఫైనల్ క్లాసుల విద్యార్థులు, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయకళాశాలలో ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్లు, లెక్చరర్లు, రిసెర్చి స్కాలర్లు, ఫస్టు, సెకండ్ క్లాసుల ఎం. ఏ., ఎం. ఎస్. సి. డిగ్రీలుకల అభ్యర్థులు పై కోర్సుకు దరఖాస్తులు పెట్టవచ్చును. మెరిట్ ప్రాతిపదికపై మాత్రమే అభ్యర్థులు చేర్చుకోబడతారు.

వారంలో నాలుగు రోజులు సాయంకాలం మాత్రమే క్లాసులు నిర్వహించబడతాయి వయస్సు, అర్హతలు, కాంపిటీషన్ పరీక్షల్లో పాల్గొనే ఆప్షనల్ సబ్జెక్టులు వగైరాలతో కూడినదరఖాస్తులను ఆనరరీ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎం. వి. రామశర్మ, ఆర్ట్స్ విభాగండీన్ తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి 1969 నవంబరు 22 వ తేదీలోగా దరఖాస్తులు పంపుకోవాలి

కొత్తగూడెం యువజన, విద్యార్థి సంఘ సమావేశం

కొత్తగూడెం, నవంబరు 23

కొత్తగూడెం పట్టణ యువజన, విద్యార్థి ఫెడరేషన్ల గౌతంపూర్ బ్రాంచి జనరల్ బాడీ సమావేశం అక్టోబరు 29 న శ్రీ వి. కొమరయ్య అధ్యక్షతన జరిగింది

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ టి. కృష్ణయ్య ఢిల్లీ యాత్ర గురించి సంతకాల సేకరణ, సభ్యత్వం గురించి మాట్లాడారు. శ్రీ జి దుర్గయ్య, శ్రీ డి. నర్సయ్య స్థానిక సమస్యలపై మాట్లాడారు.

సుశ్రుత సర్జికల్ క్లినిక్, నర్సింగ్ హోమ్ వార్షికోత్సవం

రాజమండ్రి, నవంబరు 23

స్థానిక సుశ్రుత సర్జికల్ క్లినిక్ అండ్ నర్సింగ్‌హోం ప్రథమ వార్షిక సభ ఈ నెల 16 వ తేదీన నర్సింగ్‌హోం వద్ద డా. పి.వి. ఎన్. రాజు అధ్యక్షతన జరిగింది.

నర్సింగ్ హోం డాక్టరు శ్రీ బి. వి. ఎస్. రాజు స్వాగతం చెప్పి నివేదికను సమర్పించారు.

శ్రీ ఇ. సత్యనారాయణ, శ్రీ ఎం.వి.ఎస్. దొరిగారలు డా. రాజుగారికి శుభాకాంక్షలందజేస్తూ ప్రసంగించారు.

ఎన్. సి. సి. రైఫిల్ షూటింగ్ పోటీ

చీరాల కాలేజీకి ప్రథమ బహుమతి

చీరాల, నవంబరు 24

హైదరాబాద్‌లో యిటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎర్‌రాలర్ట్స్ అండ్ బర్త్వాన్ రైఫిల్ షూటింగ్ పోటీలలో పాల్గొన్న కళాశాలలలో చీరాల వి. ఆర్. ఎస్. వై. ఆర్. ఎన్. కళాశాలకు ప్రథమబహుమతిలభించింది.

ఆ ఘన విజయాన్ని పురస్కరించుకొని కళాశాలకు ఆరోజు సెలవు ప్రకటించారు.

వ్యవసాయకార్మికుల పంటలు ధ్వంసం

నెల్లూరు జిల్లాలో పెనుపాడు భూస్వాముల దౌర్జన్యం

దర్శి, నవంబరు 23

నెల్లూరు జిల్లా దర్శి తాలూకా పెనుపాడు వ్యవసాయ కార్మికులకు ఏక్‌సాల్ ప్రాతిపదికపై తహశీల్దారు బంజరు భూములు యిచ్చారు.

ఆ భూములలో వ్యవసాయ కార్మికులు వేసుకున్న వరిగ, జొన్న పైర్లను యీ నెల 13 వ తేదీన స్థానిక భూస్వాములు బోడిపాటి వెంకటేశ్వర్లు నాయకత్వాన బరిసెలు, గండ్రగొడ్డళ్ళతో 24 అరకలతో వచ్చి సుమారు 9.70 ఎకరాలలోని పంటనుదున్ని వేశారు. ఈ ఉదంతాన్ని దర్శి పోలీసు స్టేషనుకు తెలిపి, రక్షణ కల్పించవలసిందిగా కోరడం జరిగింది.

గత 20 సంవత్సరాలుగా కాంగ్రెసు వెనక వుంది. యిటీవల కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన బంజరు ఉద్యమం సందర్భంగా, బంజర్ల పట్టాలకై కృషి చేయడంలో, గ్రామ పెత్తందార్లు కడుపుమంటలో యీ అఘాయిత్యానికి పూనుకున్నారు.

లోగడ ఒకసారి భూములలోనికి వ్యవసాయ కార్మికులు భూస్వాములను రానివ్వకపోతే ఆర్. డి. ఓ. పోలీసుతోసహా వచ్చి పై భూమిని వ్యవసాయ కార్మికులకు స్వాధీనపర్చారు.

మొఖాసా భూములను అధికశిస్తు చట్టం నుండి మినహాయించాలి

విశాఖ, నవంబరు 23

విశాఖజిల్లా, నర్సీపట్నం తాలూకా కృష్ణదేవిపేట ఫిర్కాకు చెందిన 'కామ్మిక'. 'కొత్తకోట' మొఖాసా గ్రామాల భూమిని సర్వే సెటిల్‌మెంటు జరిపించి. రైత్వారీ పట్టాలు వచ్చేవరకూ భూమిశిస్తు హెచ్చింపు చట్టంనుండి మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ మేకా సూరిబాబు క్రింది ప్రకటన గావించారు.

మొఖాసాదారుల కాలంనాడు వసూలుచేసే అన్యాయమైన పన్నులమీద భూమి శిస్తు హెచ్చింపుచట్టం అన్వయించి బకాయీల పేర్లతో ప్రభుత్వాధికార్లు వసూళ్ళకు పూనుకొన్నారు.

వర్షాధారం మీద ఆధారపడి, ఒట్టి మెరకభూములతో జీవిస్తున్న ఈరైతాంగం గత నాలుగైదేళ్ళుగా పంటలుపోయి, కూలి నాలిచేసుకొని బ్రతుకుతున్నారు.

ఈ సమస్యను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను.

సభలు - సమావేశాలు

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 25 వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో జరుగుతుంది.

పరిచయం

శ్రీమతి తారకేశ్వరి సిన్హా



గత రెండు దశాబ్దాలుగాకాంగ్రెస్‌పార్టీ అనుసరిస్తోన్న బూర్జువా, భూస్వామ్య, [illegible] రాజకీయ విధానాల వల్ల దేశంలో కోట్లాను కోట్ల ప్రజానీకం [illegible] విలపించవలసి వచ్చింది. ఈదుష్ట విధానాలకు వ్యతిరేకంగా దేశ [illegible] జరిపిన పోరాటాల [illegible] ఇటీవల ప్రధాని ఇందిరాగాంధీ ఆర్థిక రంగంలో కొద్దిపాటి అభివృద్ధికర విధానాలను చేబట్టింది. కాంగ్రెస్ పార్టీలో ఈ కొద్దిపాటి మార్పులను కూడా సహించలేని సిండికేట్ ముఠా గత ఆరుమాసాలుగా ప్రధాని ఇందిరాగాంధీపై తీవ్రమైన దాడి చేస్తోంది. ఈ దాడి చేసేవారిలో శ్రీమతి తారకేశ్వరి సిన్హా అగ్రశ్రేణిలో వుంది.

శ్రీమతి ఇందిరాగాంధీకి అనుకూలంగా ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ముందు జరుగుతున్న ప్రదర్శనానికి అడ్డుపడి గలాటా చేయటంవల్ల శ్రీమతి సిన్హా తాత్కాలికంగా అరెస్టు కూడా చేయబడింది.

ప్రముఖ సిండికేట్ నాయకురాలుగా గణతికెక్కినతారకేశ్వరిసిన్హా ఉన్నతవిద్యావంతురాలు: పెద్ద [illegible]సంస్థలలో ఆమెకు సంబంధం వుంది. అంతేకాక ఆమె మంచి వక్త, కళా ప్రియురాలు కూడాను.

శ్రీమతి సిన్హా 1926 డిసెంబరు 2 న బీహార్ రాష్ట్రంలో జన్మించింది. ఆమె బరోడా, కలకత్తా, పాట్నా విద్యాలయాల్లో విద్యనభ్యసించి ఎం. ఏ డిగ్రీ పొందింది

శ్రీమతి సిన్హా యువ ప్రాయంలోనే కాంగ్రెస్‌లో ప్రవేశించింది. ఆమె బీహార్ రాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగాను (1945.47): పాట్నా జిల్లా బోర్డు ఉద్యోగుల సంఘాధ్యక్షురాలుగాను, బీహార్ రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ మహిళా విభాగ సభ్యురాలు గాను, మరి పెక్కు సంస్థలలో సభ్యురాలుగాను పనిచేసింది.

శ్రీమతి సిన్హా 1952 నుండి పార్లమెంటుకు ఎన్నుకోబడుతోంది. ఈమె ఆర్థిక విషయాల్లో. బహుశా బూర్జువా ఆర్థిక విషయాల్లో కాబోలు అందెవేసిన చేయిగా పేర్కొంటారు.

1964 కి పూర్వం సిన్హా కొంతకాలం కేంద్రప్రభుత్వ డిప్యూటీ ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసింది. ఆనాడు తీవ్రమైన లంచగొండి ఆరోపణలు ఈమెపై రావటంవల్ల మంత్రి పదవినుండి తొలగింపబడింది. ప్రస్తుతం ఈమె ఢిల్లీకి 12 మైళ్ళ దూరంలోనున్న 'గాజియాబాద్'లో మూడు లక్షల రూపాయల వ్యయంతో ఒక సుందరభవనాన్ని నిర్మిస్తోంది. గుత్తపెట్టుబడిదారుల బంటుగా వ్యవహరిస్తున్న శ్రీమతి సిన్హా అక్రమ మార్గాలద్వారా డబ్బు సంపాదిస్తోందని పెక్కుమంది భావిస్తున్నారు.

శ్రీమతి సిన్హా 1948 లో శ్రీ నిధిదేవ్ నారాయణ్ సిన్హాను వివాహమాడింది. ఈమెకు కళలంటే ఎంతో ప్రీతి. శ్రావ్యంగా పాడగలదు. తరచు ఆర్థిక, రాజకీయ విషయాలపై వ్యాసాలు రాస్తుంటుంది.

కాంగ్రెస్‌పార్టీ ఆర్థిక స్వాతంత్ర్యం, మహాత్మాగాంధీ సిద్ధాంతాలను కాపాడ దానికి కంకణం కట్టుకొన్నానని చెబుతూ బ్యాంకులజాతీయకరణవంటి అభివృద్ధికర ఆర్థికవిధానాలను ఈమె వ్యతిరేకిస్తోంది. కాలానుగుణంగా వ్యవహరించకుండా కాలం చెల్లిన టాటా, బిర్లావంటి దోపిడీ మూకలకు సేవచేయడంవల్లే అనతి కాలంలోనే శ్రీమతి సిన్హా రాజకీయ జీవితానికి గ్రహణం పట్టక తప్పదు.

దేవ్

భారత ప్రజలు ఇంకేమాత్రం దోపిడీ పద్ధతిని సహించరు

ఢిల్లీ బహిరంగసభలో శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 23

"భారత ప్రజలు, యే కొద్దిమంది యింకేమాత్రం దోపిడీ చేసినా సహించే స్థితిలో లేరు. అన్ని రకాల అన్యాయాలకు, నిర్బంధకాండకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని అనుకొంటున్నారు. సమానత, అవకాశాలు వాంఛిస్తున్నారు. సోషలిస్టు పథాన పురోగమించాలని భావిస్తున్నారు. సోషలిజం ఒక లక్ష్యం కాదు. దేశంలోని ఆర్థిక, సాంఘిక విప్లవాలు తీసుక రావడానికి ఒక మార్గం" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు

కులతత్వం, తదితర సంకుచిత భావాలన్న సామాజిక రుగ్మతల సంకెళ్ళలో మనం యింకా బందీలుగా వున్నాం. ఈ రుగ్మతలనుండి ప్రజలను విముక్తి గావించడానికి ఆర్థిక విప్లవంతోపాటు నిజమైన సామాజిక విప్లవం అవసరం. ఈ విప్లవాన్ని తీసుకరావడానికి మనం అనేక చర్యలు తీసుకోవాలి. మన ఆలోచన, పని, జీవన మార్గాలలో సామాజిక మార్పులు తీసుకరానిదే దీనిని సాధించలేము, అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టం చేశారు.

సోషలిజం ప్రస్తుత పరిస్థితులలో ఉత్పన్నమవుతున్న సమస్యలను ఎదుర్కొనడానికి ప్రజలుచేసే డిమాండ్ అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టం చేశారు.

ఢిల్లీ ఎ.ఐ.సి.సి. సమావేశం ముగిసిన అనంతరం చారిత్రాత్మక ఎర్రకోటవద్ద, ఢిల్లీ కాంగ్రెస్ వాదులు ఏర్పాటుచేసిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఆమె ప్రసంగించారు. సభకు కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం యితర నాయకులు హాజరయ్యారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, యింకా యిలా అన్నారు:

సోషలిజం కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సోషలిజం ఉండాలని నేను చెప్పడం లేదు. ప్రజల డిమాండ్‌ను నేను మీ ముందు వుంచుతున్నాను. అదేనేను చేస్తున్న పని.

ప్రజల కోర్కెలను, వాటిని లెక్కచేయని యే రాజకీయసంస్థ అయినా వారిని నడిపించే హక్కు కోల్పోతుంది. అలాంటి సంస్థ ప్రజలకు నాయకత్వం వహించలేదు. దేశాన్ని ముందుకు తీసుకొని పోలేదు.

భారత ప్రజలు, ఏకొద్దిమంది యింకే మాత్రం దోపిడీ చేస్తే భరించే స్థితిలో లేరు అన్ని రకాల అన్యాయాలు, నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాటం సల్పాలని కోరుకొంటున్నారు. సమానత అవకాశం కావాలని వారు వాంఛిస్తున్నారు. వారు సోషలిస్టు పంథాను అనుసరించాలని అనుకొంటున్నారు.

సోషలిజంఒక లక్ష్యం కాదు-అదిదేశంలో ఆర్థిక సాంఘిక విప్లవాన్ని తెచ్చే మార్గం. ఆర్థిక విప్లవంలాగా సామాజిక విప్లవం కూడా ముఖ్యమైనదే. మూఢాచారాల, పురాతన ఆలోచనల కబంధ హస్తాల నుండి ప్రజలను విముక్తులను చేయాలి. అయితే ఇక్కడ యిబ్బంది ఒకటి వుంది. మనం విజ్ఞానశాస్త్ర, సాంకేతిక శాస్త్రయుగంలో జీవిస్తున్నాం, అయితే కొందరి ఆలోచనలోంచి గతించిన శతాబ్దంలో వున్నట్లే వుంటున్నది,

మనం యింకా కులతత్వం దుర్గుణం, యితర సంకుచిత భావనామార్గాల సంకెళ్ళలో బందీలుగా వున్నాం.

ఈ రుగ్మతల నుండి ప్రజలను విముక్తి చేయడానికి వాస్తవమైన విప్లవం అవసరం. ఈ విప్లవాన్ని తీసుకురావడానికి మనం అనేక చర్యలు తీసుకోవాలి.

మన ఆలోచన, పని, జీవిత మార్గాలలో సామాజిక మార్పులు తీసుకురాకపోతే దానిని సాధించలేమని మీరు గుర్తించాలి,

నూతన మానవుడ్ని, నూతన సమాజాన్ని సాధించడానికి ప్రజలు ప్రయత్నం చేయాలి. ఈ లక్ష్యం సాధించడానికి ప్రజలు అనేక యిబ్బందులు యెదుర్కోవాలి. త్యాగాలు చేయాలి. [illegible] మోస్తేనే యీ సవాల్‌ను యెదుర్కోనగలరు.

ఎ. ఐ. సి. సి.

న్యూఢిల్లీలో జరిగిన ఎ.ఐ.సి.సి.సమావేశం కాంగ్రెస్ వాదుల హృదయాలలో నూతనమైన అగ్నికణాన్ని రగిలించింది. ఈ అగ్నికణం ప్రతి భారతీయుని హృదయంలో రగుల్కొనాలి.

ప్రజలలో ఉత్సాహం, కార్యదీక్షా భావం వెల్లివిరిసినప్పుడే ప్రజలు యిప్పటి సవాళ్ళను యెదుర్కోవాలన్న మహత్తర కర్తవ్యాలను స్వీకరించగలరు. సమస్యలను పరిష్కరించగలరు. దారిద్ర్యం, వెనుకబాటుతనంపై సమరం సాగించి విజయలక్ష్మిని వరించగలరు.

సుబ్రహ్మణ్యం ప్రసంగం

కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ దేశం ఇంకే మాత్రం వేచియుండలేదని, ప్రగతి పథంలో మెల్లగా నడువ జాలదని అన్నారు.

"నూతన సమస్యలకు భయపడ్డ కొందరు, కాంగ్రెస్ మెల్లగా ముందుకు పోవాలని చెప్పారు. మరి కొంతమంది పాత కొత్త సమస్యలనుపరిష్కరించుకొంటూ త్వరితగతిన ముందుకు సాగిపోవాలని అనుకొన్నారు. కాంగ్రెస్ చీలడానికి యిదే ప్రాతిపదిక. వేగిరంగా ప్రగతి సాధించాలని. ముందుకు సాగాలన్న కర్తవ్యం ఇందిరాగాంధీ ప్రతీక. బయటవున్న ముఠా వట్టి మితవాదులు" అని అన్నారు.

దేశంలో నూతన సాంఘికవ్యవస్థ నిర్మించడానికి ప్రజలు ప్రత్యేకంగా యువకులు, ముందుకు రావాలని విజ్ఞప్తిచేశారు.

'రిక్విజిషన్ సభ నిర్ణయానికి కట్టుబడి వుండను'

శ్రీ నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 23

కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవినుంచి తనను తొలగిస్తూ రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి సమావేశం చేసిన నిర్ణయానికి తాను కట్టుబడి వుండనని శ్రీ నిజలింగప్ప నేడిక్కడ పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

రిక్విజిషన్ సమావేశం పార్టీ నిబంధనావళి ననుసరించి జరగలేదుకనుక సమావేశ నిర్ణయాలకు తాను కట్టుబడివుండనవసరం లేదన్నారు.

పార్టీ నిబంధనావళి ప్రకారం రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశం జరగలేదు కనుక అది అధికార ఎ.ఐ.సి.సి. కాజాలదన్నారు.

కాంగ్రెసుపార్టీ నుంచి శ్రీమతి గాంధీ వర్గం చీలిపోయిందని పేర్కొన్నారు. చీలిపోయిన వర్గాన్ని, వృక్షాన్ని పట్టి పీడించే పరాన్న భుక్కులుగా అభివర్ణిస్తూ, చెట్టు నుంచి ఈ పరాన్న భుక్కుల్ని వేరు చేయడం జరిగిందని, లేకపోతే చెట్టునే చంపి వేయగలవని అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ వర్గం దౌర్జన్యంగా ఎ. ఐ. సి. సి. కార్యాలయాన్ని స్వాధీనం చేసుకునే అవకాశంవుందాఅని ఒక పత్రికా విలేకరి ప్రశ్నకు శ్రీ నిజలింగప్ప సమాధానమిస్తూ, కాంగ్రెసులో గూండాయిజానికి తావుండదని ఆశిస్తున్నాను. అలా జరుగుతుందని ఆశించను అని పేర్కొన్నారు.

పార్టీలో క్రమశిక్షణను అద్భుతంగాఅమలు పర్చడం జరుగుతుందని, క్రమశిక్షణను ఉల్లంఘించినవారుశిక్షఅనుభవించకతప్పదని, మా బలం తగ్గిపోయివుండవచ్చుగాక, ఏదేమైనా క్రమశిక్షణను గట్టిగా అమలుపరుస్తాం అని శ్రీ నిజలింగప్ప తెలియజేశారు.

క్రమశిక్షణ లేకపోతే ఏ సంస్థకైనా పుట్టగతులు వుండవన్నవిషయం ప్రజలు, ముఖ్యంగా కాంగ్రెసు కార్యకర్తలు గుర్తించాలన్నారు.

మిమ్మల్ని తొలగించే హక్కు రిక్విజిషన్ ఎఐసిసికి వుందా? అని ఒక పత్రికా విలేకరి ప్రశ్నించగా, అసలు రిక్విజిషన్ సమావేశం అధికారయుతంగా ఏర్పాటు చేయబడిందా? నన్ను ఎన్నుకున్న కాంగ్రెసు ప్రతినిధులు (ప్రధాని వర్గం మినహా) నన్నేతొలగిస్తారా? అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

మెజారిటీ ఎ. ఐ. సి. సి. సభ్యులు మద్దతు కోల్పోయిన వెంటనే నేతాజీబోసు, జె. బి కృపలాని, పురుషోత్తందాస్‌టాండన్‌లు రాజీనామాచేసినట్టుగా మీరెందుకు చేయలేదు అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆరోజులు వేరు, ఆరోజుల్లో సంస్థను బలహీనపర్చాలని ఎవ్వరూ అనుకోలేదు. ప్రస్తుతం. నేను రాజీనామాచేస్తే, నా బాధ్యతలను నేను నిర్లక్ష్యం చేసినట్లు అవుతుంది. అని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

తమిళనాడు, గుజరాత్, మైసూరు రాష్ట్రాలలో శ్రీ సుబ్రహ్మణ్యం అడ్‌హాక్ కమిటీలను నియమించడాన్నిబట్టి శ్రీమతి ఇందిరా గాంధి వర్గం అసలు కాంగ్రెసు కాదని తేలిపోయిందన్నారు.

చిత్ర విజయానికి థియేటర్, పంపిణీదార్ల కీలక పాత్ర

శ్రీ ఎన్. టి. ఆర్. వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 23

ఒక నిర్మాత మంచి కథతో, మంచి చిత్రాన్ని కళాకారులు. సాంకేతిక నిపుణులంతా కష్టపడి సహకరించగా తీసినప్పటికీ అంత మాత్రంచేత చిత్రం జయప్రదం అయిపోదని. మంచి పంపిణీదార్లుండి మంచి థియేటర్లో చిత్రం ప్రదర్శింపబడటం కూడా చిత్రవిజయానికి అత్యవసరమని శ్రీ ఎన్. టి. రామారావు [illegible]

[illegible] ప్రపంచ [illegible] పెక్కర్స్ ఆధ్వర్యాన [illegible] థాంబరు హాలులో [illegible] ప్రసంగిస్తూ ఆయన [illegible] మా ఎంత [illegible] సాంకేతిక నిపుణు[illegible] ంటారనీ అంతా [illegible] నిర్మాత [illegible] శ్రీ రామారావు అన్నారు.

పంపిణీదార్లు [illegible] పట్టుగొమ్మలని ఆయన [illegible] అధ్యక్షత [illegible] ధినేత శ్రీ నారాయణ [illegible] విధంగా [illegible] చారు.

సభకు [illegible] శ్రీ వండితారాపు [illegible] అధ్యక్షత వహిస్తూ [illegible] 200 చిత్రాలలో నట[illegible] భారతదేశ చరిత్రలో [illegible]

దేశా[illegible] రణాలను ప్రకా ఉత్సహంగా నిర్వహించా రన్నారు. కళారంగంలో వేనాదంగం ఒక భాగం అనే ఆశయంతో కృషి చేస్తున్నా రన్నారు

శ్రీ దుక్కిపాటి కుటుంబరావు మాట్లాడుతూ, చిత్రంలో సహజత్వం సందేశంతో పాటు సమాజంలోని దురలవాట్లపై విసుర్లు న్నాయన్నారు.

శ్రీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, కథా నాయకుడి పాత్ర ఔన్నత్యాన్ని నిర్మాత, దర్శకుడు ప్రతిభావంతంగా చిత్రించారన్నారు.

సభాంతంలో జ్యోతి మేనేజర్ శ్రీ చౌదరి చిత్ర నిర్మాతను, శ్రీ ఎన్. టి. రామారావును ఇతర కళాకారులను స్వాగత సన్మాన పత్రాన్ని సమర్పించారు. శ్రీ ఇతాపురం నాగేశ్వరరావు ప్రార్థనతో సభ ప్రారంభమైంది సభాంతంలో శ్రీ చౌదరి వందన సమర్పణ గావించారు.

నేటి మధ్యాహ్నం జైహింద్ టాకీస్ ఆధ్వర్యాన కళాకారుల గౌరవార్థం రైస్ మిల్లర్స్ హాల్‌లో విందు జరిగింది.

శ్రీ రామారావుకు పౌర సన్మానం

విజయవాడలో ఆడిటోరియంను వెంటనే పూర్తిచేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని శ్రీ ఎన్. టి. రామారావు నేడు తనకు లభించిన పౌర సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ విజ్ఞప్తి చేశారు.

మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన ఈ సభలో శ్రీ శిరిపురపు కోటేశ్వరరావు సన్మాన పత్రం సమర్పించారు. డాక్టర్ డి. రామారావు కృతజ్ఞతలు తెలిపారు. ఛైర్మన్ శ్రీ పూర్ణచంద్రరావు. అధ్యక్షత వహించారు.

శ్రీబహుగుణ, శ్రీయస్.డి.శర్మల నియామకం :

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులుగా

న్యూఢిల్లీ నవంబరు 23

శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, డాక్టర్ ఎస్. డి శర్మ కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నేడు నియమించబడ్డారు.

పార్టీ కోశాధికారిగా శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నియమించ బడ్డారు.

ఈ వివరాలను కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం నేటి రాత్రి వెల్లడించారు.

పార్లమెంటరీ బోర్డును నియమించడానికి శ్రీ సుబ్రహ్మణ్యానికి వర్కింగ్ కమిటీ అధికారమిచ్చింది.

బొంబాయిలో డిసెంబరు నెలాఖరున జరిగే ప్లీనరీ సమావేశానికి మెజారిటీ ప్రతినిధులు హాజరవుతారని తనకు గట్టి నమ్మకమున్నదని, వర్కింగ్ కమిటీ సమావేశానంతరం పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

బొంబాయిలో ప్లీనరీ సమావేశం జరపవలసిందిగా బొంబాయి ప్రదేశ్, మహారాష్ట్ర కాంగ్రెసు కమిటీలనుంచి తమకు ఆహ్వానాలు అందాయన్నారు.

అనుకున్న దానికన్నా ముందుగా సిండికేట్ ప్లీనరి సమావేశం

రాంసుభాగ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 23

రిక్విజిషన్ ఎ. ఐ. సి. సి. సమావేశం తీసుకున్న నిర్ణయాన్నిత్రోసిపుచ్చడానికిముందుగా ఎ.ఐ.సి.సి ప్లీనరీ సమావేశంఅనుకున్న దానికన్నా ముందుగా జరుగుతుందని లోక్‌సభలో సిండికేట్‌ముఠా నాయకుడుడాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేటి రాత్రి ఇక్కడ తెలియజేశారు.

అపోలో 12 యాత్రికుల పత్రికా గోష్ఠి

హ్యూస్టన్, నవంబరు 23

భూమికి ఒకలక్షమైళ్ళ దూరంలో, అంతరిక్షంలో గల అపోలో-12 వ్యోమగాములతో నేటిరాత్రి అపూర్వమైన పత్రికా గోష్ఠి జరిగింది' అంతరిక్షంలో వున్న వారితో పత్రికాగోష్ఠి జరపటం ఇదే ప్రథమం.

పత్రికా విలేకరులు నేరుగా అంతరిక్షంలోని వ్యోమగాములను ప్రశ్నలు అడగలేదు. వీరి ప్రశ్నలను హ్యూస్టన్‌లోని భూతల కేంద్రం అంతరిక్షంలోకి పంపింది. వానికి వ్యోమగాములు సమాధానంచెప్పారు.

ఇకముందు చంద్రునిపై దిగేవారి[illegible] చంద్రశకటం బయట ఎనిమిది గంటలు గడిపేందుకు వీలుగా రూపొందించాలని ప్రతిపాదిస్తామని వ్యోమగాములు పత్రికల వారికి చెప్పారు.

చంద్రునిపై గురుత్వాకర్షణ తక్కువ వున్నందు వల్ల తమకు ఏవిధమైన యిబ్బంది కలుగలేదని వారు చెప్పారు.

వ్యోమగామి చంద్రోపరితలంపై పడిపోవచ్చుననీ అందువల్ల అతని దుస్తులకు నష్టం కలుగవచ్చునని ఆలోచించటం నిరాధారమైనదీ. అక్కడ పడిపోవటం అంతసులభం కాదనీ, ఒకవేళ పడిపోయినా అంతవేగంగా పడిపోవటం జరుగదని కాన్‌రాడ్ పత్రికల వారికి వివరించారు

చంద్రునిపై దిగేముందు ధరించవలసిన దుస్తులను తొడగటం, విప్పటంలోనే ప్రధానమైన యిబ్బందివున్నదనీ దానికే ఎక్కువ సమయం పట్టిందని వారు చెప్పారు.

పత్రికా విలేకరుల ప్రశ్నలను వ్యోమగాములకూ, వ్యోమగాముల జవాబులను పత్రికా విలేకరులకు అందజేయుటంలో హ్యూస్టన్ కేంద్రంలోని కమ్యూనికేటర్ జెరాల్డ్ కార్ లింక్‌గా పని చేశారు.

చంద్రోపరితలంపై నిద్రించినపుడు మీకేమైనా కలలు కన్నారా? అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా నాకు సామాన్యంగా కలలు రావు అని కాన్‌రాడ్ జవాబిచ్చారు.

పత్రికా సమావేశం జరుగుతున్నపుడు అపోలో-12 భూమి దిశగా గంటకు 4000 మైళ్ళ వేగంతో దూసుకువస్తున్నది,

అపోలో 12 ప్రయోగం సందర్భంగా నెలకొనివున్న తుఫాన్ పరిస్థితుల్లో మరొసారి చంద్ర మండలానికి ప్రయాణం కడుతారా అని ప్రశ్నించగా మేము "పోవచ్చు" "కపోవచ్చు" అని వారు చెప్పారు.

మీ అభిప్రాయం ఏమిటి అని చంద్ర కక్షలో తిరిగిన గార్డన్‌ను ప్రశ్నించగా 'చాలా అద్భుతమైన యాత్ర' అని తెలుపుతూ హ్యూస్టన్ కేంద్రాన్ని మెచ్చుకొంటూ తాను కన్నుపై రెప్ప వేయలేదనీ చివరిరోజు దాగా అలసిపోయానని అన్నారు.

మరో యాత్రలో భూగర్భ శాస్త్రవేత్తతో చంద్రుని పైకి వెళ్ళవచ్చా అని ప్రశ్నించగా తప్పకుండా మరో యాత్రలో భూగర్భ శాస్త్రజ్ఞులను తీసుకపోయేందుకు అవకాశం కల్గవచ్చునని వారు అన్నారు.

చరణ్‌సింగ్‌కు యు. పి. కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

సి. బి. గుప్తాకు తోడ్పాటు ఇవ్వవద్దని

న్యూఢిల్లీ నవంబర్ 23

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్తా, ఆయన తొత్తులకు తోడ్పాటునిచ్చే అభిప్రాయాలను ఉపసంహరించుకోవలసిందిగా భారతీయ క్రాంతిదళ్ నాయకుడు శ్రీ చరణ్ సింగ్‌కు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన యిద్దరు కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులతో సహా ఏడుగురు కమ్యూనిస్టు నాయకులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ గుప్తా ఆయన అనుయాయులు. రాష్ట్ర రాజకీయాలలో సిండికేట్ - జనసంఘం. స్వతంత్ర పార్టీల కూటమి ఇంకా జీవించడానికి వీలుగా ప్రయత్నించుచున్నారని అన్నారు.

ప్రకట[illegible]వారిలో శ్రీయుతులు సరయూ పాండే, [illegible]రాయ్, రుస్తుమ్‌సటీన్, గురు ప్రసాద్, ఆచార్య దీక్షిత్, బికన్‌లాల్, రమేష్ సింగ్ వున్నారు.

బి. కె. డి. ఏర్పాటుచేసే ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ మద్దతు

డెహ్రాడూన్ నవంబరు 23

శ్రీ సి.బి. గుప్తా నాయకత్వం క్రిందవున్న ప్రస్తుత ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పడిపోయిన తర్వాత బి. కె. డి. ఏర్పాటు చేసే ప్రభుత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరచగలదని శ్రీ గోవింద్‌సింగ్ నేడు ప్రకటించారు. అయితే తాము ప్రభుత్వంలో పాల్గొనబోమని స్పష్టం చేశారు.

శ్రీ సి బి. గుప్తా ప్రభుత్వం అధికారంలో వుండటానికి రాజ్యాంగ రీత్యా హక్కు లేదని పత్రికా విలేకరులతో చెప్పారు. శ్రీ గుప్తా ప్రభుత్వానికి అసెంబ్లీలో మెజారిటీ లేదన్నారు.

తాను మెజారిటీ కోల్పోయినానని భావించగానే, ఒక్క క్షణం గూడ ఆలస్యం చేయకుండా రాజీనామా చేయగలనని శ్రీ సి. బి. గుప్తా పూర్వం ప్రకటించారని ఆయన చెప్పారు.

శ్రీ సి. బి. గుప్తాపై చరణ్‌సింగ్ విమర్శ

లక్నో, నవంబరు 23

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా తన ఇష్టానుసారం మంత్రివర్గాన్ని విస్తరించుతున్నారని రాష్ట్ర శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ విమర్శించారు. శ్రీ సి. బి. గుప్తాకు కాంగ్రెసుపార్టీలో అసలు మెజారిటీ లేదని అన్నారు.

శ్రీ సి. బి. గుప్తా కాంగ్రెసు పార్టీకి నాయకత్వం వహించడంలేదు పార్టీలో ఒక ముఠాకు మాత్రమే నాయకత్వం వహిస్తున్నారని శ్రీ చరణ్‌సింగ్ పేర్కొన్నారు.

శ్రీ సి.బి గుప్తాను రాజీనామా చేయాలని కోరే హక్కు రాష్ట్ర గవర్నర్‌కు వుందని అన్నారు.

ప్రధాని వర్గంపై శ్రీ నిజలింగప్ప అక్కసు

న్యూఢిల్లీ నవంబరు 23

సిండికేట్ వర్గంపై నిందా ప్రచారం చేయడానికి ప్రధాని అనుచరులు ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగ పరుస్తున్నారని సిండికేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ప్రధానిని విమర్శించారు.

తన నివాస గృహంలో జరిగిన ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ ఎత్తుగడలో ఇందిరాగాంధీ అనుచరులు కమ్యూనిస్టులను మించిపోతున్నారన్నారు.

ఈ సమావేశానికి శ్రీ [illegible], డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్, అతుల్యఘోష్. రాజేష్ శర్మ. మెహర్ చంద్ ఖన్నా. [illegible] ప్రభృతులు హాజరయ్యారు.

రాజ్యసభలో సిండికేటు సభ్యులకు ప్రత్యేక సీట్లు

న్యూఢిల్లీ, నవంబరు 24

సిండికేటు ముఠా కాంగ్రెస్ సభ్యులకు రాజ్యసభలోనేడుప్రత్యేకంగా కొత్తస్థానాలను కేటాయించారు. ఫలితంగా అన్ని ప్రతిపక్షాల సభ్యుల స్థానాలు మారిపోయాయి.

జాతీయ పెట్రోలియం కమిషన్ ఏర్పాటుకు సిఫారసు

కేంద్ర పెట్రో రసాయనాల మంత్రిత్వశాఖకు నూనె ధరల కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, నవంబరు 24

చట్టబద్ధమైన జాతీయ పెట్రోలియం కమిషన్‌ను ఏర్పాటు చేయాలని శ్రీ శాంతిలాల్‌షా అధ్యక్షతన గల నూనె ధరల కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు తెలియవచ్చింది.

భారత దేశంలో వున్న కంపెనీలతో సహా విదేశీ నూనె కంపెనీలతో ప్రభుత్వం లోగడ కుదుర్చుకున్న ఒప్పందాలపై ఈ కమిషన్ తిరిగి సంప్రదింపులు జరుపుతుంది,

వివిధ పెట్రోలియంఉత్పత్తుల అమ్మకం ధరపై పరిమితిని నిర్ణయించాలని ఈ నూనె ధరల కమిటీని కేంద్ర పెట్రో రసాయనాల శాఖ నియమించింది. ఈ కమిటీ తన నివేదికను పెట్రో రసాయనాల మంత్రి డాక్టర్ త్రిగుణసేన్‌కు సమర్పించింది,

పెట్రోలియం పరిశ్రమకు సంబంధించిన అన్ని రంగాలపై ఈ కమిషన్ విధానాలు రూపొందించేదిగాను, సమన్వయాధికారం కలిగివుండేదిగాను వుండాలని ఈ కమిటీ తెలిపింది.

ఈసిఫారసుతోపాటు ఈకమిటీచేసిన మరి కొన్ని సిఫారసులను పెట్రో రసాయనశాఖ తీవ్రంగా పరిశీలిస్తున్నది ఒకవేళ ఈ కమిటీ సిఫారసులను ఆమోదించిన పక్షంలో భారత్‌లో పనిచేస్తున్న విదేశీ కంపెనీలైన ఎస్సో, కాల్‌టెక్స్, బర్మాషెల్‌లతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలపై దాని ప్రభావం పడుతుంది.

నివేదిక సమర్పించిన అనంతరం డాక్టర్ సేన్ శ్రీ షాతో చర్చలు జరిపినట్లు తెలియవచ్చింది. నివేదికపై పరిశీలన త్వరగా పూర్తి చేయాలని తన మంత్రిత్వశాఖను డాక్టరు సేన్ ఆదేశించారు,

ముడినూనె దిగుమతికి ఒకే ఒక ఏజెన్సీ

దేశానికి కావలసిన ముడినూనెను ఒకే ఒక ఏజెన్సీద్వారా దిగుమతి చేయించుకోవాలని మరొక సిఫారసులో కమిటీ పేర్కొన్నది. ముడినూనె అనుకున్న ప్రకారం సప్లయిచేసే షరతుపై ఈ ఏజెన్సీకి దిగుమతి అధికారం యివ్వటం జరుగుతుంది.

ఇటువంటి ముడినూనెనే ఈ కంపెనీలు ఎక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్నందువల్ల తనవద్ద గల ముడినూనెను అమ్మేందుకు ప్రభుత్వం విదేశాల్లో మార్కెట్టును అన్వేషించటం చాలా ఆవశ్యకరమని వివరించింది.

ఇరాన్ నుండి ప్రభుత్వానికి కావలసినంత ముడినూనె లభిస్తున్నప్పటికీ దానిని దేశంలోని నూనె శుద్ధి కర్మాగారాలకు విక్రయించే స్థితిలో లేదు ఎందుకనగా ఈ కంపెనీలు తమ వనరుల నుండే ముడినూనెను దిగుమతి చేసుకునే హక్కు కలిగివున్నాయని తెలిపింది.

కమిటీ పరిశీలనలు

ముడి నూనె సప్లయి. డిమాండ్లలో మౌలికమైన మార్పులు వచ్చాయని, ధర యిదివరకటికన్నా తగ్గుముఖం పట్టిందని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.

తాము దిగుమతి చేసుకునే ముడి నూనె ధర ప్రపంచ మార్కెట్టు ధరకు తగ్గించని పక్షంలో ముడినూనె దిగుమతిని జాతీయం చేసి నూనెశుద్ధి కర్మాగారాలకు సప్లయి చేస్తామని విదేశీ కంపెనీలను ప్రభుత్వం హెచ్చరించిన విషయం పాఠకులకు విదితమే

ప్రపంచ మార్కెట్టులో ధరకన్నా ఎక్కువ ధర చెల్లించవలసి వస్తున్నందున అడ్డంకుగా వున్న సమస్య లన్నింటినీ తొలగించేందుకు లోగడ కుదిరిన ఒప్పందాలపై తిరిగి సంప్రదింపులు ప్రారంభిస్తారు.

మనవద్ద మిగులుగా వున్న పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేసే ప్రస్తుత పద్ధతులు అసంతృప్తిగా వున్నాయనీ అందువల్ల మంచిధర లభించేందుకు ఎగుమతి అధికారాన్ని స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌కు యివ్వాలని కమిటీ తన నివేదికలో తెలియజేసింది.

నలుగురు నక్సలైట్ల మృతి

హైదరాబాద్, నవంబరు 23

శ్రీకాకుళంజిల్లా కొరసింగి కొండల్లో పోలీసులకు నక్సలైట్లకు జరిగినసంఘర్షణలో నలుగురు నక్సలైట్లు యీరోజు చనిపోయారని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

పెక్కలి సమీపంలోని జగన్నాథపురం గ్రామంపై దాడి చేయడానికి నక్సలైట్లు ప్రయత్నించుచున్నారన్న వార్త వినిపై కొండల ప్రాంతంలో గాలింపు జరుపుతుండగా పోలీసులు 30 మంది నక్సలైట్ల ముఠాను చూశారనీ తరువాత సంఘర్షణ జరిగిందనీ అందులో నలుగురు నక్సలైట్లు మరణించారని యీ విలేకరి వ్రాస్తున్నాడు.

చనిపోయినవారిలో గుంటూరు జిల్లా పసుమూరుకు చెందిన డాక్టర్ భాస్కరరావు, బొమ్మపాకకు చెందిన తోమాడ గణపతి వున్నట్లు గుర్తించబడింది.

ఆంధ్రప్రదేశ్ క్లర్క్సు అసోసియేషన్ ఏర్పాటు

హైదరాబాద్, నవంబరు 23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ క్లర్కుల అసోసియేషన్ రాష్ట్ర సదస్సు నిన్న యిక్కడ జరిగింది సదస్సుకు రెవిన్యూబోర్డులో అప్పర్ డివిజన్ క్లర్కుగా పనిచేస్తున్న శ్రీ డి. వి. రమణారావు అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ ముసాయిదా నిబంధనావళిని సదస్సులో ఆమోదించారు.

పబ్లిక్ సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద అసోసియేషన్‌ను రిజిష్టరు చేయించాలని నిర్ణయించారు. అసోసియేషన్‌కు అవసరమైన గుర్తింపు యివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డి. వి. రమణారావు అధ్యక్షులు, ఎస్. ఎ. క్రిష్ణవర్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి [illegible]మీరుద్దీన్, సహాయ కార్యదర్శి శ్రీ యూసఫుద్దీన్, [illegible] కోశాధికారి మహ్మద్ ఇబ్రహీంలతో అడ్‌హాక్ కమిటీకి ఆఫీసు బేరర్లను ఎన్నుకున్నారు.

ప్రభుత్వానికి సమర్పించేందుకు కోర్కెల పత్రాన్ని రూపొందించారు. యల్. డి. క్లర్కులు. యు. డి క్లర్కుల మధ్య పనిని సమానంగా పంచాలని. యల్. డి క్లర్కుల వేతనం రు 110-7-180 9-225, యు. డి. క్లర్కువేతనం 150-10 300గా నిర్ణయించాలి. ఉద్యోగుల ప్రవర్తనకు సంబంధించిన రహస్య ఫైళ్ళను రద్దుచేయాలని ఆ కోర్కెల పత్రంలో కోరటం జరిగింది,

మంజీరా వాటర్‌సర్వ్సు ఉద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్, నవంబరు 23

మంజీరా వాటర్ సర్వ్సు ఉద్యోగులు తమ కోర్కెలను ఆమోదించాలని కోరుతూ నిన్న రాజంపేట నుండి సంగారెడ్డివరకు ప్రదర్శన చేశారు.

తరువాత సంగారెడ్డిలో బహిరంగ సభ జరిగింది. ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ యం. కె. స్వామి. కార్యవర్గ సభ్యులు శ్రీ షేక్ మహబూబ్ ప్రభృతులు సభలో ప్రసంగించారు. ఉద్యోగుల కివ్వవలసిన ప్రావిడెంట్ ఫండ్ బకాయిలను చెల్లించాలని, వేతనాలస్కేళ్ళను రివైజుచేయాలనీ కోరారు. ఉద్యోగుల చిరకాల కోరికలను పరిష్కరించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారని వారు పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ ప్రధాని కవ్వింపు ధోరణి

ఆక్రమిత ప్రాంతాలను వదులుకునేది లేదట

న్యూయార్క్, నవంబరు 24

ఇజ్రాయిల్ ఆక్రమణనుండి కొన్ని అరబ్ ప్రాంతాలు స్వేచ్ఛ పొందటం అసంభవమని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి శ్రీమతి గోల్డామేయర్ నేడిక్కడ అన్నారు.

నేడిక్కడ ప్రసారంచేసిన టెలివిజన్ ఇంటర్వ్యూలో మాటాడుతూ జెరూసలెంపై జోర్డాన్ పతాకం యిక ఎప్పుడూ వుండదని ఆమె అన్నారు. మా భద్రంకొరకు మరి కొన్ని ప్రాంతాలను ఎప్పటికీ అరబ్ దేశాలకు యిచ్చే ప్రసక్తి లేదు" అని ఇజ్రాయిల్ ప్రధాని పేర్కొన్నారు.

అరబ్ రాజ్యాలపై ఇజ్రాయిల్ మరో యుద్ధంలో విజయాన్ని సాధిస్తుందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ అద్భుతంగా మేము సాధించగలం అని ఆమె అన్నారు. ఇజ్రాయెల్‌ను ఈజిప్టుకనుక ఆక్రమించుకోవటం జరిగితే యూదులను చంపివేయటం జరుగుతుందని అన్నారు.

వలేటివారిపాలెం వద్ద బస్సు బోల్తా

బాలుని మృతి, 30 మందికి గాయాలు

కందుకూరు, నవంబరు 24

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా వలేటివారిపాలెంవద్ద ఈ నెల 18 వ తేదీ మధ్యాహ్నం శింగరాయ కొండనుండి దరిసి గుంట పోతున్న బస్సు (ఎ. పి. ఎస్. 5086) బోల్తాపడి 4 సంవత్సరాల పిల్లవాడు అక్కడికక్కడే మరణించాడు.

30 మందికి గాయాలు తగిలాయి. 13 మందిని కందుకూరులోని ప్రభుత్వఆస్పత్రి చేర్చారు.

కందుకూరు తాలూకా పోలీసు యిన్‌స్పెక్టరు కేసును విచారిస్తున్నారు.

సౌత్ సెంట్రల్ రైల్వే

రివిజన్ ఆఫ్ డెమరేజ్ ఛార్జెస్

దక్షిణ మధ్య రైల్వేలోని స్టేషన్లలో 1.12.69 నుంచి రివైజ్ చేయబడిన డెమరేజ్ ఛార్జీలు ఈ క్రింది విధంగా వుంటాయి :

స్కేల్	రేట్లు వర్తించే స్టేషన్లు	కాలపరిమితి	ప్రతి టన్ను లేక గంటకు టన్నుకు.టన్నులో కొంత భాగం రేటు లేక గంటలో కొంత భాగంలో వ్యాగన్ కెపాసిటీ
			రు. పై
స్కేల్ I	సికింద్రాబాద్ హైదరాబాద్ షోలాపూర్ పునె	ఫ్రీ టైమ్ తరువాత మొదటి 24 గంటల వరకు	0—20
		తరువాత 24 గంటలకు	0—25
		ఆ తదనంతరం	0—30
స్కేల్ II	విజయవాడ	ఫ్రీ టైమ్ తరువాత మొదటి 24 గంటల వరకు	0—15
		తరువాత 24 గంటల వరకు	0—20
		ఆ తదనంతరం	0—30
స్కేల్ III	కురుద్వాడి రాజమండ్రి కాచిగూడ గుంటూరు వరంగల్ బెల్గాం కొల్హాపూర్ తెనాలి మీరజ్ హుబ్లి	ఫ్రీ టైమ్ తరువాత మొదటి 24 గంటల వరకు	0—10
		తరువాత 24 గంటల వరకు	0—20
		ఆ తదనంతరం	0—25
స్కేల్ I, II మరియు III క్రింద వచ్చే స్టేషన్లు మినహా మిగతా స్టేషన్లు		ఫ్రీ టైము తరువాత మొదటి 24 గంటల వరకు	0—15
		ఆ తరువాత 24 గంటలకు	0—20
		ఆ తదనంతరం	0—25

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
సికింద్రాబాద్

pub. 285/69



ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ
ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ సబ్బుతో ఆనందంగా స్నానం చేయండి! మీరు ఉల్లాసంగాను, పరిశుభ్రంగాను మరియు ఆరోగ్యంగాను, హాయిగాను వుంటారు, మీకు కలిగే అత్యంత ఉత్సాహం వల్ల లైఫ్‌బాయ్‌లో దట్టమైన నురుగులో ఉండవలసిన అన్ని గుణములే గాక ఇంకా ఎన్నిగా వున్నవని మీరు తెలిసికొందురు...

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగివేస్తుంది.

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
లింటాస్-L. 39-80 TL

కంపెనీలు, సంస్థలతో ఆహారమంత్రికి సంబంధాలు?

లోక్ సభలో ప్రత్యేక చర్చకు అనుమతి

న్యూఢిల్లీ, నవంబరు 24

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ కు వివిధ కంపెనీలు, సంస్థలు ట్రస్టులతో సంబంధాలుగలవని ఆరోపణచేస్తూ వచ్చిన ప్రశ్నను నేడు లోక్ సభ స్పీకర్ రెండు వారాలపాటు వాయిదా వేశారు.

ఈ విషయంపై 2 గంటలపాటు చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ ను ప్రభుత్వం అంగీకరించిన తరువాత స్పీకర్ స్థానంలో వున్న శ్రీ యం. బి. రాణా ఈ నిర్ణయం చేశారు.

గత మూడు సంవత్సరాలలో శ్రీ జగ్ జీవన్ రామ్ కు సంబంధాలు గల సంస్థలు చెల్లించిన ఆదాయపు పన్ను, వాటి లాభాల వివరాలను తెలియజేయనందుకు స్వతంత్ర పార్టీ సభ్యులు శ్రీ పీలూమోడీతో సహా అనేకమంది ప్రతిపక్షసభ్యులు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

అంతకుముందు ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేథీ ఒక ప్రశ్నకు సమాధానం చెవుతూ శ్రీ జగ్ జీవన్ రామ్ వంటి ప్రముఖ జాతీయ నాయకునికి గాంధీస్మారకనిధి. జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఫండ్. లాల్ బహదూర్ శాస్త్రి మెమోరియల్ వంటి వంటి సంస్థలలో సంబంధాలు వుండటం సహజమన్నారు. అనేక సాంఘిక, సాంస్కృతికసంస్థలలో ఆయనకు సంబంధం వుందని చెప్పారు.

శ్రీ రామ్ చెల్లించవలసిన పన్నులను గురించి సభకు తెలియజేయటం జరిగిందని చెప్పారు.

గత మూడు సంవత్సరాలలో ఆయా సంస్థలు చెల్లించవలసిన ఆదాయపు పన్ను వాటి లాభాలను గురించిన వివరాలు ప్రస్తుతం తయారుగా లేవని చెప్పారు.

భారత్ క్రిషిక్ సమాజ్ ఆదాయపుపన్ను మినహాయింపుకు ఎప్పుడు దరఖాస్తు పెట్టింది తెలియజేయవలసిందిగా కొంతకాలంక్రితం తాను ప్రశ్నించానని శ్రీ మోడి అన్నారు. ఆ విషయంపై ప్రభుత్వం యింతవరకు సమాధానం యివ్వలేదని అటువంటప్పుడు వేరే విషయంపై ప్రశ్నలుఏవిధంగాఅడగాలని ఆయన అన్నారు. భారత్ క్రిషిక్ సమాజ్ లక్షలాది రూపాయలను ఆర్జించిందని, కొంత మొత్తాన్ని ఇతర సంస్థలకు అప్పుగా యిచ్చిందని ఆయన అన్నారు.

ఆయా సంస్థల లాభాలను గురించి, ఆదాయపు పన్ను చెల్లింపులను గురించి ప్రభుత్వం వెంటనే సమాచారం సేకరించాలన్నారు.

కార్పొరేషన్ల ద్వారా సామాన్య ప్రజలకు బ్యాంకుల సహాయం

శ్రీ కృష్ణమాచారి సూచన

న్యూఢిల్లీ, నవంబరు 24

సామాన్య ప్రజలకు బ్యాంకుల సహాయం అందజేయుటానికి రెండు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సిఫారసు చేశారు. బ్యాంకుల జాతీయకరణ విధాన తీసుకొనదగు చర్యలపై సూచనలను ఇవ్వవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ కృష్ణమాచారిని కోరారు, ప్రధాని కోర్కె మేరకు ఆయన అనేక సిఫారసులు చేశారు.

వివిధ ఆదాయ వర్గాలకు గృహ నిర్మాణానికి అవసరమగు ఋణాలు, ఇతర సహాయాన్ని అందజేసే కార్యక్రమాన్ని ఒక కార్పొరేషన్ నిర్వహిస్తుంది. పట్టణాల్లో వాడే వాహనాలు, టాక్సీలు, ఇతర వాహనాలు కొనుగోలు చేయటానికి అవసరమగు ఋణాలను యిచ్చే విషయాన్ని రెండవ కార్పొరేషన్ నిర్వహిస్తుంది.

బడ్జెట్ స్వరూపం

శ్రీ టి. టి. కృష్ణమాచారి నాయకత్వాన గల ఆర్థిక వేత్తల సంఘానికనుసరించి రూపొందించే భవిష్యత్ బడ్జెట్లలో పన్నుల విధానాలు. పన్నులఎగవేతనుఅరికట్టేందుకు, ఆదాయపుపన్ను బకాయీలను రాబట్టేందుకు ఎక్కువ ప్రాధాన్యత యివ్వటం జరిగింది.

శ్రీ కృష్ణమాచారి ఆర్థిక మంత్రిగా వున్న సమయంలో అనుసరించిన పద్ధతులలోనే ప్రస్తుత పన్నుల విధానం వుండవచ్చునని తెలుస్తున్నది, పట్టణ ఆస్తులపై పరిమితిని విధించేటటువంటి ధనాఢ్యవర్గాలపై అధిక పన్నులను విధించటానికి ప్రాధాన్యత యివ్వబడుతుంది. ఇందుమూలంగా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుంది.

న్యూఢిల్లీ, నవంబర్ 24

లోక్ సభ నేడు ఒక నివేదికను తిరిగి సభాహక్కుల కమిటీకి నివేదించింది. సభాహక్కుల సమస్యతో సంబంధం వున్న యస్. యస్. సభ్యుడు శ్రీ మధులిమాయే వాదనను కూడా కమిటీ వినాలని ఆదేశిస్తూ నివేదికను సభాహక్కుల కమిటీకి తిరిగి పంపటం జరిగింది.

ఉత్తర ప్రదేశ్ లో బి. కె. డి తో మిశ్రమ ప్రభుత్వ సమస్య

శ్రీ సి. బి. గుప్తా అనుయాయులలో భేదాభిప్రాయాలు

లక్నో, నవంబరు 23

భారతీయక్రాంతిదళ్ తో కలిసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పరిచే సమస్యపై ముఖ్య మంత్రి శ్రీ సి. బి. గుప్తా అనుచరుల మధ్య తీవ్రమైన భేదాభిప్రాయాలు పెరిగినట్లు తెలియవచ్చింది.

రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అవసరమైతే బి.కె.డి. తో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు గల అవకాశాలను గురించి శ్రీ గుప్తా తన సహచరులు కొందరితో చర్చలు జరిపారు.

ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులలో శ్రీయుతులు కైలాస్ ప్రకాష్, గిరిధర్ లాల్, శ్యామ్ దార్ మిశ్రా, ముజఫర్ హసన్, బనారసీ దాస్, మంగళాప్రసాద్, కాంతిప్రావన్ శర్మ, సిండికేట్ అనుకూల ప్రదేశ్ కాంగ్రెస్ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ మోహన్ లాల్ గౌతమ్ వున్నారు.

బి. కె. డి. తో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచటానికి శ్రీ కైలాస్ ప్రకాష్, మరికొందరు గట్టిగా వ్యతిరేకించినట్లు తెలియవచ్చింది. బి. కె. డి. నాయకుడు శ్రీ చరణ్ సింగ్ ను ఇదివరకే కలుసుకొని మిశ్రమ ప్రభుత్వం గురించి ఆయనముందు కొన్ని ప్రతిపాదనలుంచినటువంటి బనారసీదాస్, మంగళాప్రసాద్, కాంతి ప్రావన్ శర్మలు బి. కె. డి. తో కమలాపతి త్రిపాఠి వర్గం కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచడాన్ని ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించరాదని వాదించినట్లు తెలియవచ్చింది.

బి.కె.డితో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచడంలో త్రిపాఠి వర్గం సఫలీకృతమైనట్లయితే. శాసన సభలో శ్రీ సి.బి. గుప్తా సంఖ్యాబలానికి మరింత దెబ్బ తగలవచ్చునని ఈ నాయకులు చెప్పినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో శ్రీమతి ఇందిరాగాంధిని బలహీన పరచడానికిగాను, ఆమె అనుయాయులను ప్రభుత్వంలో లేకుండా చేయడానికి సకల ప్రయత్నాలు చేయాలని కూడా వారు చెప్పారు.

నిన్న శ్రీ సి. బి. గుప్తా ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయేందుకు వచ్చిన మాజీ ముఖ్య మంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ, కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం ముగిసిన తరువాత శ్రీ చరణ్ సింగ్ ను కల్సుకొని మిశ్రమమంత్రివర్గం ఏర్పాటు గురించి చర్చించారు.

శ్రీ నిజలింగప్ప నాయకత్వాన గల కాంగ్రెసు వర్గాన్ని బలపరచవలసిందిగానూ, ఉత్తర ప్రదేశ్ లో శ్రీ సి. బి. గుప్తా ప్రభుత్వ సుస్థిరతకు సహాయపడమని ఆమె చరణ్ సింగ్ ను కోరినట్లు విశ్వసించబడుతున్నది.

శ్రీ సి బి. గుప్తా మంత్రివర్గాన్ని విస్తరించడాన్ని విమర్శిస్తూ, నూ అలాగే బి. కె డి. కి ఎటువంటి అభ్యర్థన చేయలేదన్నశ్రీగుప్తాచేసిన ప్రకటనపైనాశ్రీచరణ్ సింగ్ విడుదలచేసిన రెండు ప్రకటనలను బట్టి కాంగ్రెస్ లోని శ్రీ గుప్తావర్గంతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచడానికి ఆయన సుముఖంగాలేరని బోధపడుతున్నది.

పార్టీలో మెజారిటీలేదని తానంతట తానే అంగీకరించిన శ్రీ సి. బి. గుప్తాకు మంత్రివర్గాన్ని విస్తృత పరిచే అధికారం లేదని శ్రీ చరణ్ సింగ్ తన మొదటి ప్రకటనలో చెప్పారు.

మిశ్రమ ప్రభుత్వానికిగాను బి. కె. డి. కి ఎటువంటి ఆహ్వానం పంపలేదని నిరాకరిస్తూ శ్రీ సి. బి. గుప్తా చేసిన ప్రకటనపై శ్రీ చరణ్ సింగ్ చేసిన ప్రకటనలో "పత్రికలలో శ్రీ గుప్తాతో వివాదానికి దిగడం మంచిది కాదని" తాను భావిస్తున్నానన్నారు.

అయితే నా సవనమేమిటంటే, శ్రీ గుప్తా వర్గంలోని గౌరవనీయులైన వ్యక్తులు ఒకరి కంటె ఎక్కువమంది నుంచే నిర్దిష్టమైన ప్రతిపాదనలు నాకు అందాయి. వారి పేర్లు నేను బయటపెట్టదలచలేదు. మొత్తం విషయాన్నంతటినీ, త్వరలో సమావేశం కానున్న తన సహచరుల ముందుంచుతానని మాత్రమే నేను వారికి ఇచ్చిన జవాబు అని శ్రీ చరణ్ సింగ్ ఆ ప్రకటనలో తెలిపారు.

సరిహద్దులో చైనా సైన్య సమీకరణ వార్త అబద్ధం

రాజ్యసభలో రక్షణ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 24

మనఉత్తరహద్దు సరిహద్దు వెంట చైనా సైనిక బలగాలు పూర్వపు సంఖ్యలోనేవున్నవి. ఇటీవలవాటి సంఖ్య పెరిగిన సూచనలేవీ లేవు. అని రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

చైనానుండి ఎటువంటి ప్రమాదం ఎదురైనా దానిని ఎదుర్కొనగల సామర్థ్యం భారత సైనికులకున్నదని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

సరిహద్దులను కాపాడుతున్న మన సైనికుల మనోస్థైర్యం బలంగా వుంది, ప్రమాదాన్ని ఎదుర్కొనగల సామర్థ్యం వారికున్నదని సభకు హామీ యిస్తున్నాను. సరిహద్దు వెంట వుండిన సైనికుల సంఖ్యలోనూ, వారి నిఘా. సన్నద్ధతలోను ఎటువంటి సడలింపువుండదు' అని శ్రీ సింగ్ చెప్పారు.

నాథులా సమీపంలో చైనీస్ బలగాల కేంద్రీకరణ పెరుగుదల గురించి శ్రీ కె. పి. యాదవ్, మరో సభ్యుడు తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ శ్రీ స్వరణ్ సింగ్ ఈ ప్రకటన చేశారు.

నాథులా వెంట చుంబీలోయలో చైనా సైనికుల సంఖ్య గతంలో మాదిరిగానేవుంది. సరిహద్దువెంట రహదారుల నిర్మాణానికి, రహదారుల సంబంధాల మెరుగుదలకుకొన్ని మాసాలుగా చైనీస్ పనిచేస్తున్నారు. బంకరు భారక్ లు, మందుగుండు సామాగ్రి నిల్వలకు గిడ్డంగులనునిర్మిస్తున్నారుఅనిఆయనచెప్పారు.

నాథూలా సమీపంలో చైనా తన కార్యకలాపాలను ఇటీవల పెంచివేసినట్లు స్థానిక వర్గాల నుండి తమకు నిర్దిష్టమైన సమాచారం వున్నదని జనసంఘ్ సభ్యులు చెప్పారు. అటువంటి సమాచారం ప్రభుత్వానికేమైనా అందిందా? అని వారు ప్రశ్నించారు.

అటువంటిసమాచారమేదీ లేదని శ్రీస్వరణ్ సింగ్ చెప్పారు. ప్రభుత్వానికి అందే సమాచారం ఏదైనా రూఢి చేసుకోవడం జరుగుతుంది, జనసంఘ సభ్యులకు అందిన సమాచారం "ఆందోళన గొలిపేవార్త", అది నిరాధారమైనదని అన్నారు.

నౌకా బలాన్ని పటిష్ఠ మొనర్చుకోవలసిన ఆవశ్యకత గురించి రిటైర్డ్ వైస్-అడ్మిరల్ బి. ఎస్ సోమన్ చేసిన ప్రకటనను చూశానని మరో ప్రశ్నకు జవాబుగా శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. నౌకా బలాన్ని పటిష్ఠ మొనర్చుకోవాలనడంలో నిరాకరించవలసిందేమీ లేదు. అయితే నాలుగు సంవత్సరాల క్రితం పదవీ విరమణ గావించిన అడ్మిరల్ కు ఈ నాలుగు సంవత్సరాలలో ఈ విషయంలో తీసుకున్న చర్యలు తెలియవని అన్నారు.

జనవరి నెలలో కేరళ శాసన సభ

ఢిల్లీలో శ్రీ అచ్యుతమీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 24

శాసనసభను ఆరుమాసాలలోపు సమావేశ పరచవచ్చునని రాజ్యాంగంలో గల నిబంధనను తాను ఆసరాగా తీసుకోవడం లేదని, జనవరిలో శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడిక్కడ చెప్పారు.

శాసనసభలో మెజారిటీ లేనందున ప్రభుత్వం మనుగడ సాగించలేదన్న భయాన్ని శ్రీ మీనన్ త్రోసిపుచ్చారు.

తమకు పూర్తి మెజారిటీ వున్నదని శ్రీ మీనన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

సుస్థిరత అన్నది కేవలం సంఖ్యపైనే ఆధారపడదు. అనేక అంశాలపై ఆధారపడి వుంటుందన్నారు.

గత మంత్రి వర్గం రాజీనామా ముందు జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్ ను మినహాయిస్తే తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి ఒక ఇండిపెండెంట్ సభ్యుడు, ముగ్గురు ఎస్. ఎస్. పి. సభ్యుల మద్దతు కూడా లభిస్తుందనిభావిస్తున్నాము. రాష్ట్రకాంగ్రెస్ లో ప్రధాన మంత్రి పక్షాన్ని బలపరిచే సభ్యుల తోడ్పాటు కూడా పొందగలను అని ఆయన చెప్పారు.

ప్రభుత్వానికి మెజారిటీ లేదని చెప్పేవారు శాసనసభ సమావేశమైనప్పుడు అవిశ్వాస తీర్మానం తీసుకరావచ్చు. మెజారిటీ లేకపోతే ప్రభుత్వం పడిపోతుంది. అయితే మెజారిటీ మాకున్నదన్న నమ్మకం మున్నదని చెప్పారు.

మీరు మార్క్సిస్టుల చిక్కులు కలిగిస్తారా అని ప్రశ్నించగా, ఆ విషయాన్ని ఇప్పుడే మీ చెప్పలేనన్నారు. కేరళ ప్రజలలో మార్క్సిస్టుపార్టీకి కూడా తగినంత బలం వున్నదని చెప్పారు.

ప్రధానమంత్రి అనుయాయుల నెవరినైనా మంత్రివర్గంలోనికి తీసుకొని మంత్రివర్గాన్ని విస్తరిస్తారా అని అడగ్గా, వారా విషయాని మాట్లాడనూలేదు. కోరనూలేదు. కాబట్టి ఆ ప్రశ్న ఉత్పన్నం కాదని శ్రీ మీనన్ చెప్పారు.

శాసనసభను ఆరుమాసాలలోపు సమావేశపరచవచ్చునని రాజ్యాంగంలో వీలు కలిగించబడిందని అయితే దానిని ఆసరాగా తీసుకోవడంలేదని స్పష్టీకరించారు. జనవరిలో సమావేశాన్ని ఏర్పాటుచేస్తామన్నారు. అయితే అంతకుముందు తగు సన్నాహాలు చేయవలసి వుంటుంది. కొన్ని శాసనాలను రూపొందించాలి. పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే శాసనసభను సమావేశ పరచడం సబబుగా వుంటుందన్నారు.

తన ప్రభుత్వానికి కొన్ని స్వంత ప్రాధాన్యత లున్నవని తెలిపారు. వ్యవసాయ ఋణవిముక్తి, ట్రేడ్ యూనియన్ల నిర్బంధ గుర్తింపు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్సులను కేంద్రానికి పంపామని చెప్పారు.

మాజీ ఐక్యసంఘటన మంత్రివర్గం ప్రకటించిన పోలీసు విధానాన్ని అనుసరిస్తామన్నారు. కార్మికులు, ఇతర శ్రామిక ప్రజలను అణచివేయడానికి లేదా [illegible] స్వార్థపరుల ప్రయోజనార్థం పోలీసులను ఉపయోగించరాదన్నది ఆ విధానం. అయితే దానిని అమలు జరపడంలో అది ప్రక్కమార్గం పట్టింది. ఆ విధానం నిష్పాక్షికంగా అమలు జరిగేటట్లు తనమంత్రి వర్గం చూస్తుందన్నారు.

గత ఐక్యసంఘటన మంత్రివర్గం ఆమోదించిన కనీస కార్యక్రమాన్ని పూర్తి శక్తివంతంగా అమలు జరపాలని తన ప్రభుత్వం తలపెట్టిందని శ్రీ అచ్యుతమీనన్ తెలిపారు, నంబూద్రిపాద్ ప్రభుత్వం చేసిన తప్పులను తన మంత్రివర్గం చేయకుండా వుండాలన్నది ఉద్దేశ్యమన్నారు. మార్క్సిస్టు పార్టీ తోసహా అన్ని పార్టీల సహకారాన్ని కోరాను. అయితే దురదృష్టవశాత్తు మార్క్సిస్టుపార్టీ ఈ మంత్రివర్గాన్ని వ్యతిరేకించిందన్నారు.

న్యూఢిల్లీ, నవంబరు 24

ఎటువంటి పరిస్థితుల్లోను ప్రభుత్వం ఉక్కు-ధరలను పెంచదని హామీ యివ్వడానికి భారీ ఇంజనీరింగ్, ఉక్కు-శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు రాజ్యసభలో నిరాకరించారు.

కాంగ్రెస్ విరాళాలపై రాజ్యసభలో రభస

న్యూఢిల్లీ, నవంబరు 24

కాంగ్రెసుకై నిధులనువసూలుచేసి ప్రధాన మంత్రి నాటి లెక్కలు చెప్పలేదని శ్రీ నిజలింగప్ప, శ్రీ యస్. కె. పాటిల్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో కాంగ్రెసు వర్గాలు రెండూ హోరాహోరీగా పోట్లాడుకున్నాయి.

1962 నుండి 1968 వరకు కంపెనీల నుండి వివిధ పార్టీలు తీసుకున్న విరాళాల వివరాలను పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ ఈ రోజు రాజ్యసభ ముందు వుంచారు.

శ్రీ మహావీర (జనసంఘ్) మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వీకరించిన విరాళాలు కూడా వీటిలో చేర్చబడ్డాయా? అని ప్రశ్నించారు.

కంపెనీల చట్టం ప్రకారం రాజకీయ పార్టీల కిచ్చిన విరాళాలను గూర్చి కంపెనీలు ప్రకటించాలని కాంగ్రెసు పార్టీ కనుక విరాళాన్ని స్వీకరిస్తే, అది పార్టీకి సరాసరి వెళ్ళుతుందని శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ జవాబిచ్చారు.

సిండికేటుకు చెందిన శ్రీ వి డి. పాండే మాట్లాడుతూ ఢిల్లీ ఎ. ఐ. సి. సి. సావనీర్ లోని ప్రభుత్వ రంగపు పరిశ్రమల ఎడ్వర్ టైజ్ మెంట్లనుగూర్చిప్రస్తావించారు. రాజకీయ పార్టీలకు ప్రభుత్వ రంగపు కంపెనీలు విరాళాలు ఇవ్వగూడదన్న చట్టానికి భిన్నంగా జరిగిందేమోనన్న విషయాన్ని మంత్రి పరిశీలించాలని ఆయన కోరారు.

సోవియట్ చైనా చర్చలు కొనసాగింపు

మాస్కో, నవంబరు 23

సరిహద్దు వివాదాలపై చైనా-సోవియట్ చర్చలు పెకింగ్ లో కొనసాగుతున్నవని, అయితే చర్చల్లో ఎంతవరకు పురోభివృద్ధి గాంచినది. ఇంతవరకు ఏ అంశాలను చర్చించారన్నదీ తెలియులేదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు వ్రాసింది.


శ్రీకాంత్ ప్రొడక్షన్స్
కర్పూరహారతి
నవంబర్ 28 విడుదల!
నిర్మాతలు యస్.ఎల్.నవనీత్. యస్.సౌందర్పన్
దర్శకత్వం. వి.రామచంద్రరావు B.A (HONS)
స్త్రీ జీవితం కర్పూరం లాంటిది! అది దేవునికి హారతి అయినప్పుడే.. కళ్ళకద్దుకుంటాం! లేకుంటే డప్పురాయికంటే హీనం!! మహిళాలోకానికి కర్పూర హారతి ఈ చిత్రం!
ఈస్టిండియా రిలీజ్
MOULIS

టన్ను చెరకుకు 92 రూపాయలు

చల్లపల్లి షుగర్స్ అంగీకారం

చల్లపల్లి, నవంబర్ 24

గత సీజనులో సప్లయి చేయబడిన చెరకు ధరపై యిటీవల చల్లపల్లిలో చెరకు ఉత్పత్తిదార్ల ప్రతినిధులు, చల్లపల్లి షుగర్స్ కంపెనీ డైరెక్టర్ శ్రీ పద్మనాభ ప్రసాద్ తో చర్చలుజరిపారు.

గత ఏప్రిల్ ఆఖరు వరకు సప్లయి చేసిన చెరకు ధర టన్నుకు రు. 92 లు వుండాలని ప్రతినిధులు చేసిన అభ్యర్థనకు శ్రీ ప్రసాద్ అంగీకరించారు. ఫ్యాక్టరీకి నష్టం వచ్చినప్పటికీ. యితర ఫ్యాక్టరీలతోపాటు రైతులు కోరిన ప్రకారం టన్నుకు రు. 92 లు చెల్లించడం జరుగుతుందని శ్రీ ప్రసాద్ తెలియజేసినందుకు రైతు ప్రతినిధులు కృతజ్ఞత తెలియజేశారు.

కుటుంబ నియంత్రణపై ప్రజల వైఖరిలో మార్పుకు చర్యలు

ఆరోగ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 24

కుటుంబ నియంత్రణపట్ల ప్రజల వైఖరిలో అవసరమయిన మార్పు తీసుక వచ్చేందుకు తీవ్రమైన ప్రయత్నాలు జరగాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ అహ్మద్ ఇబ్రహింఅలీ అన్సారీ అన్నారు.

ప్రాంతీయ కుటుంబనియంత్రణ కేంద్రాల (ప్రిన్సిపాళ్ళు), జిల్లా వైద్యాధికారుల రెండవ వార్షిక సమావేశానికి శ్రీ అన్సారి నేడు హైదరాబాద్ జూబిలీహాలులో ప్రారంభించారు. ఆరోగ్య, హౌసింగ్, మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ యస్. భగవాన్ దాసు సమావేశానికి అధ్యక్షత వహించారు.

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలను ఈ విషయంలో విద్యావంతులను చేయవలసిన అవశ్యకతను వివరిస్తూ పారిశ్రామిక కార్మికులు, యితర వెనుకబడిన తరగతుల ప్రజలు, గ్రామీణ ప్రజలే ఎక్కువగా నష్టపోయేవారని శ్రీ అన్సారీ అన్నారు. వారికి కుటుంబ నియంత్రణ ఆవశ్యకత కాని జనాభా పెరుగుదల ప్రమాదం కాని తెలియదని అన్నారు. ప్రజలను విద్యావంతులను చేయుటద్వారా వారి వైఖరిలో మార్పు తీసుకరావడం సాధ్యమని మంత్రి పేర్కొన్నారు.

కుటుంబనియంత్రణ కార్యక్రమం విజయవంతంగా చేసేందుకు అవసరమయిన చర్యలు తీసుకునేందుకు ఈ సమావేశం తోడ్పడగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ప్రకృతి సంపద రక్షణకు విజ్ఞప్తి

అంతర్జాతీయ నిపుణుల సభలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 24

ప్రకృతిసంపద వినియోగానికి, ఆ సంపదను కాపాడేందుకు క్రమబద్ధమైన విధానాన్ని రూపొందించవలసిందిగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు అంతర్జాతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు.

సహజ సంపదల సమస్యపై అంతర్జాతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీమతి గాంధి పైవిధంగా విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మొదటి సారిగా జరుగుతున్న ఈ సమావేశానికి 41 దేశాలు, అనేక అంతర్జాతీయ సంస్థలు పాల్గొంటున్నాయి.

ప్రపంచ సహజ సంపదలు అంతరానిమైనవని ప్రధాన మంత్రి అన్నారు. మన ప్రయోజనాలను సాధించేందుకు విజ్ఞాన శాస్త్రం మనకు తోడ్పడుతున్నది. ప్రపంచ జనాభా వారి అవసరాలు త్వరితంగా పెరుగుతున్నాయని, అందువలన వనరులు సరిపోవటంలేదని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ఖనిజ సంపదను కాపాడేందుకు అంతర్జాతీయ పరిశోధన, సహకారం వుండాలని, సహజ వనరుల వినియోగంపై రూపొందించే విధానాలు చిరకాలం సహజ సంపద మనకు లభించే విధంగా తయారుచేయాలని అన్నారు.

బెంగాల్ పులులు, కొన్నితరహా ఏనుగులు దొరకటం దుర్లభం అవటం గురించి శ్రీమతి గాంధీ ఆందోళన వెలిబుచ్చారు.

అంతకు ముందు ఆహార వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రతినిధులకు స్వాగతం చెపుతూ సహజసంపదను ఒక క్రమం ప్రకారం వినియోగించటం భారతదేశ పంచవర్ష ప్రణాళికలలో భాగమయిందని తెలియజేశారు.

హిందుస్థాన్ మోటారు కంపెనీ పై ఎక్సైజ్ అధికారుల దాడి

న్యూఢిల్లీ, నవంబర్ 24

పశ్చిమ బెంగాల్ సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరేట్ అధికారులు హిందుస్థాన్ మోటారు లిమిటెడ్ కంపెనీపై దాడిచేసి పెద్దమొత్తంలో నికిల్ ఖనిజాన్ని స్వాధీనం చేసుకున్నారు. దిగుమతి లాయిసెన్సు నిబంధనలను ఉల్లంఘించి ఈ నికిల్ ను దిగుమతి చేసుకోవటంజరిగిందని తెలుస్తున్నది.

అక్టోబర్ మాసంలో కంపెనీ ఆవరణలో జరిపిన పరిశోధన ఫలితంగా ఈనికిల్ పట్టుబడిందని నేడు లోక్ సభలో ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ పి. సి. సేథీ తెలియజేశారు.

కమ్యూనిస్టు, జనసంఘ్ సభ్యుల వాగ్యుద్ధం

న్యూఢిల్లీ, నవంబరు 24

కొలది సంవత్సరాల క్రితం రాంచీలో జరిగిన మతకలహాల వెనుక జనసంఘ్ హస్తమున్నదా? అని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ సర్జూపాండే ప్రశ్నించగానే నేడు లోక్ సభలో కమ్యూనిస్టు జనసంఘ్ సభ్యులు పరస్పరం తలపడ్డారు.

ఇరు పక్షాలవారు దాదాపు పది నిముషాలపాటు నిలబడి దేశమంతటా మత కలహాలకు కారకులు మీరంటే మీరని పరస్పరం విమర్శించుకున్నారు, ప్రశ్నోత్తరాల సమయం ముగిసినా ఇరుపక్షాల వాగ్వివాదం ముగియలేదు.

ప్రభుత్వరంగ ప్రాజెక్టులలో పనితీరుకు సంబంధించి శ్రీ లోబో ప్రభు అడిగిన ప్రధాన ప్రశ్నకు ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ పి.సి. సేథీ జవాబిస్తూ, పబ్లిక్ రంగంవల్ల విజ్ఞానమున్నవారినే ప్రభుత్వరంగ పరిశ్రమలలో నియమిస్తుందన్నారు.

ట్రాన్స్ పోర్టు వ్యాపారంలో నిజంగా లాభం పొందడానికి మీకు "వాస్తవిక లాభకారి" అవసరము

7½ టన్నులు ఫార్గో రాకెట్ 120 H.P. డీసెల్ ఇంజను



...తయారీ ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, విస్తృతమైన TVS సేవ ప్రోత్సాహములతో!

మీరు టీవియస్ ను విశ్వసించవచ్చు. TVS

TVS/5316

పూర్తిగా తిరిగి డిజైను కావించబడినది మరియు బలిష్టము చేయబడిన ఫార్గో రాకెట్ ఖర్చులను బాగా తగ్గిస్తుంది. నిర్వహణ మరియు భరాయింపు ఖర్చులను తగ్గించేస్తుంది—దీనివల్లనే లాభనష్టాలమధ్య కన్పించే తేడా ఎంతో ముఖ్యమైనది!

ఎంతకాలం కావాలంటే అంతకాలము ఎన్నిసార్లు కావాలంటే అన్నిసార్లు 7½ టన్నుల పేలోడుతో 120 అశ్వశక్తి (H.P)తో నిరంతరంగా పనిచేస్తుంది: గమనించారా? అప్పుడే మీరు ప్రగతిని పొందుతారన్నమాట 'వాస్తవిక లాభకారి ఫార్గో రాకెట్.

శక్తివంతమైన 120 బ్రేక్ హార్స్ పవర్ (BHP) 6354 డీసెల్ ఇంజను: అభివృద్ధి కావించబడిన హెవీడ్యూటీ (లారీలు ట్రక్కులు) బండ్లలో పూర్తిగా తేలే హైపాయిడ్ డ్రైవ్ సౌకర్యముగల రియర్-ఆక్సిల్ ★ రెయిన్ ఫోర్సు చేయబడిన హెవీ డ్యూటీ బండ్లకు దిట్టమైన సస్పెన్షన్ ★ ఎట్టి అవాంతరాలు లేని అభివృద్ధి కావింపబడిన 5 స్పీడు గియర్ బాక్స్ ★ అతి నైపుణ్యంగా సర్వీసు చేయడానికి ఇంజను చేతికి సౌకర్యంగా అందుతుంది* డ్రైవింగ్ సౌకర్యానికి పూర్తిగా సాధారణ నియంత్రణ.

అధికంగా సరకులను తీసుకుపోవుటకు బండి పూర్తి బరువు (GVW) 26,000 పౌనులతో ముందు కంట్రోలుగల ఛాసీస్ లు కూడా లభిస్తాయి.

ప్రతి ఫార్గో రాకెట్ తోను మీకు TVS వారి విస్తృత సేవ లభిస్తుంది.

అతి సులభ నిబంధనలతో సొమ్ము సహాయము, బీమా, బాడీ నిర్మాణము, సరసమైన ధరలకు విడిభాగాలను బాగుచేయుట అతి శీఘ్రముగా నమ్మకమైన సర్వీసింగు.

సుందరమ్ ఫైనాన్స్

సుందరమ్ ఫైనాన్స్ లిమిటెడ్ రూ. 40,000 ల వరకు తిరిగి సులభ మాసవారీ వాయిదాలలో చెల్లించే పద్ధతిని వాయిదాల పద్ధతిలో కొనుటకు సొమ్ము సహాయాన్ని ఏర్పాటు చేయగలరు.

టి.వి. సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్

మదురై - తిరుచి - తిరునెల్వేలి - పుదుక్కోట్టై - సేలము. కోయంబత్తూరు - త్రివేండ్రము - ఎర్నాకులము.

సబ్ డీలర్లు: C.C. ఆటోమొబైల్ లిమిటెడ్, కాలికట్ - ది క్విలన్ ఆటోమొబైల్స్, క్విలన్. మనోరంజన్ గంగూలీ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, పాండిచ్చేరి.

సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు - బెంగళూరు - సికింద్రాబాదు - విశాఖపట్టణము. సబ్ డీలరులు: భారత్ ఆటో ఎంటర్ ప్రైజెస్, విజయవాడ - పాయినీర్ ఆటోమొబైల్స్, గుంటూరు - శ్రీ పట్టాభిరామ్ కమర్షియల్ సిండికేట్, కాకినాడ - DS ఆటోమొబైల్స్, నెల్లూరు - మది బ్రదర్స్, కర్నూలు - TN రఘునాథరెడ్డి, కడప - శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్స్, హాస్పేట. PV షాయి & కో. మంగళూరు & మెర్కరా.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి * ఓనర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరివల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్టుప్రింటర్స్. విజయవాడ-4